RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
LGTV
# లోకల్ గైడ్
ఎడిటర్: చిలకమర్రి రెంరెడ్డి
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,273 | పేజీలు -12 | బుధవారం - 28 - అక్టోబర్ - 2026 | వెల రూ.2/-

## 15 ఏళ్లలో 38 మందిని చంపి తిన్న నరహంతకుడు..

### ఉగాండాలో సీరియల్ కిల్లర్ అరెస్ట్!



నిందితుడిని ముజురిజి మోసెస్‌గా గుర్తించిన భద్రతా దళాలు

మసాకా, ఇబందా, కాజో జిల్లాల్లో ఘాతుకాలకు పాల్పడినట్లు ఆరోపణలు

బహిరంగంగా విచారించి ఉరి తీస్తామని ప్రకటించిన ఆర్మీ చీఫ్

నిందితుడిని గతంలోనూ పట్టుకున్నా తప్పించుకున్నట్లు వెల్లడి

# 152 మీటర్ల ఎత్తుతో బరాజ్ నిర్మాణానికి అంగీకరించాలి

### వాస్తవాలు, సాంకేతిక అంశాల ఆధారంగా తదుపరి నిర్ణయం తీసుకుంటామని వెల్లడి

- తెలంగాణ నీటి అవసరాలకు సహకరించడానికి ఎలాంటి అభ్యంతరం లేదన్న ఫడ్నవీస్
- అయితే మహారాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణకే ప్రాధాన్యం అని స్పష్టీకరణ
- తుది నిర్ణయానికి వచ్చే ముందు పలు అంశాలపై అధ్యయనం చేయాల్సి ఉందని వ్యాఖ్య
- రెండు రాష్ట్రాల నీటిపారుదల అధికారులతో కమిటీ ఏర్పాటుకు ప్రతిపాదన
- గిరిజనులు, ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపాల్సిన అవసరం ఉందన్న రేవంత్



హైదరాబాద్: తెలంగాణ, మహారాష్ట్రల పరస్పర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రెండు రాష్ట్రాల సరిహద్దులో ప్రాణహిత నదిపై 152 మీటర్ల ఎత్తుతో తుమ్మిడిహెట్టి బరాజ్ నిర్మాణానికి సహకరించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి చేసిన విజ్ఞప్తిపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సానుకూలంగా స్పందించారు. తుమ్మిడిహెట్టి బరాజ్ ఎత్తును పెంచాలన్న తెలంగాణ అభ్యర్థనను మిగతా 2 లో



## కాకినాడకు 167 కి.మీ. దూరంలో 'అర్ణబ్'.. అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం

- అర్ణబ్ తుపాను ముప్పుపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- కాకినాడ సమీపంలో కేంద్రీకృతమైన తుపాను
- లోతట్టు ప్రాంతాల ప్రజలను తరలించాలని కలెక్టర్లకు ఆదేశం
- సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బలగాల వినియోగం
- విద్యుత్, రవాణా పునరుద్ధరణకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచన



## గ్రావిటీతో నీళ్లిస్తే రాజీనామా చేస్తా ప్రభుత్వానికి హరీశ్‌రావు సవాల్

- తుమ్మిడిహెట్టి నుంచి గ్రావిటీతో నీళ్లు తెస్తే రాజీనామా చేస్తానన్న హరీశ్
- ప్రస్తుత కరవు కాంగ్రెస్ తెచ్చిన కరవు అని విమర్శ
- తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు డీపీఆర్‌ను బహిర్గతం చేయాలని డిమాండ్



## చెంబరంబాక్కం రిజర్వాయర్‌ను తనిఖీ చేసిన సీఎం విజయ్

చెంబరంబాక్కం రిజర్వాయర్‌కు సీఎం విజయ్..

2015 పునరావృతం కాకూడదని హెచ్చరిక!

రిజర్వాయర్‌ను 24/7 పర్యవేక్షించాలని సూచన

తుపాను ముప్పు నేపథ్యంలో అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశం

# రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయిలా మారింది

### ప్రభుత్వమే కృత్రిమ కరవు సృష్టిస్తోందని కేటీఆర్ ఆరోపణ

- గోదావరిలో నీళ్లున్నా ఎత్తిపోయడం లేదని విమర్శ
- మరో ఏడాదిన్నరలో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని వ్యాఖ్య



హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గోదావరిలో నీళ్లు అందుబాటులో ఉన్నప్పటికీ, వాటిని ఎత్తిపోయకుండా ఉద్దేశపూర్వకంగానే రాష్ట్రంలో కరవు పరిస్థితులను సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం రైతులను వరి వేయవద్దని చెప్పడాన్ని తప్పుబట్టారు. "రాష్ట్రం ప్రస్తుతం పిచ్చోడి చేతిలో రాయిలా మారింది. ఏ ఒక్క వర్గానికీ న్యాయం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది" మిగతా 2 లో

# కూటమి స్ఫూర్తితో అధికారిక అభ్యర్థుల గెలుపుకు పనిచేయాలి

- స్థానిక ఎన్నికలపై పవన్ కీలక వ్యాఖ్యలు.. రెబల్స్‌కు స్పష్టమైన హెచ్చరిక జారీ
- పార్టీ బీఫామ్ ఇచ్చినవారే అధికారిక అభ్యర్థులన్న పవన్ కల్యాణ్
- మిగిలిన వారు నామినేషన్లు ఉపసంహరించుకోవాలని సూచన



అమరావతి: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. పొత్తులో భాగంగా పార్టీ అధికారికంగా బీఫామ్ జారీ చేసినవారే కూటమి అభ్యర్థులని, నామినేషన్లు వేసిన మిగతా 2 లో



## అర్ణబ్ ఎఫెక్ట్.. ఉత్తరాంధ్రలో పూర్తిగా మారిన వాతావరణం

- పశ్చిమమధ్య బంగాళాఖాతంలో బలపడిన 'అర్ణబ్' తుపాను
- గంటకు 20 కి.మీ వేగంతో ఏపీ తీరం వైపు వేగంగా కదులుతున్న అతి తీవ్ర తుపాను
- నేడు ఉదయం బాపట్ల-విశాఖ మధ్య తీరం దాటే అవకాశం
- తీరం దాటే సమయంలో గంటకు 125-135 కి.మీ. వేగంతో గాలులు
- కోస్తాంధ్ర జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాల హెచ్చరిక

## స్థానిక ఎన్నికల సీట్లపై సార్వత్రిక ఎన్నికల కన్నా ఎక్కువ కసరత్తు చేశాం



- ఇక ట్రిపుల్ ఇంజన్ సర్కార్.. స్థానిక ఎన్నికలపై చాలా కసరత్తు చేశాం
- స్థానికాల్లోనూ గెలిచి ట్రిపుల్ ఇంజన్ వేగంతో అభివృద్ధి చేస్తామని వెల్లడి
- గొడ్డలి పార్టీ తమ సహనాన్ని పరీక్షిస్తోందన్న చంద్రబాబు
- కూటమి అభ్యర్థుల గెలుపు కోసం మూడు పార్టీల కార్యకర్తలు కలిసి పనిచేయాలని పిలుపు



## 'బ్రేకింగ్ బ్యాడ్' తర్వాత ఇప్పుడు 'ప్రిజన్ బ్రేక్': విజయ్ ప్రభుత్వంపై స్టాలిన్ విమర్శలు

తేని జైలు నుంచి 17 మంది విచారణ ఖైదీలు పరారీ కావడంతో దుమారం

సీఎం విజయ్ నేతృత్వంలోని ప్రభుత్వం చేతకానిదని స్టాలిన్ ఆరోపణ

## ఈటల రాజేందర్ పాదయాత్రకు బ్రేక్.. అనుమతి నిరాకరించిన పోలీసులు

- జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ తరలింపు డిమాండ్‌తో యాత్రకు పిలుపు

- ఘట్‌కేసర్ మండలం ఏదులాబాద్‌లో ప్రారంభానికి ముందే ఉద్రిక్తత
- ఎంపీగా తన నియోజక వర్గంలో పర్యటించే హక్కు ఉందన్న ఈటల
- గతంలో ఇదే అంశాన్ని సీఎం రేవంత్ ప్రస్తావించారని గుర్తు చేసిన బీజేపీ ఎంపీ



హైదరాబాద్: మల్కాజ్‌గిరి ఎంపీ, భారతీయ జనతా పార్టీ నేత ఈటల రాజేందర్ తలపెట్టిన "మహా పాదయాత్ర"కు మిగతా 2 లో

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక



# చేతులు, కాళ్లలో తిమ్మిర్లా నిర్లక్ష్యం చేయకండి డాక్టర్ శ్రీనివాస్ బొట్ల హెచ్చరిక




**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 27 ( లోకల్ గైడ్ ) :** చేతులు, కాళ్లలో తిమ్మిర్లు రావడం, వస్తువులను పట్టుకోవడంలో పట్టు తగ్గడం, చొక్కా గుండీలు పెట్టుకోలేకపోవడం, నడవడంలో ఇబ్బంది కలగడం వంటివి మెడ భాగంలోని వెన్నుపాముపై ఒత్తిడి వల్ల వచ్చే తీవ్రమైన లక్షణాలని మలక్‌పేట్ యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ బొట్ల తెలిపారు. ఇటువంటి సమస్యతో రోజువారీ పనులకు ఆటంకం ఏర్పడి బాధపడుతున్న హైదరాబాద్ జిల్లెలగూడకు చెందిన 36 ఏళ్ల రాము అనే యువకుడికి ఆధునిక శస్త్రచికిత్స ద్వారా నయం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. క్లిష్టమైన శస్త్రచికిత్సతో ఉపశమనం ఎమ్మారై పరీక్షల్లో రాము మెడ వెన్నుపూసల్లో సీ3--సీ6 స్థాయిలో వెన్నుపాముపై తీవ్ర ఒత్తిడితో పాటు 'ఫోకల్ మైలోమలేసియా' ఏర్పడినట్లు గుర్తించారు. దీంతో డాక్టర్ శ్రీనివాస్ బొట్ల నేతృత్వంలోని వైద్య బృందం వెంటనే సీ3 నుంచి సీ6 వరకు 'సర్వైకల్ లామినెక్టమీ, లాటరల్ మాస్ ఫిక్సేషన్, బోన్ గ్రాఫ్ట్ ఫ్యూజన్' శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. చికిత్స అనంతరం రోగి లక్షణాల నుంచి వేగంగా కోలుకుని, ఎలాంటి సమస్యలు లేకుండా నడుస్తూ నిలకడైన ఆరోగ్యంతో డిశ్చార్జ్ అయ్యారని వైద్యులు వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ బొట్ల మాట్లాడుతూ--- "మెడ నొప్పి లేకపోయినా చేతులు, కాళ్లలో తిమ్మిర్లు, చేతి పట్టు తగ్గడం లేదా నడకలో తడబాటు వంటి సమస్యలు కనిపిస్తే అది వెన్నుపాము ఒత్తిడికి సంకేతం కావచ్చు. వీటిని సాధారణ సమస్యగా భావించి నిర్లక్ష్యం చేస్తే శాశ్వత అంగవైకల్యం లేదా పక్షవాతం వచ్చే ప్రమాదం ఉంది. సరైన సమయంలో వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకుంటే శస్త్రచికిత్సతో పూర్తి ఆరోగ్యవంతులు కావొచ్చు" అని ప్రజలకు సూచించారు.

# సాత్నాల ప్రాజెక్ట్ నుంచి సాగునీరు విడుదల చేసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్





**ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 27 :** ఆదిలాబాద్, మంగళవారం: సాత్నాల ప్రాజెక్ట్ కాలువల ద్వారా పంటల సాగు కోసం ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. సాత్నాల ప్రాజెక్ట్ పరిధిలోని సుమారు 28 వేల నుంచి 30 వేల ఎకరాల ఆయకట్టు పంటలకు సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ ప్రాజెక్టులో నీటి నిల్వలు ఉండటం రైతులకు ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు. మొత్తం 35 రోజుల ప్రణాళికతో మూడు విడతలుగా సాగునీటిని విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. రాబోయే వేసవిలో ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రాజెక్టులో కొంత నీటిని నిల్వ ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు సాగునీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని, ప్రతి ఎకరాకు సాధ్యమైనంత మేర నీరు అందేలా సహకరించాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ కోరారు. రైతుల పంటలకు సాగునీరు అందించడంతో పాటు ప్రజల తాగునీటి అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకుని నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు సుభాష్ రమేష్. శ్యామ్. దారట్ల జీవన్ రోహిదాస్. దినేష్ . లక్ష్మీబాయి. అశోక్ రెడ్డి శైలందర్ తదితరులు ఉన్నారు

# ఖానాపూర్‌లో ఫైర్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 27 :** ఖానాపూర్ మండల కేంద్రంలో రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అగ్నిమాపక కేంద్రం (ఫైర్ స్టేషన్) భవన నిర్మాణానికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు భూమిపూజ చేసి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. అగ్నిప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలు, ఇతర అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణలో అగ్నిమాపక శాఖ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఖానాపూర్‌లో ఫైర్ స్టేషన్ ఏర్పాటు కావడం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు సత్వరమే స్పందించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రజల భద్రతకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ఫైర్ స్టేషన్ భవన నిర్మాణం పూర్తయితే ఖానాపూర్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మునిసిపల్ చైర్మన్ అంకం మౌనిక ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం మునిసిపల్ వైస్ చైర్మన్ సోయబ్ కౌన్సిలర్లు రాజురా సత్యం,నిమ్మల రమేష్,ఇందిరా,అశోక్ తిరుమల గంగాధర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మజీద్ సంబంధిత శాఖ అధికారులు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# జైపూర్ పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్

విద్యార్థులకు పోలీసు విధులపై అవగాహన..




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జైపూర్ పోలీస్ స్టేషన్‌లో స్థానిక పాఠశాల విద్యార్థుల కోసం మంగళవారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పోలీసుల విధులు,స్టేషన్ నిర్వహణ,శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు చేపట్టే చర్యలపై అవగాహన పొందారు.జైపూర్ ఎస్ఐ భూమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ డెస్క్,మహిళా హెల్ప్ డెస్క్,కేసుల నమోదు విధానం,లాకప్ గదుల నిర్వహణ తదితర అంశాలను విద్యార్థులకు వివరించారు.మహిళలు,బాలబాలికల భద్రత కోసం ఏర్పాటు చేసిన మహిళా హెల్ప్ డెస్క్ ప్రాధాన్యతను వివరించడంతో పాటు,అత్యవసర పరిస్థితుల్లో డయల్112సైబర్ నేరాల బారిన పడినప్పుడు 1930కు ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.దేశ రక్షణ,ప్రజల భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలను స్మరించుకోవాలని విద్యార్థులకు సూచించారు.చిన్నతనం నుంచే చట్టాల పట్ల గౌరవం,క్రమశిక్షణ,సామాజిక బాధ్యతను అలవర్చుకుని బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పోలీసు వ్యవస్థ,పోలీసుల విధులు,ప్రజల భద్రతలో పోలీసుల పాత్రపై అవగాహన పెరగడంతో పాటు పోలీసుశాఖపై నమ్మకం,గౌరవం మరింత పెరుగుతుందని ఎస్ఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నల్లగొండ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహణ

జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ .





**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా దేశం కోసం, ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను స్మరించుకుంటూ మంగళవారం నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, దేశ వ్యాప్తంగా ఈ సంవత్సరం 154 మంది, మన తెలంగాణ లో నలుగురు పోలీసులు అమరులయ్యారని వారి త్యాగాలు చిరస్మరణీయమని, ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు నిరంతరం విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లు, ప్రమాదాలను ఎదుర్కొంటూ ప్రజల భద్రతే లక్ష్యంగా పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది సేవలు అభినందనీయమని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, వారి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడమే వారికి అర్పించే నిజమైన నివాళి అని అన్నారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం అమరవీరుల త్యాగాలను ప్రజలకు తెలియజేయడం, పోలీసుల సేవలు, విధి నిర్వహణలో వారు ఎదుర్కొనే సవాళ్లపై ప్రజల్లో అవగాహన కల్పించడం అని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తూ చట్టాలను గౌరవించాలని,సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ పట్టణంలోని ఎన్. జి కళాశాల, రామగిరి, క్లాక్ టవర్ మీదుగా కొనసాగింది. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, వారి సేవలను ప్రజలకు తెలియజేస్తూ నిర్వహించిన ఈ ర్యాలీ ద్వారా పోలీస్ శాఖ ప్రజలకు శాంతి, భద్రతల పరిరక్షణపై అవగాహన కల్పించింది. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ అమరవీరుల త్యాగాలను ప్రజలకు చేరువ చేస్తున్నారు.దేశం కోసం ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల సేవలను స్మరించుకోవడం, వారి కుటుంబాల త్యాగాలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పోలీస్ శాఖ పేర్కొంది.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, 12వ బెటాలియన్ అడిషనల్ కమెండెంట్ నాగేశ్వరావు, నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి,ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాసులు,సీఐలు, ఆర్.ఐలు, ఎస్.ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# ఒక్కసారే అంటే ఒక్కసారే!

పునర్వినియోగంపై కేంద్రం హెచ్చరిక.. రోగుల భద్రతకు పటిష్ఠ పర్యవేక్షణ అవసరం

సంపాదకీయం: వనం రామకృష్ణ

రోగి ఆసుపత్రిలో చేరేది ప్రాణాలను కాపాడుకోవడానికి. వైద్యుల నైపుణ్యంపై, ఆసుపత్రుల విశ్వసనీయతపై నమ్మకంతో చికిత్స పొందుతారు. అలాంటి చోట ఒక్కసారి మాత్రమే వినియోగించాల్సిన వైద్య పరికరాలను శుభ్రపరిచి, స్టెరిలైజ్ చేసి మళ్లీ వాడుతున్నారన్న అంశం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. కేంద్ర ఆరోగ్య సేవల డైరెక్టరేట్ (డీజీహెచ్ఎస్) అక్టోబర్ 16, 2026న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు రాసిన లేఖ ఈ సమస్యపై కఠినంగా వ్యవహరించాల్సిన అవసరాన్ని స్పష్టం చేసింది. కేంద్రం దృష్టికి వచ్చిన వివరాల ప్రకారం,







కార్డియాలజీ, నెఫ్రాలజీ, ఆంకాలజీ, కార్డియోథొరాసిక్--వాస్కులర్ సర్జరీ, న్యూరోసర్జరీ వంటి కీలక వైద్య విభాగాల్లో కొన్ని ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులు సింగిల్ యూజ్ పరికరాలను ఒకసారి వినియోగించిన తర్వాత మళ్లీ స్టెరిలైజ్ చేసి ఉపయోగిస్తున్నట్లు ఫిర్యాదులు ఉన్నాయి. అంతేకాదు, కొన్ని సందర్భాల్లో తిరిగి వాడిన పరికరాలకు కూడా పూర్తి ధరను రోగుల నుంచి వసూలు చేస్తున్నట్లు లేదా ప్రభుత్వ సంస్థల నుంచి రీయింబర్స్‌మెంట్ పొందుతున్నట్లు డీజీహెచ్ఎస్ ప్రస్తావించింది. ఇది కేవలం బిల్లుల వ్యవహారం కాదు. రోగి భద్రత, వైద్య ప్రమాణాలు, ఆసుపత్రుల జవాబుదారీతనానికి సంబంధించిన సమస్య. అయితే, కేంద్రం ప్రస్తావించిన అంశాలన్నింటినీ ప్రతి ఆసుపత్రికి వర్తించే నిర్ధారిత నేరాలుగా చూడకూడదు. ఆరోపణలపై తనిఖీలు, ఆధారాల సేకరణ, చట్టపరమైన విచారణ ద్వారా వాస్తవాలను నిర్ధారించాలి.

శుభ్రపరిచినా ప్రమాదం తొలగిపోతుందా

సింగిల్ యూజ్ పరికరాలను ఒకసారి మాత్రమే ఉపయోగించేలా తయారీదారులు రూపొందించి, పరీక్షించి, లేబుల్ చేస్తారు. ముఖ్యంగా రక్తనాళాల్లోకి ప్రవేశపెట్టే కాథెటర్లు, బెలూన్లు వంటి పరికరాల్లోని సన్నని మార్గాలు, సంక్లిష్ట నిర్మాణాల కారణంగా వాటిని పూర్తిగా శుభ్రపరచడం కష్టమవుతుంది. తగిన రీప్రాసెసింగ్ ధ్రువీకరణ లేకుండా మళ్లీ వినియోగిస్తే జీవసంబంధ అవశేషాలు మిగిలిపోవడం, క్రాస్ ఇన్ఫెక్షన్లు వ్యాపించడం, పరికరం పనితీరు తగ్గడం, చికిత్స సమయంలో వైఫల్యం వంటి ప్రమాదాలు ఎదురుకావచ్చు. ఇప్పటికే అనారోగ్యంతో పోరాడుతున్న రోగికి అదనపు ఇన్ఫెక్షన్ ముప్పు కలిగించడం తీవ్రమైన పరిణామాలకు దారితీయవచ్చు. అందువల్ల పరికరాన్ని కేవలం స్టెరిలైజ్ చేశామన్న కారణంతోనే దాని పునర్వినియోగాన్ని సురక్షితమని ప్రకటించలేం. పరికరం తయారీదారు సూచనలు, సంబంధిత నియంత్రణ నిబంధనలు, శాస్త్రీయ ధ్రువీకరణ కీలకం.

చట్టాలున్నాయి.. అమలే కీలకం

డీజీహెచ్ఎస్ తన లేఖలో డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం--1940, మెడికల్ డివైసెస్ రూల్స్--2017, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం--2010తో పాటు ఇన్ఫెక్షన్ నియంత్రణ, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ నిబంధనలను ప్రస్తావించింది. సింగిల్ యూజ్ పరికరాలను తయారీదారు నిర్దేశించిన విధానానికి విరుద్ధంగా వినియోగించడం నియంత్రణ ఉల్లంఘనలకు దారితీయవచ్చు. అయితే, ఏ చట్టంలోని ఏ నిబంధన వర్తిస్తుందన్నది సంబంధిత వాస్తవాలు, రాష్ట్రంలో అమల్లో ఉన్న చట్టాలు, అధికార పరిధిపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి కేవలం కొత్త ఆదేశాలు జారీ చేయడం సరిపోదు. ఆసుపత్రుల్లో తనిఖీలు నిర్వహించడం, కొనుగోలు చేసిన పరికరాల వివరాలు నమోదు చేయడం, వాటి వినియోగం--పారవేతను పర్యవేక్షించడం, ఉల్లంఘనలు గుర్తిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం అవసరం.

2017 ఘటనలు లేవనెత్తిన ప్రశ్నలు

2017లో మహారాష్ట్ర ఆహార, ఔషధ పరిపాలనా విభాగం ముంబైలోని కొన్ని ఆసుపత్రుల్లో యాంజియోప్లాస్టీకి ఉపయోగించే గైడింగ్ కాథెటర్లు, బెలూన్ కాథెటర్లను తిరిగి వినియోగించినట్లు గుర్తించింది. అప్పటి మీడియా నివేదికల ప్రకారం, ఫోర్టిస్ ఆసుపత్రులతో పాటు ఇతర ఆసుపత్రుల్లోనూ ఇలాంటి పునర్వినియోగం జరిగినట్లు తనిఖీల్లో వెల్లడైంది. కొన్ని పరికరాల విషయంలో ఆసుపత్రి బిల్లులో వసూలు చేసిన మొత్తం, పరికరంపై పేర్కొన్న గరిష్ఠ చిల్లర ధర మధ్య వ్యత్యాసాలపైనా ప్రశ్నలు తలెత్తాయి.ఈ ఘటనలు వైద్య పరికరాల కొనుగోలు, వినియోగం, బిల్లింగ్ వ్యవస్థల్లో పారదర్శకత ఎంత ముఖ్యమో తెలియజేస్తాయి. అయితే, గతంలో నమోదైన ఆరోపణలు లేదా షోకాజ్ నోటీసులను తుది న్యాయనిర్ణయాలుగా పరిగణించరాదు. ప్రతి కేసులో అధికారిక విచారణ ఫలితాలు, తీసుకున్న చర్యలు వేరుగా పరిశీలించాలి.

అంతర్జాతీయ విధానాల నుంచి నేర్చుకోవాల్సినవి

అమెరికాలో ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డీఏ) కొన్ని సింగిల్ యూజ్ పరికరాల రీప్రాసెసింగ్‌ను కఠిన నియంత్రణలకు లోబరుస్తుంది. అర్హత కలిగిన మూడో పక్ష రీప్రాసెసర్లు, ఆసుపత్రులు కూడా వర్తించే తయారీదారు ప్రమాణాలు, నాణ్యత నియంత్రణ, లేబులింగ్, భద్రతా ధ్రువీకరణ అవసరాలను పాటించాలి. ఐరోపా సమాఖ్యలోనూ పునర్వినియోగానికి అన్ని దేశాల్లో ఒకే విధమైన అనుమతి లేదు. అక్కడి వైద్య పరికరాల నియంత్రణ ప్రకారం, సంబంధిత దేశ చట్టాలు అనుమతించిన సందర్భాల్లోనే సింగిల్ యూజ్ పరికరాల రీప్రాసెసింగ్ సాధ్యమవుతుంది. పునఃప్రాసెసింగ్ చేసే సంస్థలు అసలు తయారీదారుకు వర్తించే బాధ్యతలను స్వీకరించాల్సి రావచ్చు. భద్రత, పనితీరు, నాణ్యత నియంత్రణ, ఘటనల నివేదన, పరికరాల గుర్తింపు వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తారు.అందువల్ల విదేశాల్లో కొన్ని పరికరాలకు నియంత్రిత పునర్వినియోగం అనుమతిస్తున్నారన్న కారణంతో భారత్‌లోనూ ప్రతి సింగిల్ యూజ్ పరికరాన్ని తిరిగి వాడవచ్చని చెప్పలేం. దేశీయ నిబంధనలు, తయారీదారు సూచనలు, సంబంధిత ప్రభుత్వ ఆదేశాలే కీలకం.

పరిశోధన ఫలితాల అర్థం ఏమిటి

హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రి వైద్యులు 2013లో ప్రచురించిన పరిశోధనలో, నియంత్రిత ప్రోటోకాల్‌తో కాథెటర్లను తిరిగి వినియోగించిన సందర్భాల్లో 8,000కు పైగా యాంజియోగ్రామ్‌ల అనుసరణలో ప్రతికూల ఘటనలు నివేదించలేదని పేర్కొన్నారు. అదే పరిశోధనలో దేశంలో ప్రామాణిక మార్గదర్శకాల కొరతను కూడా ప్రస్తావించారు.అయితే, ఒక ఆసుపత్రిలో నిర్దిష్ట విధానంతో ప్రతికూల ఘటనలు నమోదు కాలేదన్న విషయం మాత్రమే ఆధారంగా తీసుకుని అన్ని పరికరాల పునర్వినియోగం సురక్షితమని తేల్చలేం. పరికరాల రకం, రీప్రాసెసింగ్ విధానం, నమూనా పరిమాణం, పర్యవేక్షణ వ్యవధి, దీర్ఘకాలిక ఫలితాలు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించాలి. అంతేకాకుండా, అప్పటి పరిశోధన ఫలితాలను ప్రస్తుతం అమల్లో ఉన్న ప్రభుత్వ ఆదేశాలకు ప్రత్యామ్నాయంగా చూపడం సరికాదు.అలాగే, అధిక ధర గల ప్రత్యేక వైద్య పరికరాల్లో 40--60 శాతం వరకు అనధికారిక పునర్వినియోగం జరుగుతోందన్న పరిశ్రమ--విద్యా శ్వేతపత్రం అంచనాను అధికారిక జాతీయ గణాంకంగా పేర్కొనకూడదు. ఆ అంచనాకు ఉపయోగించిన నమూనా, పద్ధతి, పరిధి స్వతంత్రంగా ధ్రువీకరించాల్సి ఉంటుంది.

రోగి హక్కులకు రక్షణ ఎక్కడ

పరికరం కొత్తదా, తిరిగి వినియోగించినదా, దాని ధర ఎంత, బిల్లులో ఏ వివరాలు నమోదు చేశారు అనే విషయాలను రోగి లేదా కుటుంబ సభ్యులు తెలుసుకునే అవకాశం ఉండాలి. ముఖ్యంగా ప్రభుత్వ ఆరోగ్య పథకాల కింద చెల్లింపులు జరిగే సందర్భాల్లో పరికరాల వినియోగానికి సంబంధించిన రికార్డులను తనిఖీ చేయగల వ్యవస్థ అవసరం. అయితే, రోగి సమ్మతి తీసుకున్నామన్న కారణంతోనే చట్టవిరుద్ధమైన లేదా తయారీదారు సూచనలకు విరుద్ధమైన పునర్వినియోగం సమర్థనీయం కాదు. పారదర్శకత, సమ్మతి, చట్టబద్ధత, భద్రత---ఈ నాలుగూ విడివిడిగా పాటించాల్సిన ప్రమాణాలు.

ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు

రాష్ట్ర ఔషధ నియంత్రణ విభాగాలు, ఆరోగ్య శాఖలు సమన్వయంతో ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి. సింగిల్ యూజ్ పరికరాల కొనుగోలు, వినియోగం, బిల్లింగ్, పారవేతకు సంబంధించిన రికార్డులను పరిశీలించాలి. ఉల్లంఘనలకు ఆధారాలు లభిస్తే వర్తించే చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలి. రోగులు ఫిర్యాదు చేయడానికి సులభమైన వ్యవస్థను ఏర్పాటు చేసి, విచారణల పురోగతిపై పారదర్శక సమాచారం అందించాలి. అదే సమయంలో పరికరాల ధరలు, ప్రభుత్వ ఆరోగ్య పథకాల ప్యాకేజీలు, సురక్షితమైన చౌక ప్రత్యామ్నాయాల లభ్యతపై కూడా కేంద్రం దృష్టి పెట్టాలి. ఖర్చు తగ్గించాలనే ఒత్తిడి వల్ల రోగి భద్రత దెబ్బతినకుండా విధానపరమైన పరిష్కారాలు అవసరం. అయితే, ధరల సమస్యను పరిష్కరించడం అనేది సింగిల్ యూజ్ పరికరాలను నిబంధనలకు విరుద్ధంగా తిరిగి వాడేందుకు అనుమతి కాదు. ఆసుపత్రుల ప్రతిష్ఠ కేవలం అత్యాధునిక భవనాలు, యంత్రాలు, ప్రకటనలతో నిలబడదు. రోగుల భద్రత, నిజాయితీతో కూడిన బిల్లింగ్, నిబంధనల అమలు వాటికి పునాది. ఆ పునాదిని దెబ్బతీసే విధానాలకు అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే కాదు, వైద్య సంస్థలదీ. ఒక్కసారి మాత్రమే వాడాలని నిర్దేశించిన పరికరాన్ని మళ్లీ వాడటం సాధారణ పొదుపు చర్య కాదు. అది రోగి భద్రతకు, వైద్య వ్యవస్థపై ప్రజల నమ్మకానికి సంబంధించిన అంశం. సింగిల్ యూజ్ అంటే సింగిల్ యూజే---ఈ సూత్రం అమలులో కనిపించినప్పుడే కేంద్ర హెచ్చరికకు నిజమైన అర్థం ఉంటుంది.

వనం రామకృష్ణ,
మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా లోకల్ గైడ్ ప్రతినిధి.

# జాతీయ డ్రోన్ పోటీకి గీతం ఎన్‌సీసీ క్యాడెట్ల ఎంపిక

తెలంగాణ నుంచి ఎంపికైన నలుగురిలో ఇద్దరు గీతం హైదరాబాద్ క్యాడెట్లే




**పఠాన్ చెరు, అక్టోబర్ 27 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో, హైదరాబాద్‌కు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్లు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. అఖిల భారత అంతర్- డైరెక్టరేట్ డ్రోన్ పోటీ–2026లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ (ఏపీఅండ్ టీ) డైరెక్టరేట్‌కు ప్రాతినిధ్యం వహించేందుకు గీతం ఎన్‌సీసీకి చెందిన ఇద్దరు క్యాడెట్లు ఎంపికయ్యారు. తమిళనాడులోని తిరుచెంగోడ్‌లో ఉన్న కె.ఎస్.రంగస్వామి కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ (కేఎస్ఆర్సీటీ)లో అక్టోబర్ 23 నుంచి నవంబర్ 4 వరకు ఈ జాతీయ స్థాయి పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక పోటీకి తెలంగాణ నుంచి కేవలం నలుగురు క్యాడెట్లు మాత్రమే ఎంపిక కాగా, వారిలో ఇద్దరు గీతం హైదరాబాద్ ఎన్‌సీసీ విద్యార్థులు కావడం విశేషం. ఎంపికైన వారిలో జూనియర్ అండర్ ఆఫీసర్ ఎ. అభినవ్ సాయి కార్తీక్ (సీనియర్ డివిజన్), జూనియర్ అండర్ ఆఫీసర్ తమ్ములూరి కావ్య (సీనియర్ వింగ్) ఉన్నారు. డ్రోన్ కార్యకలాపాలలో వారు కనబరిచిన అంకితభావం, సాంకేతిక నైపుణ్యం, ప్రతిభ, కృషి, నిబద్ధతకు ఈ ఎంపిక నిదర్శనమని గీతం ప్రతినిధులు తెలిపారు. గీతం అసోసియేట్ ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ ఎస్.అజయ్ కుమార్ మాట్లాడుతూ.. జాతీయ స్థాయి పోటీలో తమ క్యాడెట్లు ఏపీ అండ్ టీ డైరెక్టరేట్‌కు ప్రాతినిధ్యం వహించడం గర్వకారణమన్నారు. వారి విజయం గీతం హైదరాబాద్ అందిస్తున్న ప్రోత్సాహానికి నిదర్శనమని, ఇతర క్యాడెట్లు కూడా సాంకేతిక ఆవిష్కరణలను స్వీకరించి ఎన్‌సీసీ కార్యకలాపాలలో రాణించేందుకు ఇది స్ఫూర్తినిస్తుందని తెలిపారు. గీతం హైదరాబాద్ ఉన్నతాధికారులు ఇద్దరు క్యాడెట్లను అభినందించారు. భవిష్యత్తులోనూ ఇదే ఉత్సాహంతో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: మాజీ కౌన్సిలర్ జైదుపల్లి మురళి

రాజీవ్ గృహకల్ప - రిక్షా కాలనీ రహదారి వెంట పిచ్చి మొక్కలు, ముళ్లపొదలు తొలగింపు

సొంత ఖర్చుతో జేసీబీ ఏర్పాటు చేయించి శ్రమదానం

హర్షం వ్యక్తం చేసిన కాలనీవాసులు, వాహనదారులు



**వికారాబాద్ (లోకల్ గైడ్ - జిల్లా ప్రతినిధి):** ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కాలనీ పరిసరాలను పరిశుభ్రంగా, సురక్షితంగా ఉంచడమే తన ప్రధాన ధ్యేయమని వికారాబాద్ మాజీ 20వ వార్డు కౌన్సిలర్ జైదుపల్లి మురళి స్పష్టం చేశారు.వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ గృహకల్ప నుంచి రిక్షా కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపులా గడ్డి, ముళ్లపొదలు విపరీతంగా పెరిగిపోయాయి. దీనివల్ల బాటసారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా, పెరిగిన పొదల వల్ల విషపురుగులు, క్రిమి కీటకాలు చేరి ప్రమాదకరంగా మారాయని, రవాణాకు ఆటంకం కలుగుతోందని కాలనీవాసులు ఇటీవల జైదుపల్లి మురళి దృష్టికి తీసుకెళ్లారు.ప్రజల సమస్య తీవ్రతను గుర్తించిన మురళి తక్షణమే స్పందించారు. తన సొంత చొరవతో జేసీబీ యంత్రాన్ని తెప్పించి, రహదారికి ఇరువైపులా ఉన్న ముళ్లపొదలను, పిచ్చి మొక్కలను పూర్తిగా తొలగింపజేశారు. రహదారి పరిసరాలను శుభ్రపరచడంతో రాకపోకలకు మార్గం సుగమమైంది. సమస్యపై తక్షణమే స్పందించి పరిష్కరించినందుకు కాలనీవాసులు, వాహనదారులు జైదుపల్లి మురళికి కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ... 20వ వార్డు ప్రజల సౌకర్యం, పరిసరాల పరిశుభ్రత కోసం తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. పదవులు ఉన్నా లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తన వంతు సామాజిక సేవలు నిరంతరం కొనసాగుతాయని ఆయన పునరుద్ఘాటించారు.

## డీజీపీ సీవీ ఆనంద్‌తో సీనియర్ అడ్వకేట్ సుధగాని హరిశంకర్ గౌడ్ ఆత్మీయ భేటీ

డీజీపీకి దసరా శుభాకాంక్షలు తెలిపిన హరిశంకర్ గౌడ్







**హైదరాబాద్, అక్టోబర్ 27 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ ను సీనియర్ అడ్వకేట్ సుధగాని హరిశంకర్ గౌడ్ మర్యాదపూర్వకంగా, ఆత్మీయంగా కలిశారు. తెలంగాణ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో జరిగిన ఈ భేటీలో డీజీపీ సీవీ ఆనంద్‌కు విజయదశమి (దసరా) పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ అడ్వకేట్ సుధగాని హరిశంకర్ గౌడ్ డీజీపీ సీవీ ఆనంద్‌తో ఆత్మీయంగా భేటీ అయ్యారు. పరస్పరం దసరా శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ కొద్దిసేపు ఆత్మీయంగా మాట్లాడుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు భద్రత కల్పించడంలో పోలీస్ శాఖ చేస్తున్న కృషిని హరిశంకర్ గౌడ్ అభినందించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ తెలంగాణ పోలీస్ శాఖ మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్‌కు దసరా శుభాకాంక్షలు తెలియజేసిన హరిశంకర్ గౌడ్, విజయదశమి పర్వదినం ప్రజల జీవితాలలో సుఖసంతోషాలు, శాంతి, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. డీజీపీ సీవీ ఆనంద్‌తో జరిగిన ఈ ఆత్మీయ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగింది.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి

క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని ఉధృతం చేయాలని దిశానిర్దేశం

పట్టభద్రుల తీర్పు బీఆర్ఎస్ వైపే ఉండాలి

నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మంచిరెడ్డి కిషన్ రెడ్డి





**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 27 (లోకల్ గైడ్) :** రాబోయే హైదరాబాద్--రంగారెడ్డి--నల్గొండ పట్టభద్రుల (గ్రాడ్యుయేట్) ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు విభేదాలు వీడి సమష్టిగా కృషి చేయాలని పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధుల విస్తృత స్థాయి సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంచిరెడ్డి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా, ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్సీ స్వామి గౌడ్, క్యామ మల్లేష్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రాడ్యుయేట్ ఓటర్లను నేరుగా కలుస్తూ వారి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగులు, విద్యార్థులు, విద్యావ్యవస్థ బలోపేతానికి చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పట్టభద్రులకు వివరించాలని చెప్పారు. క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని విస్తృతం చేసి, ప్రతి ఒక్క ఓటరును కలిసి ఓటు నమోదు, పోలింగ్‌పై అవగాహన కల్పించాలన్నారు. క్రమశిక్షణ, సమన్వయంతో కష్టపడితే పార్టీ అభ్యర్థి గెలుపు సులువవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణ రెడ్డి, దండెం రామ్ రెడ్డిలతో పాటు స్థానిక కౌన్సిలర్లు, సర్పంచులు, ముఖ్య నేతలు, భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి: అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్




**లోకల్ గైడ్ వికారాబాద్ (జిల్లా బ్యూరో ప్రతినిధి ):** వర్షాభావ పరిస్థితుల వల్ల తీవ్రంగా నష్టపోయిన వికారాబాద్ జిల్లాను తక్షణమే 'కరువు జిల్లా'గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వై. మహేందర్ మాట్లాడుతూ... ఈ ఏడాది సకాలంలో వర్షాలు పడక రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆదుకోవాలని కోరారు. వర్షాభావంతో ఎండిపోయిన పంటలకు తగిన నష్టపరిహారం చెల్లించడంతో పాటు, రైతుల పాత రుణాలను రద్దు చేసి వ్యవసాయం కోసం నూతన రుణాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉచిత విద్యుత్ సరఫరా: వ్యవసాయ రంగానికి రోజుకు కనీసం 16 గంటల పాటు నిరంతర ఉచిత విద్యుత్ సరఫరాను కల్పించాలి. పశుగ్రాసం, తాగునీటి సదుపాయం: మేత లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న పశువుల కోసం తక్షణమే పశుగ్రాస కేంద్రాలను ఏర్పాటు చేసి, పశువులకు తాగునీటి సదుపాయాలు కల్పించాలి. ఉపాధి హామీ పనుల పునఃప్రారంభం: వ్యవసాయ పనులు లేక ఉపాధి కోల్పోయిన కూలీలకు గ్రామీణ ఉపాధి హామీ పనులను తక్షణమే ప్రారంభించాలి. అలాగే ప్రస్తుత ధరల పెరుగుదలకు అనుగుణంగా రోజువారీ ఉపాధి కూలీ రేట్లను పెంచాలి. నిత్యావసర సరుకుల ధరల నియంత్రణ: పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా నిత్యావసర సరుకుల ధరలను ప్రభుత్వం వెంటనే అదుపులోకి తీసుకురావాలి. జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతులు, కౌలు రైతులు మరియు వ్యవసాయ కూలీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించి వికారాబాద్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు రాములు, గోపాల్, శ్రీకాంత్, జైపాల్, కృష్ణ, బాలరాజ్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 'అమ్మ రక్షక పురస్కారం' ప్రదానం.. విశేష సేవలందించిన సిఐ రాజశేఖర్ రెడ్డి కి సత్కారం.



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సమాజ రక్షణలో అంకితభావంతో నిస్వార్థంగా సేవలందిస్తున్న ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి కిఘనంగా 'అమ్మ రక్షక పురస్కారం' అందజేయడం జరిగింది. గతంలో అమ్మవారి దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన అమ్మ సేవా నవరత్న పురస్కారాల వేడుకలకు అనివార్య కారణాల వల్ల హాజరుకాని రాజశేఖర్ రెడ్డి ని, సంస్థ వ్యవస్థాపకులు సురకారపు యాదగిరి గౌడ్ ప్రతినిధులు మంగళవారం స్వయంగా స్టేషన్‌లో కలిసి శాలువా కప్పి, జ్ఞాపిక బహుకరించి మర్యాదపూర్వకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు దోనాల లింగారెడ్డి, యలజాల శంకర్, అవురోజు సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాజకీయాల్లో వేడి పుట్టిస్తున్న 'పట్టభద్రుల' సమరం: తీర్పు ఎవరిది

తెలంగాణ ప్రాధాన్యతలో ప్రధాన పార్టీల వ్యూహాలు

విద్యావంతుల ఓటింగ్ సరళిపై ప్రత్యేక విశ్లేషణ




**లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో పట్టభద్రుల (శాసనమండలి సభ్యుల) ఎన్నికలు ఎప్పుడూ ఒక ప్రత్యేకమైన ప్రాధాన్యతను సంతరించుకుంటాయి. సాధారణ ఎన్నికలతో పోలిస్తే ఈ ఎన్నికల స్వరూపం, తీరుతెన్నులు పూర్తిగా భిన్నంగా ఉంటాయి. సాధారణ ఎన్నికల్లో పార్టీల గుర్తులు, సంక్షేమ పథకాలు, స్థానిక అంశాలు ప్రధాన పాత్ర పోషిస్తే... పట్టభద్రుల స్థానాల్లో మాత్రం విద్యాధికులు, యువత, ప్రభుత్వ, ప్రైవేటు మరియు సహకార రంగ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు ఓటర్లుగా ఉంటారు. అందుకే ఈ వర్గం ఇచ్చే తీర్పును రాష్ట్రంలోని రాజకీయ వాతావరణానికి, ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో ఉన్న సంతృప్తి లేదా అసంతృప్తికి ప్రతిబింబంగా భావిస్తారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కాంగ్రెస్, భారత్ రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీల వ్యూహాలు మరియు పట్టభద్రులైన ఓటర్ల వైఖరిపై ప్రత్యేక విశ్లేషణ: కాంగ్రెస్ పార్టీ పాలనా వ్యూహం మరియు నిరుద్యోగ సమీకరణలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఈ పట్టభద్రుల ఎన్నికలు తమ పాలనా ప్రతిభకు, ప్రజాదరణకు ఒక కీలకమైన పరీక్షగా మారాయి. ప్రధాన అజెండా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ (ఉద్యోగాల క్యాలెండర్, మొదటి మరియు రెండవ శ్రేణి నియామకాలు), నిరుద్యోగ భృతి మరియు విద్యారంగంలో చేపడుతున్న సంస్కరణలను తమ ప్రధాన బలాలుగా కాంగ్రెస్ ప్రచారం చేస్తోంది. ఓటర్ల ఆకర్షణ: యువతను, నిరుద్యోగులను తమవైపు తిప్పుకోవడానికి స్పష్టమైన ఉద్యోగ ప్రకటనలు, ఉపాధి హామీలు ఇస్తోంది. అంతేకాకుండా, మిత్రపక్షాలైన భారత కమ్యూనిస్టు పార్టీ, తెలంగాణ జాన సమితి వంటి పార్టీల మద్దతుతో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఓట్లను సమర్థవంతంగా సమీకరించే ప్రయత్నం చేస్తోంది. సవాళ్లు ఇచ్చిన హామీల అమలులో ఆలస్యం, ఉద్యోగ పరీక్షల నిర్వహణలో ఎదురవుతున్న సాంకేతిక లేదా న్యాయపరమైన అడ్డంకులు మరియు విద్యావంతులలో ఉండే తటస్థ ప్రతికూలతలను అధిగమించడం కాంగ్రెస్‌కు ప్రధాన సవాలు. భారత్ రాష్ట్ర సమితి పదిలమైన గతం మరియు ప్రభుత్వ వ్యతిరేక ఓటుపై కన్ను ప్రతిపక్ష స్థానంలో ఉన్న భారత్ రాష్ట్ర సమితి ఈ ఎన్నికలను తిరిగి పుంజుకోవడానికి, తమ రాజకీయ బలాన్ని నిరూపించుకోవడానికి ఒక వేదికగా భావిస్తోంది. ప్రధాన అజెండా తమ పదేళ్ల పాలనలో సాధించిన సమాచార సాంకేతిక (ఐటీ) రంగ విస్తరణ, కొత్త విశ్వవిద్యాలయాల ఏర్పాటు, హైదరాబాద్ పరిసరాల్లో సృష్టించిన ప్రైవేట్ ఉద్యోగావకాశాలు మరియు సాధించిన అభివృద్ధిని విస్తృతంగా ప్రచారం చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన నిరుద్యోగ హామీలను నిలబెట్టుకోవడంలో విఫలమైందని ఆరోపిస్తూ నిరుద్యోగులను చైతన్యపరుస్తోంది. ఓటర్ల నమోదు ప్రక్రియ నుంచి క్షేత్రస్థాయి ప్రచారం వరకు పక్కా ప్రణాళికతో ముందడుగు వేస్తోంది. సవాళ్లు: ప్రతిపక్షంలో ఉండటం మరియు తమ హయాంలో జరిగిన ప్రశ్నాపత్రాల లీకేజీలు, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళనలో జరిగిన ఆలస్యం వంటి అంశాలను విపక్షాలు ఎత్తిచూపడం వీరికి ఇబ్బందికరంగా మారింది. భారతీయ జనతా పార్టీ -- పట్టణ, చదువుకున్న వర్గాలపై పట్టు పెంచుకునే యత్నం సాధారణంగానే పట్టణ ప్రాంతాలు, విద్యాధికుల్లో భారతీయ జనతా పార్టీకి బలమైన మద్దతుదారుల వర్గం (ఓటు బ్యాంక్) ఉంటుంది. ఆ పునాది ఆధారంగానే మెజారిటీ సాధించాలని పార్టీ భావిస్తోంది. ప్రధాన అజెండా: కేంద్ర ప్రభుత్వ పథకాలు, జాతీయ స్థాయి అవకాశాలు మరియు రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగేందుకు ప్రయత్నిస్తోంది. ఓటర్ల ఆకర్షణ ఐటీ నిపుణులు, జాతీయ భావాలు కలిగిన విద్యావంతుల ఓట్లను కేంద్రీకరిస్తోంది. పట్టభద్రుల, ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాడే ప్రజాదరణ కలిగిన అభ్యర్థులను బరిలోకి దించుతూ ఓటర్ల నమోదును ముమ్మరం చేస్తోంది. సవాళ్లు స్థానిక నిరుద్యోగ సమస్యల చుట్టూ తిరిగే రాజకీయంలో కాంగ్రెస్, భారత్ రాష్ట్ర సమితిల మధ్య నడిచే ద్వైపాక్షిక పోటీని తట్టుకుని, విద్యావంతుల విశ్వాసాన్ని ఓట్లుగా మలుచుకోవడం ఈ పార్టీకి అత్యంత కీలకం. పట్టభద్రుల ఓటర్ల స్వభావం -- విజేతను నిర్ణయించేది ఎవరు పట్టభద్రుల ఎన్నికల్లో ఓటర్ల వైఖరి సాధారణ రాజకీయాలకు అతీతంగా ఉంటుంది: స్వతంత్ర ఆలోచనా విధానం: పట్టభద్రులైన ఓటర్లు కేవలం పార్టీ గుర్తులను చూసి ఓటేయరు. అభ్యర్థి విద్యా అర్హతలు, సామాజిక నేపథ్యం మరియు సమాజంలో ఉన్న గుర్తింపు ఆధారంగానే ప్రథమ ప్రాధాన్యత ఓటు వేస్తారు. నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతి (ప్రాధాన్యత ఓటింగ్): ఈ ఎన్నికల్లో ద్వితీయ ప్రాధాన్యత ఓట్ల బదిలీ ప్రక్రియ అత్యంత కీలకం. ఓట్ల లెక్కింపులో ఈ ఎలిమినేషన్ ప్రక్రియే తరచుగా విజేతను నిర్ణయిస్తుంది. విధానాలపై తీవ్ర స్పందన: ఉపాధి కల్పన, వేతన సవరణలు, ఉపాధ్యాయ సమస్యలు మరియు నిరుద్యోగంపై విద్యావంతులు తీవ్రంగా స్పందిస్తారు. ప్రభుత్వ నిర్ణయాలు సంతృప్తికరంగా లేకపోతే వెంటనే ప్రత్యామ్నాయం వైపు మొగ్గు చూపే అవకాశం ఎక్కువ. పట్టభద్రులైన ఓటర్లు ఏ ఒక్క రాజకీయ పార్టీకీ "స్థిరమైన ఓటు బ్యాంక్" కారు. కాంగ్రెస్ తమ పాలనా సామర్థ్యాన్ని మరియు ఉద్యోగ నియామకాలను చూపించి ఓట్లను అడుగుతుంటే, భారత్ రాష్ట్ర సమితి ప్రభుత్వ లోపాలను ఎండగడుతూ తమ గతాన్ని గుర్తు చేస్తోంది. భారతీయ జనతా పార్టీ తమ సిద్ధాంతాలు, కేంద్ర బలాన్ని నమ్ముకుని పోరాడుతోంది. చివరికి, ఏ పార్టీ అయితే విద్యావంతుల భావోద్వేగాలను, నిరుద్యోగుల ఆకాంక్షలను సరిగ్గా అర్థం చేసుకుని, వారి నమ్మకాన్ని గెలుచుకోగల నిబద్ధత కలిగిన అభ్యర్థిని బరిలో నిలుపుతుందో... ఆ పార్టీకే పట్టభద్రులు పట్టం కడతారనడంలో సందేహం లేదు.

## బీమా రంగంలో మూడు దశాబ్దాలకు పైగా అనుభవం.. డిజిటల్ ఆవిష్కరణలు, లాభదాయక వృద్ధికి ప్రాధాన్యం



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 27 ( లోకల్ గైడ్ ప్రతినిధి) :** ఇండస్‌ఇండ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (గతంలో రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్) మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ), చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)గా శరద్ మాథుర్. నియమితులయ్యారు. అవసరమైన అనుమతులు లభించిన అనంతరం ఆయన నియామకాన్ని సంస్థ ప్రకటించింది. బీమా, ఆర్థిక సేవల రంగాల్లో మూడు దశాబ్దాలకు పైగా అనుభవం కలిగిన శరద్ మాథుర్, సంస్థ భవిష్యత్ వృద్ధి, వ్యాపార విస్తరణలో కీలక బాధ్యతలు నిర్వర్తించనున్నారు. శరద్ మాథుర్‌కు బీమా రంగంలో విస్తృత అనుభవం ఉంది. డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ విస్తరణ, సాంకేతికత ఆధారిత ఆవిష్కరణలు, వ్యాపార వృద్ధి, కార్పొరేట్ గవర్నెన్స్, సంస్థాగత మార్పుల నిర్వహణ వంటి కీలక విభాగాల్లో ఆయన విశేష అనుభవాన్ని సంపాదించారు. ఇండస్‌ఇండ్ జనరల్ ఇన్సూరెన్స్‌లో చేరడానికి ముందు ఆయన ఆరేళ్లకు పైగా యూనివర్సల్ సోంపో జనరల్ ఇన్సూరెన్స్ సంస్థకు ఎండీ, సీఈవోగా సేవలందించారు. అంతకుముందు ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్, ఐసీఐసీఐ లాంబార్డ్ సంస్థల్లో వివిధ నాయకత్వ బాధ్యతలు నిర్వహించారు. ఆయా సంస్థల వ్యాపార విస్తరణ, అభివృద్ధిలో తనదైన పాత్ర పోషించారు.

డిజిటల్ ఆవిష్కరణలు, కస్టమర్ సేవలకు ప్రాధాన్యం

కొత్త బాధ్యతల్లో భాగంగా ఇండస్‌ఇండ్ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థాగత పరివర్తన, భవిష్యత్ వృద్ధికి శరద్ మాథుర్ నాయకత్వం వహించనున్నారు. కస్టమర్ అవసరాలకు ప్రాధాన్యమిస్తూ బీమా సేవలను మరింత సులభంగా, వేగంగా అందుబాటులోకి తీసుకురావడంపై దృష్టి సారించనున్నారు. డిజిటల్ సాంకేతికత వినియోగం, బీమా సేవలను మరింత విస్తృత వర్గాలకు చేరువ చేయడం, లాభదాయకమైన వ్యాపార వృద్ధి సాధించడం, పటిష్టమైన పాలనా విధానాలను అమలు చేయడంఆయనప్రాధాన్యఅంశాలుగాఉండనున్నాయి. ప్రముఖ విద్యాసంస్థల్లో శిక్షణవృత్తిపరమైన అనుభవంతో పాటు శరద్ మాథుర్‌కు కార్పొరేట్ పాలన, అంతర్గత ఆడిటింగ్ రంగాల్లోనూ అనుబంధం ఉంది. ఆయన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ ఫెలో మెంబర్‌గా, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నల్ ఆడిటర్స్ (ఇండియా) సభ్యుడిగా కొనసాగుతున్నారు. యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియా, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, హార్వర్డ్ బిజినెస్ స్కూల్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ వంటి ప్రముఖ సంస్థల్లో ఎగ్జిక్యూటివ్ లీడర్‌షిప్, కాంప్లయెన్స్‌కు సంబంధించిన కార్యక్రమాల్లో శిక్షణ పొందారు. శరద్ మాథుర్ నియామకంతో ఇండస్‌ఇండ్ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థ తన వ్యాపార కార్యకలాపాలను మరింత బలోపేతం చేసుకోవడంతో పాటు కస్టమర్లు, వ్యాపార భాగస్వాములు, ఇతర వాటాదారులకు దీర్ఘకాలిక విలువను అందించడంపై దృష్టి సారించనుంది. బీమా సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావడం, సాంకేతికతను సమర్థంగా వినియోగించడం, సుస్థిరమైన వ్యాపార వృద్ధిని సాధించడం వంటి లక్ష్యాలతో సంస్థ ముందుకు సాగనుంది.

## కనగల్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ .

పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం, నాణ్యమైన దర్యాప్తు, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలి .

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్. :** నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మంగళవారం కనగల్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీలో భాగంగా క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న జిల్లా ఎస్పీ గారికి పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం పోలీస్ స్టేషన్




పరిసరాలు, రిసెప్షన్, సిబ్బంది విధుల నిర్వహణ, రికార్డు గదులు, సీసీ కెమెరాల పనితీరు, సిబ్బంది కిట్ తదితర అంశాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ కేసులు, దర్యాప్తులో ఉన్న కేసులు, పెండింగ్ ట్రయల్ కేసులు, కోర్టు కేసుల వివరాలను సమీక్షించి, కేసుల దర్యాప్తు పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, అవసరమైన సాక్ష్యాధారాలను పకడ్బందీగా సేకరించాలని, నిర్ణీత సమయంలో చార్జిషీట్లు దాఖలు చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకుని, కేసుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే క్రైమ్ రిజిస్టర్, జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్ రిజిస్టర్, కేసు డైరీ ఫైల్స్, కోర్టు కేసుల రికార్డులు, స్టేషన్ రికార్డులు, బీట్ బుక్స్ తదితర రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, గతంలో నేరాలు జరిగిన ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలని సూచించారు. ప్రజలు పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు వారి సమస్యలను గౌరవంగా విని, చట్టపరిధిలో తక్షణమే స్పందించాలని జిల్లా ఎస్పీ సిబ్బందికి సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, ప్రతి ఫిర్యాదుపై తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ తక్షణ పోలీస్ సేవలు అందించాలని తెలిపారు. ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం, భరోసా పెరిగేలా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. కనగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, గంజాయి ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు వివరించాలని తెలిపారు. రౌడీషీటర్లు, పాత నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, అవసరమైన ప్రాంతాల్లో బీట్ పెట్రోలింగ్‌ను పెంచాలని, రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత పటిష్టం చేసి నేరాల నివారణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మహిళలు, బాలికల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, మహిళలపై జరిగే నేరాల విషయంలో తక్షణమే స్పందించి బాధితులకు అవసరమైన సహాయం అందించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రామాల్లో ప్రజల భాగస్వామ్యంతో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని తెలిపారు. అనంతరం పోలీస్ సిబ్బంది సంక్షేమానికి సంబంధించిన అంశాలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది విధులు, సెలవులు, వసతులు, వారు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరాలు తెలుసుకుని, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ నిర్వహణలో క్రమశిక్షణ, సమయపాలన, పారదర్శకత పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని తెలిపారు. ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని, నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ఫిర్యాదుల సత్వర పరిష్కారం లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, సూచించారు. ఈ వార్షిక తనిఖీలో జిల్లా ఎస్పీ వెంట నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ఎస్పి సీఐ నాగరాజు, చండూర్ సీఐ రాము, డీసీఆర్‌బీ సీఐ శ్రీను నాయక్, ఎస్ఐ రాజీవ్ రెడ్డి, సంబంధిత పోలీస్ అధికారులు, కనగల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల హామీని నెరవేర్చిన 20 వార్డు కౌన్సిలర్ జైదుపల్లి లక్ష్మి

రాజీవ్ గృహకల్పలో ముమ్మరంగా రోడ్డు నిర్మాణ పనులు

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మున్సిపల్ నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు

స్థానిక ప్రజల్లో వ్యక్తమవుతున్న హర్షాతిరేకాలు





**లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా బ్యూరో (ప్రతినిధి) :** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని 20వ వార్డు కౌన్సిలర్ జైదుపల్లి లక్ష్మి పేర్కొన్నారు. వికారాబాద్ పట్టణంలోని 20వ వార్డు రాజీవ్ గృహకల్పలోని మసీదు సమీపంలో నూతన రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ జైదుపల్లి లక్ష్మి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారి ప్రత్యేక చొరవ, వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య మరియు వైస్ చైర్‌పర్సన్ అర్థ సుధాకర్ రెడ్డి గారి సంపూర్ణ సహకారంతో ఈ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఎన్నికల ప్రచార సమయంలో ఈ ప్రాంతంలో రోడ్డు సౌకర్యం కల్పిస్తానని స్థానిక నివాసితులకు హామీ ఇచ్చానని, ఇచ్చిన మాట ప్రకారం నేడు ఆ సమస్యను పరిష్కరించడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని అన్నారు. వార్డు సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. పాటించిన హామీని నెరవేర్చి, తమ ప్రాంతంలో రాజీవ్ గృహకల్ప స్థానిక ప్రజలు కౌన్సిలర్ జైదుపల్లి లక్ష్మి గారికి, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ గారికి మరియు మున్సిపల్ పాలకవర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడమే కాకుండా హర్షం వ్యక్తం చేశారు.

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక



# అర్నాబ్ తుఫానుపై అప్రమత్తం.. విద్యుత్ సరఫరాకు పకడ్బందీ చర్యలు!

**24 గంటల కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు --**

**అత్యవసర మరమ్మతులకు సిబ్బంది, విద్యుత్ సామగ్రి సిద్ధం**

**ఖమ్మ, అక్టోబర్,27: లోకల్ గైడ్ :** అర్నాబ్ తుఫాను ప్రభావం దృష్ట్యా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ నిర్వహించిన సమీక్షా సమావేశంలో అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఖమ్మం సర్కిల్ పరిధిలో విద్యుత్ సరఫరా పర్యవేక్షణ, అంతరాయాల నివారణ, విద్యుత్ ప్రమాదాల నియంత్రణ, సరఫరా పునరుద్ధరణకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూపరింటెండింగ్ ఇంజినీర్ శ్రీ ఇనుగుర్తి శ్రీనివాసాచారి ఆదేశాలు జారీ చేశారు. సర్కిల్, డివిజనల్ కార్యాలయాల్లో 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి, సిబ్బందిని షిఫ్టుల వారీగా నియమించాలని ఆదేశించారు. తుఫాను పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకు సంబంధిత అధికారులు, సిబ్బంది తమ హెడ్‌క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని తెలిపారు. విద్యుత్ అంతరాయాలు ఏర్పడినప్పుడు యుద్ధ ప్రతిపాదికన / వెంటనే స్పందించేందుకు అవసరమైన సిబ్బంది, కాంట్రాక్టర్లు, వాహనాలు, విద్యుత్ స్తంభాలు, వైర్లు, ఇతర మరమ్మతు సామగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యుత్ సరఫరా వ్యవస్థలో అంతరాయాలు లేదా నష్టం సంభవించినప్పుడు వెంటనే గుర్తించి, భద్రతా ప్రమాణాలు పాటిస్తూ మరమ్మతులు చేపట్టి సరఫరాను త్వరితగతిన పునరుద్ధరించాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన ప్రాంతాలు, ప్రభావిత ఫీడర్లు, 33/11 కేవీ సబ్‌స్టేషన్లు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు (డీటీఆర్‌లు), విద్యుత్ స్తంభాలు, లైన్లకు జరిగిన నష్టాల వివరాలను కంట్రోల్ రూమ్‌లకు వెంటనే తెలియజేయాలని తెలిపారు. విద్యుత్ అంతరాయాలు, ఫిర్యాదులు, పునరుద్ధరణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు నమోదు చేసి సర్కిల్ కంట్రోల్ రూమ్‌కు నివేదించాలని సూచించారు. డివిజనల్, సబ్‌డివిజనల్, సెక్షన్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ విద్యుత్ సరఫరా పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు తెగిపడిన విద్యుత్ తీగలను తాకరాదని, నేలకూలిన విద్యుత్ స్తంభాలు, దెబ్బతిన్న విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండాలని సూపరింటెండింగ్ ఇంజినీర్ సూచించారు. తుఫాను పరిస్థితుల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ విద్యుత్ సరఫరా అంతరాయాలను తగ్గించేందుకు, ప్రమాదాలను నివారించేందుకు, సరఫరాను త్వరితగతిన పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని సూపరింటెండింగ్ ఇంజినీర్ తెలిపారు. విద్యుత్ అంతరాయాలు, ఫిర్యాదుల పరిష్కారం కోసం ప్రజలు టోల్‌ఫ్రీ నంబర్ 1912 లేదా ఖమ్మం సర్కిల్ కంట్రోల్ రూమ్ నంబర్ 87124 83490 ను సంప్రదించాలని కోరారు.

## సత్తుపల్లిలో 73వ సీనియర్ మహిళల కబడ్డీ ఛాంపియన్‌షిప్



**సత్తుపల్లి । అక్టోబర్ 27: లోకల్ గైడ్:** మంత్రివర్యులు గౌ.శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకుని, మహిళా క్రీడాకారిణులను ప్రోత్సహించడం, కబడ్డీ క్రీడ అభివృద్ధికి తోడ్పడటమే లక్ష్యంగా సత్తుపల్లిలో నిర్వహించనున్న 73వ సీనియర్ మహిళల కబడ్డీ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరుకావాలని మాజీ ౧+×ణజ చైర్మన్ శ్రీ మువ్వా విజయబాబు గారు ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వహణ, మహిళా క్రీడాకారిణులకు ప్రోత్సాహం అందించడం, కబడ్డీ క్రీడ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. టోర్నమెంట్‌ను ప్రారంభించాలని ఎమ్మెల్యే గారిని కోరారు. వేదిక: రాణి సెలబ్రేషన్స్, వేంసూరు రోడ్, సత్తుపల్లి, ఖమ్మం జిల్లా. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ గాది చెన్నారావు గారు, పట్టణ కాంగ్రెస్ పార్టీ వార్డు కౌన్సిలర్లు, పలువురు గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు. మహిళా క్రీడాకారిణులను ప్రోత్సహిస్తూ.. క్రీడా రంగ అభివృద్ధికి తోడ్పడుతూ.. ప్రతిభకు తగిన గుర్తింపు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుద

# మదినగూడ హుడా కాలనీలో అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి

**రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు.. రెసిడెన్షియల్ అనుమతులతో**

**కమర్షియల్ వినియోగం: మిద్దెల మల్లారెడ్డి**



**సైబరాబాద్, అక్టోబర్ 27 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** మియాపూర్ సర్కిల్ లోని మదినగూడ డివిజన్‌లో గల హుడా కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలపై అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న మిద్దెల మల్లారెడ్డి డిమాండ్ చేశారు. హుడా కాలనీలోని ఓ భవనం విషయంలో గతంలోనే రోడ్డును ఆక్రమించి మెట్లు నిర్మించారని, రెసిడెన్షియల్ అనుమతులు తీసుకున్నప్పటికీ భవనాన్ని కమర్షియల్ అవసరాలకు వినియోగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఇదే పాత భవనం పైన మరో అంతస్తు నిర్మాణానికి పనులు చేపడుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం భవనంపై చెక్క కొట్టే పనులు జరుగుతున్నాయని, దీనివల్ల నిబంధనలకు విరుద్ధంగా అదనపు నిర్మాణం చేపడుతున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని మిద్దెల మల్లారెడ్డి అన్నారు. సంబంధిత అధికారులు తక్షణమే సంఘటనా స్థలాన్ని పరిశీలించి, భవన నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, నిర్మాణ నిబంధనలు, రోడ్డు ఆక్రమణ తదితర అంశాలను పూర్తిస్థాయిలో పరిశీలించాలని కోరారు. అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్నట్లు తేలితే వెంటనే నిర్మాణ పనులను నిలిపివేసి, అక్రమంగా ఏర్పాటు చేసిన చెక్కను తొలగించడంతో పాటు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా రోడ్లను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టకుండా అధికారులు కఠినంగా వ్యవహరించాలని ఆయన కోరారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ, అక్రమ నిర్మాణాలపై అధికారుల దృష్టికి తీసుకెళు న్నామని మిద్దెల మల్లారెడ్డి తెలిపారు.

## ప్రారంభమైన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ అక్టోబర్ 27 (లోకల్ గైడ్) :** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం లోని పంతంగి హనుమాన్ ఎఫ్ పి ఓ మార్క్స్ , జై కేసారం, గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, పిఏసిఎస్ చైర్మన్ ఈదుల మస్తాన్ బాబు యాదవ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ ధాన్యంలో తాలు, మట్టి , రాళ్లు లేకుండా చూసుకోవాలని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని రకాల వసతులు కల్పించా మని తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలని మధ్య దళారులకు అమ్మ వద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మీరాబాయి, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, వైస్ ఛైర్మెన్ పర్నె శివారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గ్రామాల సర్పంచులు కాకి లలిత సుందర్, ఉప సర్పంచ్ సమ్మిరెడ్డి భారతమ్మ, సదానంద్, బోడ స్వాతి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, బోయ రామచందర్, పంతంగి గ్రామ పార్టీ అధ్యక్షులు బిజెపి పార్టీ అధ్యక్షులు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రైతులు గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రస్తుత పంటను అన్ని విధాలా కాపాడాలి...

**యాసంగిలో వరి సాగు చేయవద్దు...**

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**కరువు పరిస్థితులు, భూగర్భ జలాల తగ్గుదలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి**

**వచ్చే ఏడాది జూలై వరకు త్రాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు**

**నీటి సంరక్షణ పనులు విస్తృతంగా చేపట్టాలి**




**ఖమ్మం, అక్టోబర్ -27: లోకల్ గైడ్ :** ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడుతున్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత వానాకాలం పంటను అన్ని విధాలా కాపాడాలని, రాబోయే యాసంగి సీజన్‌లో వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే పంటలను సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఖమ్మం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్‌లతో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత శాఖల అధికారులతో ఎల్‌నినో పరిస్థితులపై సమీక్షించారు. ఈ సందర్భంగా నీటి పారుదల, మిషన్ భగీరథ , వ్యవసాయం, భూగర్భ జలాలు, మార్కెటింగ్, విద్యుత్, వైద్యారోగ్య శాఖల అధికారులు తమ శాఖల ప్రస్తుత పరిస్థితులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కరువు పరిస్థితులు, మండలాల వారీగా భూగర్భ జలాలు తగ్గుతున్న తీరుపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. ఈ నెలాఖరు నాటికి,



వచ్చే నెలలో భూగర్భ జలాల పరిస్థితి ఎలా ఉండబోతుందనే అంచనాలను ప్రజలకు వివరించాలని, అధికారులు ఎప్పటికప్పుడు మీడియా సమావేశాలు నిర్వహిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రస్తుతం రైతులు ఎంతో కష్టపడి సాగు చేస్తున్న వానాకాలం పంటను కాపాడేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెండవ పంట సాగు చేస్తే రైతులు భారీగా నష్టపోయే ప్రమాదం ఉందని, ఈ విషయాన్ని రైతులకు స్పష్టంగా వివరించాలని సూచించారు.

యాసంగిలో ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యం:

రాబోయే యాసంగి సీజన్‌లో సాగునీటి లభ్యత ఉండే అవకాశం లేదని మంత్రి తెలిపారు. రైతులు అధిక నీరు అవసరమయ్యే వరి సాగుకు దూరంగా ఉండాలని, పప్పుధాన్యాలు, చిరు ధాన్యాలు, కూరగాయలు, ఇతర తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలని సూచించారు. ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన విత్తనాలను ముందుగానే అందుబాటులో ఉంచాలని, రైతులు నష్టపోకుండా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఉద్యాన పంటలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, బిందు సేద్యం ఏర్పాట్లను వేగవంతం చేయాలని సూచించారు. రెండవ పంటకు సంబంధించి స్థానిక పరిస్థితులను బట్టి తక్కువ నీటితో పండే పంటలకు తడులు అందించే అవకాశాలను పరిశీలించాలని అన్నారు. ఎక్కడా పంట వ్యర్థాలను తగులబెట్టకుండా చూడాలని, పంట వ్యర్థాలు తగులబెట్టిన ఘటనలు చోటుచేసుకుంటే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

త్రాగునీటి అవసరాలకు మొదటి ప్రాధాన్యం:

ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో అందుబాటులో ఉన్న నీటిని త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. కిన్నెరసాని నీటిని యాసంగి పంటలకు విడుదల చేయవద్దని, అవసరమైతే మిషన్ భగీరథ త్రాగునీటి అవసరాలకు వినియోగించాలని ఆదేశించారు. నాగార్జునసాగర్ పరిధిలోని రెగ్యులేటర్లు, షట్టర్లు, పంపిణీ వ్యవస్థలను మూసివేసి, పాలేరు వరకు ప్రధాన కాలువల్లో నీటిని నిల్వ ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువలో మూడు పంప్‌హౌస్‌లను వినియోగించి సాధ్యమైనంత ఎక్కువ నీటిని నిల్వ చేయాలని తెలిపారు. పాలేరు రిజర్వాయర్ మూడు జిల్లాల త్రాగునీటి అవసరాలకు ఉపయోగపడేలా నీటి నిల్వలను సమర్థంగా నిర్వహించాలని అన్నారు. దుమ్ముగూడెం టెయిల్‌పాండ్ సమీపంలో ఇసుక బస్తాలతో అడ్డుకట్టను పెంచి సుమారు 1 టీఎంసీ నీటిని నిల్వ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఈ ఏడాది నీటి ఆవిరి నష్టాలు, ఇంకుడు నష్టాలు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని, అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని మంత్రి సూచించారు. మిషన్ భగీరథ నీటి సరఫరా సమయాలను స్థానిక పరిస్థితులకు అనుగుణంగా నియంత్రించాలని, పైపులైన్ల లో లీకేజీలను అరికట్టి నీరు వృథా కాకుండా చూడాలని ఆదేశించారు. వచ్చే ఏడాది జూలై వరకు త్రాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. త్రాగునీటిని వాహనాల శు భ్రత, తోటల పెంపకం వంటి అవసరాలకు వినియోగించకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. నీటి వినియోగాన్ని క్రమంగా తగ్గించుకునే అలవాటును ప్రజల్లో పెంపొందించాలని సూచించారు.

పాత త్రాగునీటి పథకాల పునరుద్ధరణకు చర్యలు:

మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పుడు ప్రత్యామ్నాయంగా ఉపయోగపడేలా గ్రామాల్లో పాత త్రాగునీటి సరఫరా పథకాలను పునరుద్ధరించాలని మంత్రి ఆదేశించారు. అవసరమైన చోట వ్యక్తిగత బోర్లు, ఓవర్‌హెడ్ సర్వీస్ రిజర్వాయర్లను తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. గ్రామాల్లో త్రాగునీటి పథకాల పునరుద్ధరణకు అవసరమైన నిధులు, ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులకు తెలిపారు. ప్రతి గ్రామంలో అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థంగా వినియోగించుకుంటూ త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు.

నీటి సంరక్షణ పనులను విస్తృతంగా చేపట్టాలి:

ప్రస్తుత కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో నీటి సంరక్షణకు పెద్ద ఎత్తున చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. వీబీ-జీ రామ్‌జీ పథకం నిధులతో ఇంకుడు గుంతలు, బోరు రీచార్జి గుంతలు, వ్యవసాయ కుంటలు వంటి నీటి సంరక్షణ నిర్మాణాలను విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. వీబీ-జీ రామ్‌జీ పథకం క్రింద రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూర్చాల్సి ఉన్న నేపథ్యంలో, అందుబాటులో ఉన్న సుమారు రూ.7,000 కోట్ల నిధులను సమర్థంగా వినియోగించు కోవాలని తెలిపారు. ఖమ్మం జిల్లాలో గ్రామీణ ప్రాంతాలకు ఉపయోగపడే పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని ఆదేశించారు.

పశుగ్రాసం కొరత నివారణకు చర్యలు:

గ్రామాల్లో పశుగ్రాసం ఉత్పత్తిని పెంచేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. ప్రతి గ్రామంలో పచ్చిగడ్డి పెంపకాన్ని ప్రోత్సహించి పశుగ్రాసం కొరతను అధిగమించాలని తెలిపారు. పశువులకు తగినంత నీరు అందించేందుకు అవసరమైన ప్రాంతాల్లో నీటి తొట్టెలను ఏర్పాటు చేయాలని సూచించారు. మహిళా సంఘాలకు పశుగ్రాసం పెంపకం, సరఫరా బాధ్యతలను అప్పగించే అంశాన్ని పరిశీలించి తగిన ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

పత్తి, ధాన్యం కొనుగోళ్లను పర్యవేక్షించాలి:

పత్తి, ధాన్యం కొనుగోళ్లను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి ఆదేశించారు. మార్కెట్‌లో పంటలకు లభిస్తున్న ధరల ప్రయోజనం రైతులకు అందేలా చూడాలని, ఎక్కడా బ్లాక్ మార్కెటింగ్, సిండికేట్లు ఏర్పడకుండా మార్కెటింగ్ శాఖ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రైతులు పండించిన పంటలకు సరైన ధర లభించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు.

విద్యుత్ పొదుపుపై అవగాహన కల్పించాలి:

విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని మంత్రి సూచించారు. వ్యవసాయ విద్యుత్ సరఫరా సమయాలపై రైతులకు ముందుగానే సమాచారం అందించాలని, మోటార్లకు ఏర్పాటు చేసిన ఆటో స్టార్టర్లను తొలగించాలని ఆదేశించారు. ఎండిపోయిన బోర్లను వినియోగించకుండా చూడాలని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామాల్లో వీధి దీపాలను దశలవారీగా సౌర విద్యుత్‌తో నిర్వహించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. నీరు, విద్యుత్ వృథాను అరికట్టేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు.

పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ:

ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో అంగన్వాడీ కేంద్రాలు, గురుకులాల్లోని పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి సూచించారు. అన్ని ఆసుపత్రుల్లో పరిశుభ్రత పాటించాలని, ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.1986లో సుమారు 600 గ్రామాలు వరదల కారణంగా ముంపునకు గురైన సమయంలో ప్రజలకు ఆహారం, త్రాగునీరు అందించి అధికారులు సమర్థంగా పనిచేశారని మంత్రి గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో ప్రస్తుత పరిస్థితుల్లోనూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గత సంవత్సరంతో పోలిస్తే జిల్లాలో తక్కువ వర్షపాతం నమోదైందని తెలిపారు. జిల్లాలో 10 మండలాల్లో తీవ్ర కరువు, 7 మండలాల్లో సాధారణ కరువు పరిస్థితులు ఉన్నాయని వివరించారు. గత సంవత్సరంతో పోలిస్తే భూగర్భ జలమట్టాలు సుమారు 2 మీటర్లు తగ్గిపోయాయని పేర్కొన్నారు.కామేపల్లి, మధిర, ఏన్కూరు, సత్తుపల్లి, ఎర్రుపాలెం మండలాల్లో భూగర్భ జలాలు గణనీయంగా పడిపోయాయని, ఆయా ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యలు కూడా ఉన్నాయని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా వైరా, లంకాసాగర్ జలాశయాలను నింపుకోవడంతో పాటు నాగార్జునసాగర్ ఆయకట్టుకు కొంతమేర సాగునీరు అందించగలిగామని వివరించారు. రాబోయే యాసంగి సీజన్‌కు సాగునీరు అందుబాటులో లేదని, రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. మధిర, ఏన్కూరు తదితర నాలుగు మండలాల్లో పశుగ్రాసం కొరత ఏర్పడే అవకాశం ఉందని, ఈ విషయంపై ప్రభుత్వానికి నివేదిక పంపామని, అవసరమైన పశు గ్రాసాన్ని సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గోదావరి జలాలను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా కొంత ఉపశమనం లభించిందని వివరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ గత సంవత్సరంతో పోలిస్తే జిల్లాలో తక్కువ వర్షపాతం నమోదైందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా భూగర్భ జల మట్టాలు సుమారు 3.5 మీటర్లు తగ్గిపోయాయని పేర్కొన్నారు.వానాకాలం పంటల సాగులో భాగంగా సుమారు 40 వేల ఎకరాల్లో వరికి బదులుగా ఇతర పంటలను సాగు చేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. భూగర్భ జలాలు మరింత తగ్గకుండా సంబంధిత అధికారులను అప్రమత్తం చేశామని, కొత్తగా బోర్లు వేయకుండా అవసరమైన చర్యలు చేపట్టామని వివరించారు.రాబోయే ఆరు నెలల పాటు త్రాగునీటి సరఫరాకు అవసరమైన నీరు అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఉమ్మడి జిల్లా వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో యువ కళాకారులు పాల్గొనాలి...

**జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి**

**నవంబర్ 4లోపు పేర్లు నమోదు చేసుకోవాలి**

**జానపద నృత్యం, జానపద గేయాలు, వీధి నాటకం, పెయింటింగ్, కవితా రచన పోటీలు**

**ఖమ్మం, అక్టోబర్-27: లోకల్ గైడ్ :** 30వ జాతీయ యువజన ఉత్సవాలను పురస్కరించుకొని ఖమ్మం జిల్లాలో నవంబర్ 5న జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి అధికారి తుంబూరు సునీల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని యువ కళాకారుల్లో ప్రతిభను వెలికితీసి, వారికి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేందుకు అవకాశాలు కల్పించడమే ఈ ఉత్సవాల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. 15 నుంచి 29 సంవత్సరాల లోపు వయస్సు గల అర్హత, ఆసక్తి ఉన్న యువతీ యువకులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో సామూహిక, వ్యక్తిగత విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సామూహిక విభాగాల్లో జానపద నృత్యం, జానపద గేయాలు, వీధి నాటకం పోటీలు ఉంటాయని తెలిపారు. జానపద నృత్యం, జానపద గేయాల పోటీల్లో ఒక్కో బృందంలో గరిష్టంగా 10 మంది పాల్గొనవచ్చని, ప్రదర్శన 5 నుంచి 8 నిమిషాల్లో పూర్తి చేయాలని పేర్కొన్నారు. జానపద గేయాల పోటీలో సినిమా పాటలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. భారతీయ సంప్రదాయాలకు అనుగుణంగా ప్రదర్శనలు ఉండాలని తెలిపారు. వ్యక్తిగత విభాగాల్లో పెయింటింగ్, కవితా రచన పోటీలు నిర్వహిస్తారు. పెయింటింగ్ పోటీలో పాల్గొనే వారు ఏ3 పరిమాణంలో పోస్టర్‌ను 90 నిమిషాల్లో రూపొందించాలనీ, పోస్టర్‌పై 20 నుంచి 30 పదాల్లో శీర్షిక రాయాలనీ, పోస్టర్ తయారీకి అవసరమైన సామగ్రిని పాల్గొనేవారే తీసుకురావాలని సూచించారు. కవితా రచన పోటీలో ఎంపిక చేసిన అంశంపై తెలుగు, ఇంగ్లీష్ లేదా హిందీ భాషల్లో 60 నిమిషాల్లో 500 పదాలకు మించకుండా కవిత రాయాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కళాకారులను రాష్ట్ర స్థాయి యువజన ఉత్సవాలకు ఎంపిక చేసి పంపిస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ఎంపికైన ఉత్తమ కళాకారులు 2027 జనవరి 10 నుంచి 12 వరకు ఢిల్లీలో నిర్వహించే జాతీయ స్థాయి యువజన ఉత్సవాల్లో పాల్గొనే అవకాశం పొందుతారని తెలిపారు. పోటీల్లో పాల్గొనే యువ కళాకారులు ఒక విభాగంలో మాత్రమే పాల్గొనాలని, కళాకారుల ఎంపిక విషయంలో న్యాయ నిర్ణేతలదే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. పోటీల్లో పాల్గొనదలచిన అర్హులైన యువతీ యువకులు తమ పేరు, వయస్సు, పుట్టిన తేదీ, ఆధార్ వివరాలు, ఫోన్ నంబర్, పాల్గొనే ప్రదర్శన పేరు, తదితర వివరాలతో నవంబర్ 4లోపు నమోదు చేసుకోవాలని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి సూచించారు. వివరాలను ుఎటనఎఎ2026ఏస్త్రఘ్రఅశ్రీ.ఏశీఏ ఈ-మెయిల్ చిరునామాకు పంపవచ్చని లేదా జిల్లా యువజన, క్రీడల కార్యాలయం, ఇల్లందు క్రాస్ రోడ్, సర్దార్ పటేల్ స్టేడియం, ఖమ్మం వద్ద సమర్పించవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 9948207271 నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు. జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు నవంబర్ 5న గురువారం ఉదయం 9.00 గంటల నుంచి భక్త రామదాసు కళాక్షేత్రం, ఖమ్మంలో ప్రారంభమవుతాయని తెలిపారు. అర్హులైన యువ కళాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా యువజన క్రీడల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సర్ ప్రక్రియలో భాగంగా ఫారాలు ధ్రువపత్రాల పరిశీలన ముఖ్యం.

**కొత్త ఓటర్ల నమోదు ఓటర్ జాబితాలో తొలగింపులు మార్పు చెట్లను జాగ్రత్తగా పరిశీలించి చేయాలి.**

**నల్లగొండ జిల్లా ఓటర్ జాబితా ఎన్నికల పరిశీలకురాలు, రాష్ట్ర కళాశాల సాంకేతిక విద్య కమిషనర్ దేవసేన.**





**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా ఫారాలు,ధ్రువపత్రాల పరిశీలన ముఖ్యమని నల్గొండ జిల్లా ఓటరు జాబితా ఎన్నికల పరిశీలకురాలు రాష్ట్ర కళాశాల, సాంకేతిక విద్య కమిషనర్ శ్రీదేవసేన అన్నారు.కొత్తఓటర్ల నమోదు, ఓటరు జాబితాలో తొలగింపులు ,మార్పుచేర్పులను జాగ్రత్తగా పరిశీలించి చేయాలని చెప్పారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా ,మునుగోడు లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని 171 వ పోలింగ్ కేంద్రంలో "సర్" ప్రక్రియను పరిశీలించారు.బిఎల్ఓ పద్మ తో ముఖాముఖి మాట్లాడుతూ సర్ ప్రక్రియ నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. సర్ లో భాగంగా ఓటరు నమోదు,ఫారాల పరిశీలన, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు చేర్పులకు వచ్చిన ఫారాలు,జారీ చేసిన నోటీస్ లు గురించి అడిగారు.ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సర్ షెడ్యూలు ధ్రువ పత్రాలు పరిశీలించిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు.కొత్తగా ఓటరు నమోదుకై ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులు ,వాటి పరిశీలన ధ్రువ పత్రాల పరిశీలన, మ్యాపింగ్ కానీ ఓటర్ల విషయంలో తీసుకున్న నిర్ణయాలు, ధ్రువపత్రాల ఆధారంగా ఇల్లిల్లు పరిశీలన, ఎలా నిర్ధారణ చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.అలాగే ఓటరు జాబితా నుండి తొలగింపులు ఏ విధంగా చేస్తున్నారని? ఒక ఓటరు కు రెండు చోట్ల ఓటు ఉన్నట్లయితే ఒకేసారి రెండు చోట్ల తొలగించకుండా ఒకచోట ఓటరు గా కొనసాగేందుకు వీలైనంతవరకు నిర్ధారణ చేసుకోవాలని చెప్పారు.ఓటరు జాబితా లో విఐపి ఓటర్లు తప్పనిసరిగా ఉండేలా చూడాలని ఈ వివరాలన్నీ ప్రత్యేకంగా నమోదు చేయాలని, నోటీసులు జారీ చేసిన ఓటరుకు హియరింగ్ తర్వాత ఓటరు జాబితాలో తన పేరు తిరస్కరించిన లేదా అనుమతించిన వివరాలన్నింటిని తప్పనిసరిగా తెలియజేయాలని చెప్పారు . నోటీస్ లు జారీ చేసిన ఓటర్లకు హియరింగ్ తర్వాత తన పేరు ఓటరు జాబితాలో ఉన్నది లేనిది ఇంటికి వెళ్లి తెలియజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలిన చింగ్ థియాన్ మావి, చండూర్ ఆర్డీవో శ్రీదేవి ,మునుగోడు తహసిల్దార్ , ఆర్ ఐ ,తదితరులు ఉన్నారు .

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# రేషన్ డీలర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి.

## కలెక్టరేట్ ఎదుట రేషన్ డీలర్ల ధర్నా



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్ :** నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రేషన్ డీలర్లు తమ సమస్యల పరిష్కారం కోరుతూ ధర్నా నిర్వహించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మోతిలాల్ కు అందజేశారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్లు తమకు గౌరవ వేతనం, కమీషన్ పెంపు, ఉచిత డెలివరీ తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా నెలకు రూ.5,000 గౌరవ వేతనం, క్వింటాలుకు రూ.300 కమీషన్ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఫుడ్ సెక్యూరిటీ చట్టం ప్రకారం రేషన్ షాపుల వద్ద సరుకులను ఉచితంగా పంపిణీ చేయాలని, గోదాముల నుంచి వచ్చే బియ్యాన్ని కచ్చితంగా కాంటా వేసి ఇవ్వాలని కోరారు. గత 20 నెలలుగా దొడ్డు బియ్యం నిల్వలు దుకాణాల్లోనే ఉండిపోవడంతో క్వింటాలుకు 10 శాతం తరుగు సడలింపు ఇవ్వాలని, డీలర్లపై ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లాఅధ్యక్షుడు పారేపల్లి నాగరాజు, జిల్లా కోశాధికారి కోటగిరి సూర్యనారాయణ, సముద్రాల యాదయ్య, బొల్లా వేణుగోపాలరావు,మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు పగిళ్ల వెంకటేశ్వర్లు, దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు కొర్ర శంకర్ నాయక్, నల్లగొండ డివిజన్ అధ్యక్షుడు పి. సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 1న చలో ఢిల్లీని విజయవంతం చేయండి: కూచాడి శ్రీహరిరావు.





**ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 27 నిర్మల్ :** ఓటు బచావో.. దేశ్ బచావో నినాదంతో నవంబర్ 1న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు పిలుపునిచ్చారు. మంగళవారం నిర్మల్ జిల్లా కేంద్రం నుంచి ఢిల్లీకి బయలుదేరుతున్న నాయకులతో కలిసి ప్రత్యేక బస్సును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో ఓటు చోరీకి వ్యతిరేకంగా, ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ రక్షణ కోసం దేశవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో అక్రమాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌లను పదవుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సాదా సుదర్శన్, మాజీ ఏఎంసీ చైర్మన్ దశరథ రాజేశ్వర్, నాయకులు నాందేడపు చిన్ను, ఓస రాజేశ్వర్, ఇంద్రకరణ్ రెడ్డి, వేణు, సాగర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించడమే నా లక్ష్యం

## మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

### రూ.3.3 కోట్లతో 11 అదనపు తరగతి గదుల నిర్మాణ పనుల పర్యవేక్షణ



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 27 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడంతో పాటు నాణ్యమైన విద్యా వసతులు కల్పించడమే తన లక్ష్యమని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. విద్యాభివృద్ధి లో భాగంగా కేంద్ర ప్రభుత్వ సమన్వయం తో, రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సమగ్ర శిక్షా అభియాన్ పథకంలో భాగంగా శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు రూ. 3.3 కోట్ల నిధులతో నిర్మించనున్న 11 అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్రారెడ్డి, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వాల ప్రధాన లక్ష్యమని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. సమగ్ర శిక్షా పథకం ద్వారా మంజూరైన రూ. 3.3 కోట్ల నిధులతో 11 అదనపు తరగతి గదులు నిర్మించడంతో పాఠశాలలో విద్యార్థులకు మరింత మెరుగైన విద్యా వసతులు అందుబాటులోకి వస్తాయని అన్నారు. తరగతి గదుల కొరత తగ్గి, విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులో పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, పీ.డీ. టీచర్ కేశవ రెడ్డి, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ సీఐ గా డి.సతీష్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ అక్టోబర్ 27 (లోకల్ గైడ్):** యాదాద్రి భువనగిరి జిల్లా లోని చౌటుప్పల్ పోలీస్ శాఖలో ఇన్స్పెక్ట ర్ల బదిలీలు జరిగాయి. చౌటుప్పల్ రూరల్ సర్కిల్ లో పనిచేస్తున్న ఇన్స్పెక్టర్ డి .సతీష్ రెడ్డి ని చౌటుప్పల్ టౌన్ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేయగా చౌటుప్పల్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న ఇన్స్పెక్టర్ జి. మన్మధ కుమార్ ను చౌటుప్పల్ రూరల్ సర్కిల్ కు బదిలీ చేశారు. చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ కు ఎస్ హెచ్ ఓ గా నియామకమైన డి .సతీష్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని అన్నారు.

# స్పోకెన్ ఇంగ్లీష్‌తో ఆత్మవిశ్వాసం

## విద్యార్థుల్లో ఆంగ్ల భాషా నైపుణ్యాలను పెంపొందించాలి: కలెక్టర్ రాజర్షి షా





**ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 26 :** విద్యార్థుల్లో ఆంగ్ల భాషపై పట్టు పెంపొందించడంతో పాటు వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ నెలకు సంబంధించిన 'స్పోకెన్ ఇంగ్లీష్ రివ్యూ మీటింగ్ కమ్ కాంపిటీషన్స్'ను మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో మాట్లాడారు. నేటి పోటీ ప్రపంచంలో ఆంగ్ల భాషా సంభాషణ నైపుణ్యాలు ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే ఇంగ్లీష్‌లో ధైర్యంగా, స్పష్టంగా మాట్లాడేలా ప్రోత్సహించాలని అన్నారు. పాఠశాలల్లో స్పోకెన్ ఇంగ్లీష్ బోధనను సమర్థవంతంగా అమలు చేస్తూ, విద్యార్థుల్లో ఆంగ్ల భాషపై ఉన్న భయాన్ని తొలగించి ఆత్మవిశ్వాసాన్ని పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆంగ్ల భాషా సామర్థ్యాలు, ఇప్పటివరకు సాధించిన పురోగతిపై సమీక్ష నిర్వహించారు. అనంతరం వివిధ అంశాల్లో స్పోకెన్ ఇంగ్లీష్ పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కలెక్టర్ అభినందించి, మరింతగా రాణించాలని ప్రోత్సహించారు. విజేతలకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఆరోగ్య పాఠశాల జిల్లా కోఆర్డినేటర్ అజయ్, స్కూల్ అసిస్టెంట్లు రఘునాథ్, బాలాజీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించలి

## ఏ.ఐ.కే.ఎం.ఎస్. ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా.



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** నల్లగొండ జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి, రైతులు, వ్యవసాయ కూలీలు, గ్రామీణ పేద ప్రజలను ఆదుకునేందుకు తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని అఖిల భారత రైతు-కూలీ సంఘం (ఏ.ఐ.కే.ఎం.ఎస్.) రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం. డేవిడ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏ.ఐ.కే.ఎం.ఎస్. ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో నెలకొన్న వ్యవసాయ పరిస్థితులపై సమగ్రంగా స్పందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వ్యవసాయం అనేది కేవలం పంటల సాగుకు మాత్రమే పరిమితం కాదని, దానిపై రైతుల కుటుంబాలతో పాటు వ్యవసాయ కూలీలు, చిన్న వ్యాపారులు, గ్రామీణ వృత్తిదారులు ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు.వర్షాభావ పరిస్థితులు, సాగునీటి సమస్యలు, వ్యవసాయ పెట్టుబడుల పెరుగుదల వంటి అంశాలు రైతాంగాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెడుతున్నాయని పేర్కొన్నారు. పంటల సాగు కోసం రైతులు అప్పులు చేసి పెట్టుబడులు పెడుతున్నప్పటికీ, ప్రకృతి అనుకూలించకపోతే తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం రైతుల సమస్యలను కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .కరువు ప్రభావం రైతులకే పరిమితం కాదని, వ్యవసాయ కూలీల బతుకులనూ దెబ్బతీస్తుందని, వ్యవసాయ పనులు తగ్గిపోతే రోజువారీ కూలిపై ఆధారపడే కుటుంబాలకు ఉపాధి దొరకడం కష్టమవుతుందని, ఆదాయం తగ్గి నిత్యావసరాలను కొనుగోలు చేయడం, పిల్లల చదువులు కొనసాగించడం, కుటుంబ అవసరాలు తీర్చుకోవడం భారంగా మారుతుందని అందువల్ల కరువు సమస్యను వ్యవసాయ రంగానికి సంబంధించిన అంశంగా మాత్రమే చూడకుండా, గ్రామీణ ప్రజల జీవనోపాధికి సంబంధించిన సమస్యగా ప్రభుత్వం గుర్తించాలని ఆయన అన్నారు. కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని, జిల్లాలో వర్షపాతం, సాగు విస్తీర్ణం, పంటల పరిస్థితి, భూగర్భజలాలు, సాగునీటి లభ్యత తదితర అంశాలపై సమగ్ర సర్వే నిర్వహించాలని కోరారు.పంట నష్టాలను శాస్త్రీయంగా అంచనా వేసి అర్హులైన రైతులకు నష్టపరిహారం అందించాలని, రైతులకు అవసరమైన రుణ సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు .అదేవిధంగా వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పనులు విస్తృతంగా కల్పించాలని, కూలి చెల్లింపుల్లో జాప్యం లేకుండా చూడాలని, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. పశువులకు మేత, నీటి సదుపాయాలు కల్పించడంతో పాటు పశుసంపదను కాపాడేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. కరువు పరిస్థితుల్లో రైతులు, కూలీలు అప్పుల ఊబిలో కూరుకుపోకుండా ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం కరువు పరిస్థితులను గుర్తించడంలో ఆలస్యం చేస్తే రైతులు, వ్యవసాయ కూలీలు మరింత ఆర్థిక ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉందని డేవిడ్ కుమార్ పేర్కొన్నారు.ఏ.ఐ.కే.ఎం.ఎస్. జిల్లా అధ్యక్షులు జ్వాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి లు మాట్లాడుతూ.. నల్లగొండ జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని,జిల్లాలో పంటల పరిస్థితిపై సమగ్ర సర్వే నిర్వహించి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని,రైతులకు రుణ సదుపాయాలు కల్పించి, వ్యవసాయ పెట్టుబడుల భారాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని, వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించి, గ్రామీణ నిరుపేదలకు ఉపాధి భద్రత కల్పించాలని అన్నారు.తాగునీటి సమస్య పరిష్కారానికి, పశువులకు మేత , నీటి సరఫరాకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, కరువు ప్రభావిత ప్రాంతాలకు తక్షణ సహాయక చర్యలు ప్రకటించి అమలు చేయాలని,నల్లగొండ జిల్లా రైతాంగం, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి సమగ్ర సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గజ్జి రవి, వేముల శంకర్, సహాయ కార్యదర్శి సిలువేరు జానయ్య, జిల్లా నాయకులు బీరెడ్డి సత్తిరెడ్డి, బూరుగు సత్తయ్య, అంబటి నర్సయ్య, కల్లూరి అయోధ్య, ఏనుగు సత్తిరెడ్డి, పీ ఓ డబ్ల్యూ జిల్లా కార్యదర్శి పజ్జూరు ఉపేంద్ర, పీ వై యల్ జిల్లా కార్యదర్శి బి వి చారీ, ఐ ఎఫ్ టీ యూ జిల్లా అధ్యక్షుడు బొంగరాల నర్సింహా, పీ డి ఎస్ యూ జిల్లా కార్యదర్శి పోలె పవన్, ఏ ఐ కే ఎం ఎస్ నాయకులు రావుల వీరేశం,దాసరి నర్సింహా, శంబయ్య, హరి కృష్ణ, అంజయ్య, శ్రీను, బొమ్మపాల అశోక్, తీగల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి సొసైటీకి కొత్త పంట రుణాల కింద రూ.10 లక్షలు కేటాయింపు

## హనుమకొండ జిల్లా కలెక్టర్,డీసీసీబీ పర్సన్-ఇన్-ఛార్జి (ౠఅజ) కమిటీ అధ్యక్షురాలు చాహత్ బాజ్‌పాయి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్27(లోకల్ గైడ్ న్యూస్) :** ప్రతి సొసైటీకి కొత్త పంట రుణాల కింద రూ.10 లక్షలు కేటాయిస్తున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్, డీసీసీబీ పర్సన్-ఇన్-ఛార్జి (ౠఅజ) కమిటీ అధ్యక్షురాలు చాహత్ బాజ్ పాయి ప్రకటించారు.వరంగల్ డీసీసీబీ మహాజనసభ సమావేశం.వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు మహాజనసభ సమావేశం హనుమకొండ జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్, బ్యాంకు పర్సన్-ఇన్-ఛార్జి (ౠఅజ) కమిటీ అధ్యక్షురాలు చాహత్ బాజ్‌పాయ్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు.బ్యాంకు ఇ=/ూాణ వెంకటేశ్వర్లు, +వీ ఉషాశ్రీ, ఇతర బ్యాంకు అధికారులు,ూాజూ అధ్యక్షులు, ప్రతినిధులు కూడా హాజరయ్యారు.ఈ సమావేశంలో 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ సర్టిఫికేషన్,వార్షిక ఆర్థిక నివేదికలు,బ్యాలెన్స్ షీట్, లాభనష్టాల ఖాతా, నికర లాభాల వినియోగం ఆడిటర్ల నియామకం వంటి అంశాలను పరిశీలించారు.బ్యాంకు 2025--26 ఆర్థిక సంవత్సరంలో రూ.10.23 కోట్ల నికర లాభాన్ని సాధించగా, సభ్యూాజూలకు రూ.1.53 కోట్ల డివిడెండ్ ప్రకటించారు.జిల్లా కలెక్టర్ 50% కంటే ఎక్కువ రికవరీ సాధించిన అర్హతగల సొసైటీలకు రూ.50 లక్షల వరకు, మిగిలిన ాూ, దీ కేటగిరీ ఆడిట్ ర్యాంకింగ్ సొసైటీలకు రూ.30 లక్షల వరకు దీర్ఘకాలిక రుణాల (ూ ూశీఅం) సదుపాయం కల్పించే అంశాన్ని వెల్లడించారు.రుణ బకాయిదారులకు ఉపశమనం కల్పించేందుకు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ (ఊూ) పథకాన్ని 31 మార్చి 2027 వరకు పొడిగిస్తున్నట్లు తెలిపారు.బ్యాంకు శాఖల విస్తరణలో భాగంగా భూపాలపల్లి, ములుగు, ఘనపూర్ శాఖల భవన నిర్మాణాలకు స్థల కేటాయింపు ప్రక్రియ పూర్తయినట్లు వెల్లడించారు.గూడూరు బ్రాంచ్ కి చెందిన కస్టమర్ కంచె సునీల్ ప్రమాద మరణ బీమా క్లెయిమ్ కింద రూ.2 లక్షల పరిహార చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. కొన్ని సొసైటీల ప్రతినిధులు బ్యాంకు అనుబంధం (ూాటఅశ్రీఱఅశీఅ) గురించి లేవనెత్తిన ప్రశ్నలకు అదనపు కలెక్టర్ ఎన్. రవి ౠఅజ కమిటీ సభ్యులు సానుకూలంగా స్పందించి, సంబంధిత అంశాలను పరిశీలిస్తామని తెలిపారు.సహకార సంఘాల ఆర్థిక బలోపేతం, రుణ సదుపాయాల విస్తరణ, రికవరీ మెరుగుదల రైతులకు మెరుగైన సేవలు అందించడంపై సమావేశంలో చర్చించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. రవి, హనుమకొండ ఇజూ బి. మోహన్,జజూ మహ్మద్ వజీర్ సుల్తాన్ వరంగల్ ఇజూ నిరజ, నాబార్డ్ ఇఐవీ చంద్రశేఖర్, భూపాలపల్లి ఇజూ వల్యా నాయక్, మహబూబాబాద్ ఇజూ సర్దార్ సింగ్, తో పాటు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో తాగునీరు, విద్యుత్ సరఫరాకు పకడ్బందీ చర్యలు: కలెక్టర్ రాజర్షిషా





**ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 26 :** జిల్లాలో తాగునీటి సరఫరా, విద్యుత్ వ్యవస్థలను మరింత మెరుగుపర్చాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని తన చాంబర్లో తాగునీరు, పైప్‌లైన్ల నిర్మాణం, బోర్‌వెల్స్, మోటార్ల మరమ్మతులతో పాటు విద్యుత్ సరఫరా, యాసంగి సాగు, నీటి సంరక్షణ తదితర కీలక అంశాలపై ఆయన అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పంటల సాగు, భూగర్భ జలాల పరిరక్షణపై అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. మున్సిపల్ భవన నిర్మాణ అనుమతుల్లో ఇంకుడు గుంతలు తప్పనిసరి చేయాలని, నిబంధనలు పాటించని పక్షంలో మోర్టగేజ్ విడుదల చేయరాదని స్పష్టం చేశారు. తక్కువ నీటి వినియోగంతో సాగయ్యే కూరగాయలు, పసుపు (టర్మరిక్), సీడ్ స్పైసెస్ వంటి ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మళ్లేలా వ్యవసాయ, ఉద్యాన శాఖలు అవగాహన కల్పించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు విత్తనాలు వేయడం తదితర వ్యవసాయ ఆధారిత పనులను పెద్దఎత్తున కల్పించాలన్నారు. జిల్లాలో సీఆర్ఎఫ్, నాన్-సీఆర్ఎఫ్ నిధులతో చేపడుతున్న పైప్‌లైన్ల విస్తరణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అవసరమైన చోట తాత్కాలిక బోర్లు ఏర్పాటు చేసి పైప్‌లైన్ కనెక్షన్లు ఇవ్వాలని, బోర్ల ద్వారా తాగునీటిని సేకరించి ప్రజలకు అందించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. విద్యుత్ శాఖ అధికారులు ఎలాంటి అంతరాయాలు లేకుండా నిరంతరం నాణ్యమైన విద్యుత్ అందేలా చూడాలని, ప్రత్యేకించి రాత్రి వేళల్లో తగిన పవర్ సప్లై ఉండేలా గ్రిడ్ స్థాయిలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎంపీవో, ఏఈఆర్డబ్ల్యూఎస్ అధికారులు జాయింట్‌గా క్షేత్రస్థాయిలో పర్యటించి, పంచాయతీ కార్యదర్శులతో కలిసి మండలాల్లో సమీక్షలు నిర్వహించి సమగ్ర యాక్షన్ ప్లాన్ సమర్పించాలని ఆదేశించారు. లీకేజీలను తక్షణమే అరికట్టడంతో పాటు మోటార్లు, ఆన్-ఆఫ్ స్విచ్‌లు సక్రమంగా పనిచేసేలా చూడాలన్నారు. ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా విక్రయాలు జరగకుండా పర్యవేక్షించాలని, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. 'కేత్ బచావో అభియాన్' కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో అమలయ్యేలా చూడాలని, పశువులకు సరిపడా పశుగ్రాసం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, రెడ్కో సంస్థ ద్వారా సోలార్ విద్యుత్, రూఫ్‌టాప్ సిస్టమ్‌ల వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్, విద్యుత్ శాఖ ఎస్ఈ సుభాష్, డీఆర్డీవో రవీందర్ రాథోడ్, మిషన్ భగీరథ ఎస్ఈ శ్రవణ్ కుమార్, ఈఈ చంద్రమోహన్, భూగర్భజల శాఖ ఏడీ సతీష్ కుమార్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రామారావు, డీఎల్పీవో ఫణిందర్, రెడ్కో జూనియర్ మేనేజర్ శ్రీమన్నారాయణ, మున్సిపల్ డీఈ సందీప్, ఈఈ అరుణ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి :జిల్లా కలెక్టర్ రాజర్షిషా






**అదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 26 :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ పురోగతి, ఫారం- 6,7,8 దరఖాస్తుల పెండింగ్, ఇతర ఎన్నికల సంబంధిత అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీసీ హాల్ నుంచి కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఫారం-6, 7,8 దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ఎస్ఐఆర్‌లో తప్పుగా మ్యాపింగ్ అయిన ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హతలను నిర్ధారించాలన్నారు. అనర్హులుగా గుర్తించిన ఓటర్ల విషయంలో అనర్హతకు గల కారణాలను స్పష్టంగా నమోదు చేసి, సంబంధిత ఆధారాలతో సహా పూర్తి వివరాలను రికార్డుల్లో భద్రపరచాలన్నారు. నవంబర్ 5వ తేదీ లోపు అన్ని ఇనుమరేషన్ ఫారాలు పూర్తి చేయాలని, ప్రతి బిఎల్ఓ దగ్గర ఎనిమిరేషన్ ఫామ్ ఓటరు లకు ఇచ్చిన రసీదు, ఫారం -7 కి సంబంధించిన రసీదు లు దగ్గర ఉంచుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ఆర్ఎస్ చిత్రా, డిఆర్ఓ స్రవంతి, ఆర్డిఓ జగదీశ్వర్ రావు ఎన్నికల విభాగం పర్యవేక్షణ నలంద ప్రియ, ఎన్నికల నాయబ్ తహసిల్దార్ మధుసూదన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో రక్తదాన శిబిరం.

**రెడ్‌క్రాస్ సంస్థ సహకారంతో 101 యూనిట్ల రక్తం సేకరణ**

**స్వయంగా రక్తదానం చేసిన పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత**




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్27(లోకల్ గైడ్ న్యూస్) :** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో, రెడ్‌క్రాస్ సంస్థ సహకారంతో భీమారం శుభం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన రక్తదాన శిభిరంలో 101 యూనిట్ల రక్తాన్ని సేకరించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఐపీఎస్ స్వయంగా రక్తదానం చేసి, ఇతరులకు ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, రక్తదానం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో విలువైన ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి సామాజిక బాధ్యతను చాటుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, అదనపు డీసీపీలు సురేష్, వి. శ్రీనివాస్, ఏసీపీలు మధుసూదన్, నరసింహారావు, సత్యనారాయణ, ఏఆర్ ఏసీపీలు నాగయ్య, అనంతయ్య, సురేంద్ర, సీఐలు, ఎస్ఐలు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది తో పాటు, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి.శ్రీనివాస్ రావు, రెడ్ క్రాస్ జిల్లా పాలక మండలి సభ్యులు కె.రాకేష్ రావు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సాత్నాల ప్రాజెక్ట్ నుంచి సాగునీరు విడుదల చేసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్




**అదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 26 :** ఆదిలాబాద్, మంగళవారం: సాత్నాల ప్రాజెక్ట్ కాలువల ద్వారా పంటల సాగు కోసం ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. సాత్నాల ప్రాజెక్ట్ పరిధిలోని సుమారు 28 వేల నుంచి 30 వేల ఎకరాల ఆయకట్టు పంటలకు సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ ప్రాజెక్టులో నీటి నిల్వలు ఉండటం రైతులకు ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు. మొత్తం 35 రోజుల ప్రణాళికతో మూడు విడతలుగా సాగునీటిని విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. రాబోయే వేసవిలో ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రాజెక్టులో కొంత నీటిని నిల్వ ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు సాగునీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని, ప్రతి ఎకరాకు సాధ్యమైనంత మేర నీరు అందేలా సహకరించాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ కోరారు. రైతుల పంటలకు సాగునీరు అందించడంతో పాటు ప్రజల తాగునీటి అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకుని నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు సుభాష్ రమేష్. శ్యామ్. దారట్ల జీవన్ రోహిదాస్. దినేష్ . లక్ష్మీబాయి. అశోక్ రెడ్డి శైలందర్ తదితరులు ఉన్నారు

## పట్టభద్రుల ఓటరు నమోదును వేగవంతం చేయాలి

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి**



**నిజాంపేట్, అక్టోబర్ 27 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** శేరిలింగంపల్లి నియోజకవర్గానికి సంబంధించి పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంపై బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత నాయకులతో నిజాంపేట్‌లోని కోలన్ రాఘవ రెడ్డి గార్డెన్స్‌లో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై నాయకులతో చర్చించారు. అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. గత పట్టభద్రుల ఓటర్ల జాబితా ఆధారంగా పూర్తి వివరాలను సేకరించి, అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియకు నవంబర్ 6 చివరి తేదీ కావడంతో కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని నాయకులకు సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలు బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో కృషి చేసి బీఆర్ఎస్ అభ్యర్థికి మంచి మెజారిటీ సాధించేలా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, మహిళా నాయకురాళ్లు, మాజీ కార్పొరేటర్ రంగారావు, ప్రజాప్రతినిధులు, శ్రీవాస్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, కార్యకర్తలు, సంబంధిత నాయకులు పాల్గొన్నారు.

## వన్యప్రాణుల వేటకు విద్యుత్ ఉచ్చులు!

**పామాయిల్ తోటలో అక్రమ విద్యుత్ తీగలు..**

**నలుగురిపై అటవీశాఖ కేసు**




**కారేపల్లి, (లోకల్ గైడ్ న్యూస్):** వన్యప్రాణులను వేటాడేందుకు పామాయిల్ తోటలో అక్రమంగా విద్యుత్ ఉచ్చులు ఏర్పాటు చేసిన నలుగురిపై అటవీశాఖ అధికారులు కేసు నమోదు చేశారు. మంగళవారం ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. మాదారం పరిసర గ్రామాలకు చెందిన పబ్బుల రాములు, భూక్యా రఘు, రెడ్డిబోయిన వెంకన్న, ఎల్లిబోయిన నాగేశ్వరరావు అప్పాయిగూడెం సమీపంలోని పాలిక కోటయ్యకు చెందిన పామాయిల్ తోటలో వన్యప్రాణుల వేట కోసం విద్యుత్ తీగలు అమర్చినట్లు అధికారులు గుర్తించారు. విద్యుత్ సరఫరా పదేపదే నిలిచిపోతుండటంతో విద్యుత్ శాఖ సిబ్బంది సహకారంతో అటవీ అధికారులు తనిఖీలు నిర్వహించి అక్రమ ఉచ్చులను గుర్తించారు. విచారణ అనంతరం నలుగురిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు ఎఫ్‌ఆర్‌ఓ ఆర్. శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ ఏ. రవికుమార్, ఎఫ్‌బీఓ బి. రవి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సాగునీరు, మద్దతు ధర విషయంలో రాజీ పడేదే లేదు

**సీఎం రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి గార్లను ఒప్పించి పది రోజులు ఎస్సారెస్పీ నీరు ఇప్పించి పంటలు కాపాడాను**

**దళారుల పట్ల రైతులు జాగ్రత్తవహించాలి**

**రైతులకు అండగా మీ విజ్జన్న**

**రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**




**పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 27 (లోకల్ గైడ్ ) :** పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల, తుర్కలమద్దికుంట గ్రామాల్లో పీ ఏ సి స్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ వర్షాకాలం పంటల విషయంలో వర్షాకాలం పంటల విషయంలో సింగిల్ విండో ఐకేపీ కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వడ్లను దళారులు కొని మళ్లీ అదే దళారులు వడ్ల ధర రేటు తగ్గించే ప్రయత్నం చేసి రైతులను ఇబ్బంది పెడుతున్నారనే విషయంతోనే స్పందించి పెద్దపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాలలోని కొనుగోలు కేంద్రాలను త్వరగా మన నియోజకవర్గంలోని కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామన్నారు. రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా ఉండేందుకు ఐకెపి, సింగిల్ విండో సొసైటీల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామన్నారు. రైతుకు బయట అధిక ధర వస్తే అక్కడ కూడా అమ్ముకోవచ్చని అదేవిధంగా కొనుగోలు కేంద్రాలలో కూడా అమ్ముకోవచ్చని ఇది రైతు ఇష్టమని ప్రభుత్వ విజయరమణ రావు అన్నారు. కొనుగోలు కేంద్రాలలో వడ్లు అమ్ముకున్న రైతుకు క్వింటాలకు 2,462 రూపాయల మద్దతు ధరతో వడ్లు అమ్ముకున్న 48 గంటల్లోనే రైతు ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ అందిస్తుందని అన్నారు. బోనస్ తో కలుపుకొని రైతుకు క్వింటాలుకు రూ. 2962 మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గ రైతుల గుంట కూడా పంట పొలం ఎండ కుండ సీఎం రేవంత్ రెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో పంటలకు నీరు అందించాను అన్నారు. తూకం విషయంలో కొనుగోలు కేంద్రాలలో ఉన్న ఇన్చార్జులు రైతులను ఇబ్బంది పెడితే తొలగించడం జరుగుతుంది అన్నారు. తుఫాను ప్రభావం ఉందని రైతులు పంటలు కోసిన తర్వాత పంటలు తడవకుండా పాలిథిన్ కవర్లు కప్పుకోవాలని సూచించారు. సూపర్ ఎల్ నీఓ ప్రభావం ఉన్న కారణంగా రైతులు వరికి బదులు ఆరుతడి పంటలు వేసుకోవాలని, వ్యవసాయ బావిలో నీరు ఉంటే ఒక ఎకరంకు వరి పారే నీటిని రెండున్నర ఎకరాల మొక్కకు ఉపయోగించుకోవచ్చని, రైతులు ఎలాంటి పంట నష్టపోకుండా వేసవికాలంలో ఆరుతడి పంటలు వేసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి, సింగిల్ విండో చేర్మెన్ మరియు డీసీ ఓ సింగల్ విండో సి ఓ లు పెద్దపల్లి, మండల పార్టీ అధ్యక్షులు సర్పంచ్లు, ఉపసర్పంచ్లు ప్రజాప్రతినిధులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా పోలీస్ సిబ్బందిలో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ప్రత్యేక శిక్షణ .

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ .






నల్లగొండ జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లలో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, స్వీయ అవగాహన, సమర్థవంతమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించేందుకు ఉమీద్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో టి జి పి ఏ ఆధ్వర్యంలో రెండు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, పోలీస్ శాఖకు ప్రజలే ప్రధానమని, సమస్యలతో పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రతి బాధితుడికి భరోసా కల్పించడం పోలీసుల బాధ్యత అని పేర్కొన్నారు.ముఖ్యంగా మహిళలు, బాలికలు, కుటుంబ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులు పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు వారి సమస్యలను ఓపికగా వినాలని, వారితో గౌరవప్రదంగా, సానుభూతితో వ్యవహరించాలని సూచించారు. బాధితులు తమ సమస్యలను ఎలాంటి భయం, సంకోచం లేకుండా తెలియజేసేలా పోలీస్ స్టేషన్లలో నమ్మకమైన వాతావరణాన్ని కల్పించాలని అన్నారు.మహిళా పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో ఆత్మవిశ్వాసంతో వ్యవహరించడంతో పాటు, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని, క్లిష్ట పరిస్థితుల్లో సంయమనంతో నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.సమర్థవంతమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలు, భావోద్వేగ నియంత్రణ, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం పోలీస్ విధుల్లో ఎంతో కీలకమని తెలిపారు. ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను విధి నిర్వహణలో ఆచరణలో పెట్టి, బాధితులకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. మహిళా పోలీస్ సిబ్బంది కేవలం చట్టాన్ని అమలు చేసే సిబ్బందిగానే కాకుండా, ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచే నాయకులుగా, బాధితుల్లో ధైర్యాన్ని నింపే వ్యక్తులుగా ఎదగాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆకాంక్షించారు. ముఖ్యంగా మహిళలకు సంబంధించిన ఫిర్యాదుల విషయంలో సున్నితత్వంతో స్పందిస్తూ, వారి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను మహిళా పోలీస్ సిబ్బంది తమ విధి నిర్వహణకే పరిమితం చేయకుండా, తమ తమ పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న ఇతర సిబ్బందికి కూడా అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ సూచించారు. శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాలు బాధితులతో సానుభూతితో వ్యవహరించే విధానాలను సహచర సిబ్బందితో పంచుకోవాలని, తద్వారా పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రతి బాధితుడికి మెరుగైన సేవలు అందిస్తూ, పోలీస్ శాఖపై ప్రజల్లో మరింత నమ్మకం పెంపొందించేలా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, టీ జీ పి ఏ డిఎస్పీ శ్రీనివాస రావు, ఉమీద్ ఎన్.జి.ఓ సభ్యులు రహమ్మత్ ఉన్నిసా, నందిని, కౌశికి శర్మ, హనిత, ఉమెన్ పోలీస్ స్టేషన్ సీఐ మంజుల,ఏ.ఎచ్.టి.యు ఎస్.ఐ అంజలి, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంను కరువు జిల్లాగా ప్రకటించాలి!

**ఏఐకేఎంఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి జేవీ చలపతిరావు డిమాండ్**

**కలెక్టరేట్ ఎదుట ధర్నా.. కారేపల్లి మండల కార్యదర్శి వై. ప్రకాష్ ఆధ్వర్యంలో భారీగా పాల్గొన్న కార్యకర్తలు**





**ఖమ్మం, అక్టోబర్ 27 (లోకల్ గైడ్ న్యూస్):** ఖమ్మం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతులు, వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని ఏఐకేఎంఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి జేవీ చలపతిరావు డిమాండ్ చేశారు. మంగళవారం సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థితులతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వ్యవసాయానికి 16 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని, పాత రుణాలు రద్దు చేసి కొత్త రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. చెరువులు, కుంటలను సాగునీటితో నింపాలని, సీతారామ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు రూ.50 వేల కోట్ల కరువు సహాయ ప్యాకేజీ ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నాలో ఏఐకేఎంఎస్ కారేపల్లి మండల కార్యదర్శి వై. ప్రకాష్ ఆధ్వర్యంలో కారేపల్లి మండలం నుంచి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ సైకిల్ ర్యాలీ

**పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవం లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేతా**




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్27(లోకల్ గైడ్ న్యూస్) :**మంగళవారం రోజున నిర్వహించిన సైకిల్ ర్యాలీ ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు, విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకునే సందేశాన్ని చాటింది. హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్పాయ్, ఎన్ పి డిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, ట్రై సిటీ లోని వివిధ సైక్లిస్ట్ బృందాల సభ్యులు ఉత్సాహంగా పాల్గొని పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, ప్రజల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, వారి సేవలను ఎప్పటికీ మరువకూడదని పేర్కొన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహించిన ఈ సైకిల్ ర్యాలీ వారికి అంకితమైన ఘనమైన నివాళి అని తెలిపారు.సైక్లింగ్ వంటి శారీరక వ్యాయామాలు ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో వ్యాయామానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులు సైతం ఉత్సాహంగా పాల్గొనడం సంతోషకరమని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. ముఖ్యంగా, 89 సంవత్సరాల వయస్సులోనూ సైకిల్ ర్యాలీలో పాల్గొన్న మామిడి నర్సయ్యను ప్రత్యేకంగా అభినందించారు. ఆయన ఉత్సాహం అందరికీ స్ఫూర్తిదాయకమని, వయస్సు అనేది వ్యాయామానికి అడ్డంకి కాదని ఈ ర్యాలీ నిరూపించిందని తెలిపారు. వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సైకిల్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించిన ఏఆర్ అదనపు డీసీపీలు వి.శ్రీనివాస్, సురేష్, ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ లను పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో, సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, హనుమకొండ ఏసీపీ నర్సింహారావు, సీఐలు, ఎస్ఐలు, ఏఆర్ సిబ్బంది, నగరంలోని వివిధ సైక్లిస్ట్ బృందాల సభ్యులు సుమారు 200 మంది పాల్గొన్నారు.

## నాగసన్‌పల్లి నర్సింహారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్




**లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగసన్‌పల్లి నర్సింహారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయనకు పలువురు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వికారాబాద్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మెతుకు ఆనంద్ గారితో కలిసి నాయకులు నర్సింహారెడ్డికి కేక్ తినిపించి, జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, కరీంపూర్ సర్పంచ్ సదత్ పటేల్, బీఆర్ఎస్ యూత్ మాజీ అధ్యక్షులు కొండల్ రెడ్డి, యువ నాయకులు అరుణ్, అశ్విన్ రెడ్డి,రాజు, బర్వాద్ ఉప సర్పంచ్ శివ కుమార్, నాయకులు మైనోద్దీన్, నర్సింలుతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు విశేషంగా పాల్గొన్నారు.

## దీపావళి టపాసుల విక్రయానికి లైసెన్స్ తప్పనిసరి

**నవంబర్ 7లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి**



**సైబరాబాద్, అక్టోబర్ 27 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) :** దీపావళి పండుగ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో తాత్కాలికంగా బాణసంచా (ఫైర్ క్రాకర్స్) విక్రయించేందుకు, నిల్వ చేసేందుకు ఆసక్తి ఉన్న వ్యాపారులు తప్పనిసరిగా లైసెన్స్ పొందాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్స్‌ప్లోసివ్స్ యాక్ట్, 1884, ఎక్స్‌ప్లోసివ్స్ రూల్స్, 1983 (2008 సవరణలతో) ప్రకారం సంబంధిత జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) నుంచి లైసెన్స్ పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం జరిమానాలు, శిక్షలు, ఇతర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లైసెన్స్ కోసం దరఖాస్తులను ఆన్‌లైన్‌లో మాత్రమే సమర్పించాలని సూచించారు. ఇందుకోసంcybpms.telangana.gov.inలేదా www.cyberabadpolice.gov.in వెబ్‌సైట్లను సందర్శించి 2026 నవంబర్ 7వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గడువు ముగిసిన తర్వాత సమర్పించే దరఖాస్తులను ఎట్టి పరిస్థితులలోను స్వీకరించబోమని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక

## ప్రస్తుత యాసంగి సీజన్లో ఎలిమినో తీవ్ర కరువు ప్రభావం

**పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 27 (లోకల్ గైడ్) :** తెలంగాణ ప్రభుత్వము వ్యవసాయ శాఖ పెద్దపల్లి జిల్లాప్రస్తుత యాసంగి 2026-27 లో ఎలినినో తీవ్ర కరువు నేపథ్యంలో రైతులకు వ్యవసాయ శాఖ సూచనలు.ప్రస్తుత యాసంగి సీజన్లో ఎలిమినో తీవ్ర కరువు ప్రభావం దృష్ట్యా పెద్దపెల్లి జిల్లాలోని రైతు సోదరులు ఈ యాసంగి సీజన్లో వరి సాగు చేయవద్దు ఎందుకంటే 1) ప్రస్తుత సీజన్ లో ఎలినినో తీవ్ర కరువు ప్రభావం దృష్ట్యా ఎక్కువ ఉష్ణోగ్రతలు, వడగాల్పులు ఉంటాయి 2) ఏలినోవో పరిస్థితుల ప్రభావంతో మామూలు సీజన్లో కంటే ఇప్పుడు సాగు చేసి పంటలకు మూడు రెట్లు నీటి వినియోగం అధికంగా అవుతుంది తద్వారా భూగర్భ జలాలు తొరగా క్రిందికి ఇంకిపోతాయి 3) ఏలినినో తీవ్ర కరువు వలన వర్షాలు లేక రిజర్వాయర్ లో నీరు లేనందున పంటలకు ఈ సీజన్లో కాలువ ద్వారా నీటి సరఫరా ఉండదు వర్షాలు లేనందున జలవిద్యుత్ శక్తి ఉత్పత్తి లేక దానికి తోడు విధ్యుత్ వినియోగం చాలా ఎక్కువ అవడం, ఆ ఉన్న కొద్దిపాటి బోర్లలోని నీటితో పంటలు సాగు చేయాలంటే విద్యుత్ శక్తి అంతరాయం మోటార్స్ / పంపు సెట్లు పనిచేయవు 4) వరి పంట విషయానికి వస్తే ఏదో ఉన్న నీటితో ఇప్పుడు నాట్లు వేసిన, చిరు పొట్ట దశ నుండి నీటి అవసరం అధికంగా అవుతుంది తద్వారా నీరు లేక పంట ఎండిపోయి పూర్తి పంట నష్టం జరుగుతుంది.ప్రస్తుత పరిస్థితు పరిస్థితులలో ఎట్టి పరిస్థితి లో వరి సాగు చేయవద్దు తప్పనిసరిగా స్వల్పకాలిక ఆరుతడి పంటల సాగే శ్రీరామరక్షని మరువకండి.ఒకవేళ ఆరుతడి పంటల సాగు వీలుకానప్పుడు భూమిని పడవా ఉంచుకున్న పరవాలేదు కానీ ఎట్టి పరిస్థితుల్లో వరి పంట వేసి అది చేతికిఅందక, కోరిక కష్టాలు నష్టాలు తెచ్చుకోవద్దని అందరు రైతు సోదరులకు విజ్ఞప్తి

## క్యాన్సర్ చికిత్సలో యశోద హాస్పిటల్స్ కీలక ముందడుగు

### హైటెక్ సిటీలో అత్యాధునిక ఎన్జీఎస్ సాంకేతికత ప్రారంభం




**ఖమ్మం : లోకల్ గైడ్:** క్యాన్సర్ను ముందస్తుగా , కచ్చితంగా గుర్తించి రోగులకు మెరుగైన చికిత్స అందించేందుకు హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్లో అత్యాధునిక నెక్స్ట్ జనరేషన్ సీక్వెన్సింగ్ (ఎన్జీఎస్) సదుపాయాన్ని ప్రారంభించినట్లు మెడికల్ ఆంకాలజిస్ట్ యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ డాక్టర్ లక్ష్మారెడ్డి మేకల తెలిపారు . ఖమ్మం యశోద మెడికల్ సెంటర్లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ సంప్రదాయ చికిత్సలకు భిన్నంగా రోగి జన్యు మార్పులను గుర్తించి , వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా చికిత్స అందించేందుకు ఈ సాంకేతికత దోహదపడుతుందన్నారు ఊపిరితిత్తులు , రొమ్ము, జీర్ణాశయ సంబంధిత క్యాన్సర్లతో పాటు ఇతర క్యాన్సర్ల చికిత్సలోనూ ఎన్జీఎస్ పరీక్షలు కీలకంగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు . ఆసుపత్రిలోనే ఈ పరీక్షలు అందుబాటులో ఉండటంతో వేగంగా , కచ్చితంగా ఫలితాలు తెలుసుకొని తగిన చికిత్సను ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుందన్నారు . లక్ష్యిత చికిత్సలు , ఇమ్యూనోథెరపీ వంటి ఆధునిక విధానాలు క్యాన్సర్ రోగుల జీవనకాలం , జీవన నాణ్యతను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు . రోబోటిక్ ఆంకోసర్జరీ , అధునాతన రేడియేషన్ థెరపీతో పాటు సమగ్ర క్యాన్సర్ వైద్య సేవలను యశోద హాస్పిటల్స్ అందిస్తోందన్నారు . అత్యాధునిక సాంకేతికతతో రోగి కేంద్రిత వైద్య సేవలను మరింత విస్తరించడమే లక్ష్యమని అన్నారు . ఈ సమావేశంలో యశోద హాస్పిటల్ మేనేజర్లు బాలరాజు , శ్రీకాంత్ పాల్గొన్నారు .

## 18వ వార్డు భాగ్యనగర్ కాలనీలో మురికి కాలువల శుభ్రత

### కౌన్సిలర్ జమాల్పూర్ సంతోషి చందూలాల్, మున్సిపల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు





**లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** షాద్నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు భాగ్యనగర్ కాలనీలో పారిశుద్ధ్య మెరుగుదల కోసం మురికి కాలువల శుభ్రత పనులను మంగళవారం ముమ్మరంగా నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ జమాల్పూర్ సంతోషి చందూలాల్ ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ పారిశుద్ధ్య పనులను దగ్గరుండి చేయించారు. ?జేసీబీ యంత్రంతో పాటు మున్సిపల్ సిబ్బంది సహకారంతో కాలనీలోని కాలువల్లో సుదీర్ఘకాలంగా పేరుకుపోయిన పూడిక, మురుగును తొలగించి శుభ్రం చేశారు. కాలువల్లో మురుగు నిలిచిపోవడం వల్ల దుర్వాసన రావడం, దోమలు విజృంభించి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉండటంతో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు చేపట్టినట్లు కౌన్సిలర్ తెలిపారు. కాలనీవాసుల హర్షం: కాలనీలో మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించేందుకు చొరవ చూపిన 18వ వార్డు కౌన్సిలర్ జమాల్పూర్ సంతోషి చందూలాల్కు, క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేసిన మున్సిపల్ సిబ్బందికి కాలనీవాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా కాలనీలో పారిశుద్ధ్య నిర్వహణను నిరంతరం కొనసాగిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని వారు కోరారు.పరిశుభ్రమైన వాతావరణంతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమవుతుందని, పరిసరాల పరిశు భ్రతలో మున్సిపల్ సిబ్బందికి కాలనీవాసులు సైతం పూర్తి సహకారం అందించాలని ఈ సందర్భంగా స్థానికులు పిలుపునిచ్చారు.

## నవంబర్ 13 నుండి 16 వరకు అగ్రి షో జూలకంటి రంగారెడ్డి



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** రైతు సంఘం జాతీయ మహాసభల సందర్భంగా నల్గొండ పట్టణంలో అధునాతన యంత్రాల ఫెస్టిసైడ్స్ తదితర అంశాలపై రైతాంగానికి అవగాహన కల్పించడం కోసం నవంబర్ 13 నుండి 16 వరకు పెదగడియారం సెంటర్లో అగ్రిషో నిర్వహించడం జరుగుతుందని రైతు సంఘం జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే లు జూలకంటి రంగారెడ్డి, నంద్యాల నరసింహారెడ్డి లు పిలుపునిచ్చారు మంగళవారం పెద్ద గడియారం సెంటర్లోని పాత ఆర్ అండ్ బి ఐ బి కార్యాలయాల స్థలాల్లో నిర్వహిస్తున్న అగ్రి షో స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 15 నుండి 18 వరకు నల్గొండ పట్టణంలో అఖిలభారత రైతు సంఘం జాతీయ 36వ మహాసభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఆ మహాసభల సందర్భంగా 15న భారీ బహిరంగ సభ జరుగుతుందని అన్నారు . నవంబర్ 13 నుండి 16 వరకు పెద గడియార సెంటర్లోని ఐ బి, ఆర్ అండ్ బి కార్యాలయాల స్థలాలలో అధునాతన యంత్రాల వాడకం, ఎరువులు, విత్తనాలు పెస్టిసైడ్స్ అలీనోవా ప్రభావంతో వేయాల్సిన పంటలు తదితర అంశాలపై రైతాంగానికి అవగాహన కల్పించడం కోసం అగ్రి షో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అగ్రిషోలో నల్లగొండ జిల్లా రైతాంగం పెద్ద ఎత్తున పాల్గొని వ్యవసాయంలో వస్తున్న మార్పులను అవగాహన చేసుకుని వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోవాలని రైతు బాగున్నపుడే దేశం బాగుంటుందని అందుకో అనుగుణంగా మారుతున్న పరిస్థితులను అర్థం చేసుకోవాలని రైతాంగానికి సూచించారు. సుమారు 300 కంపెనీలు స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నాయని వేలాదిమంది రైతులు ఈ షో పాల్గొని తిలకించాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, వివిధ ప్రజా సంఘాల నాయకులు తుమ్మల వీరారెడ్డి కట్టా నరసింహ బండ శ్రీశైలం,పాలడుగు నాగార్జున, ఎండి సలీం ,దండెంపల్లి సత్తయ్య, నలపరాజు సైదులు గాదె నరసింహ వెంకట్ రెడ్డి రాజేందర్ రెడ్డి,సంతోష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మోదీ పై వ్యక్తిగత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు .

### పిల్లి రామరాజు యాదవ్



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** నల్గొండ పట్టణంలోని గడియారం సెంటర్ వద్ద బిజెపి జాతీయ పార్టీ పిలుపు మేరకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది . ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు మీడియా తో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే , ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై చేసిన వ్యాఖ్యల విషయంలో కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ వైఖరిని ప్రజలకు స్పష్టం చేయాలి అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని రాజకీయంగా విమర్శించాలనుకుంటే అభివృద్ధి, పాలన, ప్రజా సమస్యలపై విమర్శించాలి. కానీ వ్యక్తిగత వ్యాఖ్యలతో రాజకీయాలు చేయడం ప్రజాస్వామ్యానికి ఆరోగ్యకరమైన పద్ధతి కాదు అన్నారు . కాంగ్రెస్ పార్టీ నాయకులకు నేను సూటిగా అడుగుతున్నాను, ప్రధానమంత్రి పదవికి గౌరవం ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ నాయకుల బాధ్యత కాదా? దేశ ప్రజలు ఎన్నుకున్న నాయకుడిపై విమర్శలు చేసేటప్పుడు రాజకీయ మర్యాద పాటించాల్సిన అవసరం లేదా? ప్రజా సమస్యలపై చర్చించాల్సిన సమయంలో వ్యక్తిగత వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల ప్రజలకు ఏం ప్రయోజనం? కాంగ్రెస్ పార్టీ తన విమర్శలను అభివృద్ధి, ఉపాధి, రైతుల సమస్యలు, ప్రజా సంక్షేమం వంటి అంశాలపై కేంద్రీకరించలేదా దేశ రాజకీయాల్లో ఆరోగ్యకరమైన విమర్శలు అవసరం. కానీ విమర్శలకు, వ్యక్తిగత వ్యాఖ్యలకు మధ్య తేడా ఉండాలి. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ఎంత ముఖ్యమో, బాధ్యతాయుతంగా మాట్లాడటం కూడా అంతే ముఖ్యం.ప్రధానమంత్రి మోదీ విధానాలతో విభేదిస్తే వాటిపై ఆధారాలతో మాట్లాడండి. దేశానికి సంబంధించిన అంశాలపై చర్చించండి. ప్రజలకు మీ ప్రత్యామ్నాయ విధానాలను వివరించండి. అంతేకానీ వ్యక్తిగత వ్యాఖ్యలతో ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించవద్దు.కాంగ్రెస్ పార్టీకి నా సూటి ప్రశ్న: దేశానికి మీ అభివృద్ధి ప్రణాళిక ఏమిటి? ప్రజలకు మీ ప్రత్యామ్నాయ విధానాలు ఏమిటి ప్రజాస్వామ్యంలో అంతిమ నిర్ణేతలు ప్రజలే. నాయకులు ఏం మాట్లాడుతున్నారో, ప్రజా సమస్యలపై ఎలా స్పందిస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారు. రాజకీయ విమర్శలు విధానాలపై ఉండాలి... ప్రజాస్వామ్య గౌరవం కాపాడాలి. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పోతేపాక సాంబయ్య, 25వ డివిజన్ కార్పొరేటర్ వంగూరి రాఖి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రావెళ్ల కాశమ్మ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి యానాల కర్ణాకర్ రెడ్డి యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోడిగ భరత్ ఇంకా బిజెపి వన్ టౌన్ కన్వీనర్ పెరిక నరసింహ జి చెన్నారం ఉపసర్పంచి ఉప్పునూతల వెంకన్న నాయకులు ఊటుకూరి వెంకట్ రెడ్డి లకడాపురం వెంకన్న ఆకునూరి సత్యనారాయణ కుంభం వెంకట్ రెడ్డి కళ్యాణ్ ఉపేందర్ చింతపల్లి వెంకన్న పండగ లింగస్వామి జక్కుల శంకర్ దొండ ముఖేష్ ముత్యాల శంకర్ రెడ్డి బీపంగి చంటి ఆది శీను శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

## సీఐ మన్మథ కుమార్ కు ఘనంగా వీడ్కోలు



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ అక్టోబర్ 27 (లోకల్ గైడ్) :** చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ లో రెండు సంవత్సరాల పాటు టౌన్ ఇన్స్పెక్టర్ గా (ఎస్ హెచ్ ఓ) విధులు నిర్వహించిన మన్మథ కుమార్ రూరల్ ఇన్స్పెక్టర్ గా బదిలీ కావడంతో స్టేషన్ సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. విధుల నిర్వహణలో ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ నూతనంగా చేపట్టిన బాధ్యతల్లో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో టౌన్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందీప్ రెడ్డి, ఎస్ఐ లు, ఎఎస్ఐ లు కానిస్టేబుల్ లు , స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చింతగూడకు కొత్త బస్సు సర్వీసు ప్రారంభం: 5 ఏళ్ల కష్టాలకు తెర

### బస్సును ప్రారంభించిన సర్పంచ్ నరేష్ ,

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు





**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** ఫరూఖ్నగర్ గత ఐదేళ్లుగా ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఫరూఖ్నగర్ మండల పరిధిలోని చింతగూడ గ్రామ ప్రజల చిరకాల కోరిక నెరవేరింది. గ్రామానికి నూతన ఆర్టీసీ బస్సు సర్వీసును సర్పంచ్ నరేష్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్ శుక్రవారం ప్రారంభించారు.ఈ బస్సు సౌకర్యంతో చింతగూడతో పాటు మార్గమధ్యలోని గ్రామాల మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధుల ప్రయాణ ఇబ్బందులు తొలగిపోనున్నాయి. ప్రత్యేక చొరవ తీసుకుని బస్సు సర్వీసు మంజూరు చేయించిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు గ్రామస్తులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. బస్సు ప్రారంభోత్సవం సందర్భంగా వచ్చిన కాంగ్రెస్ నాయకులను, ప్రజాప్రతినిధులను గ్రామపంచాయతీ పాలకవర్గం శాలువాలతో ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శంకరయ్య, పలువురు సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటు చోరీని నిరసిస్తూ నవంబర్ 1న చలో ఢిల్లీ

### ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళన



**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 27:** ఓటు చోరీ ఆరోపణలపై నిరసనగా, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నవంబర్ 1న ఢిల్లీలోని రామ్లీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆందోళనలో పాల్గొనాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల వ్యవస్థలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న పోరాటంలో నాయకులు, కార్యకర్తలు భాగస్వాములు కావాలని కోరారు. ఓటు హక్కు పవిత్రతను కాపాడేందుకు, ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని బలోపేతం చేసేందుకు తమ నిరసనను ఢిల్లీ వేదికగా తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు. నవంబర్ 1న ఢిల్లీలో నిర్వహించే ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు సిద్ధమై, ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో పాల్గొనాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు.

## పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాల్లో అవగాహన కార్యక్రమాలు

### విద్యార్థులకు పోలీసుల విధులు, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలపై చైతన్యం








**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 26 :** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం, పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాల్లో భాగంగా ఆమనగల్లు పోలీస్స్టేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులు, పోలీసు సిబ్బందికి పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అక్టోబర్ 21 నుంచి 31 వరకు నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా సోమవారం చేపట్టిన ఈ కార్యక్రమాల ద్వారా పోలీసుల విధులు, బాధ్యతలతో పాటు సామాజిక సమస్యలపై చైతన్యం కల్పించారు.విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం ఆమనగల్లు జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల విద్యార్థుల కోసం స్థానిక పోలీస్స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసుల విధులు, బాధ్యతలు, ప్రజలకు అందించే సేవలు, చట్టాలపై అవగాహన కల్పించారు. పోలీసుల పనితీరును ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం కల్పిస్తూ పోలీసులకు, ప్రజలకు మధ్య సత్సంబంధాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీసు సిబ్బందికి వ్యాసరచన పోటీలు పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాల్లో భాగంగా ఆమనగల్లు పోలీస్స్టేషన్ సిబ్బందికి వ్యాసరచన పోటీ నిర్వహించారు. పోలీసు వ్యవస్థలో ప్రజల పాత్ర, పోలీసుల నుంచి ప్రజలు ఆశించే సేవలు, సామాజిక మాధ్యమాల సద్వినియోగం వంటి అంశాలపై అవగాహన పెంపొందించేలా పోటీ నిర్వహించారు. విద్యార్థుల్లో సామాజిక బాధ్యతపై చైతన్యం ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాల నివారణలో పౌరులు, పోలీసుల పాత్ర, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు సామాజిక మాధ్యమాల దుర్వినియోగాన్ని అరికట్టడం, వాటిని బాధ్యతాయుతంగా వినియోగించడం, తెలంగాణను మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో యువత పాత్ర వంటి అంశాలపై పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు, యువత, పోలీసు సిబ్బందిలో సామాజిక బాధ్యతను పెంపొందించడం, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించడం, పోలీసులకు ప్రజలకు మధ్య పరస్పర నమ్మకాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆమనగల్లు పోలీస్స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రజల సహకారంతో సురక్షిత సమాజ నిర్మాణానికి, నేరరహిత, మాదకద్రవ్య రహిత తెలంగాణ సాధనకు పోలీసులు కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం

### నేడు ఆమనగల్లు పోలీస్స్టేషన్లో నిర్వహణ

### యువత, స్వచ్ఛంద రక్తదాతలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి: ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు






**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 27 :** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమనగల్లు పోలీస్ శాఖ, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు సంయుక్త ఆధ్వర్యంలో నేడు బుధవారం ఉదయం 9 గంటలకు ఆమనగల్లు పోలీస్స్టేషన్ ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. ఈ మేరకు పోలీస్ ఇన్స్పెక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు, శిబిరం అధ్యక్షుడు జూలూరి రమేష్, లయన్స్ క్లబ్ ప్రజాసంబంధాల అధికారి పాషా తెలిపారు.

రక్తదానానికి యువత ముందుకు రావాలి

ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల్ మండలాలకు చెందిన యువతీ యువకులు, స్వచ్ఛంద రక్తదాతలు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. రక్తదానం ఎంతో విలువైన సేవ అని, ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని కోరారు. మిత్రులు, వివిధ సంఘాల సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములై శిబిరాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. నేడు జరిగే రక్తదాన శిబిరంలో కడ్తాల్ పోలీస్స్టేషన్ ఇన్స్పెక్టర్ సైదిరెడ్డి, తలకొండపల్లి పోలీస్స్టేషన్ ఇన్స్పెక్టర్ జానకిరామ్ రెడ్డి, ఆమనగల్లు ఇన్స్పెక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి నిర్వహించిన సమావేశంలో లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్లు ఎం. చంద్రశేఖర్, గంప శ్రీనివాస్, మాజీ జిల్లా చైర్మన్ నటరాజ్ యాదయ్య, శిబిరం అధ్యక్షుడు జూలూరి రమేష్, ప్రజాసంబంధాల అధికారి పాషా, సభ్యులు కొండల్ రెడ్డి, రాములు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు. రక్తదానం చేయండి.. ప్రాణాలను కాపాడండి! ప్రజలు, యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి నగదు రివార్డులు, ప్రశంసాపత్రాలు అందజేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

ఆత్మహత్యాయత్నం చేసిన వ్యక్తిని కాపాడిన డయల్ 100 సిబ్బందికి అభినందనలు

దొంగ వాహనాలు, నకిలీ నంబర్ ప్లేట్ల గుర్తింపులో ప్రతిభ కనబరిచిన ట్రాఫిక్ సిబ్బందికి ప్రోత్సాహకాలు



**అదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 27** : పోలీసు విధుల్లో ప్రతిభ కనబరుస్తూ, సమర్థవంతంగా విధులు నిర్వహించిన సిబ్బందిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ అభినందించి నగదు రివార్డులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. సోమవారం మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిని సమయస్ఫూర్తితో స్పందించి కాపాడిన డయల్ 100 కానిస్టేబుల్ కె. భుజంగరావు, హోంగార్డు పి. రమేష్‌లను జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయానికి ఆహ్వానించి ప్రత్యేకంగా అభినందించారు. విధి నిర్వహణలో చూపిన చొరవ, మానవతా దృక్పథాన్ని ప్రశంసిస్తూ నగదు రివార్డులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. అదేవిధంగా ట్రాఫిక్ విభాగంలో విధులు నిర్వహిస్తూ దొంగ వాహనాలను గుర్తించడంలో, నకిలీ నంబర్ ప్లేట్లతో వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన 7 గురు అధికారులను, సిబ్బందిని ఎస్పీ అభినందించి నగదు రివార్డులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. నగదు రివార్డులను అందుకున్న సిబ్బంది ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి వెంకటేశ్వర్లు, ఆర్ఎస్ఐ ఆర్ దేవేందర్, సిబ్బంది సిహెచ్ రమేష్, కే రమేష్, టి రామకృష్ణ, ఎన్ విద్యాసాగర్, జి సతీష్, ఏ రామకృష్ణ లను అభినందించి ప్రశంసా పత్రాలను అందజేసి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, విధి నిర్వహణలో అంకితభావం, సమయస్ఫూర్తి, బాధ్యతాయుతంగా పనిచేసే సిబ్బందిని ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని తెలిపారు. ప్రజల ప్రాణాలను కాపాడటంతో పాటు నేరాల నియంత్రణ, నేరస్తుల గుర్తింపు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ప్రతి ఒక్కరూ ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. ప్రజల రక్షణే లక్ష్యంగా, మరింత క్రమశిక్షణతో, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి వెంకటేశ్వర్లు, ఆర్ఎస్ఐ ఆర్ దేవేందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన గీత కార్మికులకు వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలి.

ఎంక్వైరీల పేరుతో కాలయాపన చేయవద్దు!

కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు డిమాండ్



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** అర్హులైన గీత కార్మికులకు వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని, ఎంక్వైరీల పేరుతో కాలయాపన చేస్తూ కార్మికులను ఇబ్బందులకు గురిచేయవద్దని కల్లుగీత కార్మిక సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షు ప్రధాన కార్యదర్శి కొండా వెంకన్న.చౌగాని సీతారాములు ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, వయస్సు పైబడిన కార్మికులకు పెన్షన్ ఎంతో ఆసరాగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.అర్హత కలిగినప్పటికీ కొంతమంది గీత కార్మికులకు పెన్షన్లు మంజూరు కాకపోవడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.అర్హులైన గీత కార్మికుల దరఖాస్తులను పరిశీలించే పేరుతో పదేపదే విచారణలు నిర్వహిస్తూ, పెన్షన్ల మంజూరులో జాప్యం చేయడం సరికాదన్నారు. అర్హతను నిర్ధారించే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, అర్హులైన ప్రతి గీత కార్మికుడికి పెన్షన్ మంజూరు చేయాలని కోరారు.ప్రభుత్వం, సంబంధిత అధికారులు ఈ సమస్యపై తక్షణమే స్పందించి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించి, అర్హులైన గీత కార్మికులకు న్యాయం చేయాలని చౌగాని సీతారాములు కొండా వెంకన్న డిమాండ్ చేశారు.

## ఎయిడ్స్ నియంత్రణలో నిర్దేశిత లక్ష్యాలు సాధించాలి: జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**అదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 27** : జాతీయ ఎయిడ్స్ నియంత్రణా మండలి ఆదేశాల మేరకు జిల్లాలో ఎయిడ్స్ నియంత్రణకు సంబంధించిన నిర్దేశిత లక్ష్యాలను వంద శాతం సాధించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణా విభాగ సిబ్బందితో మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎయిడ్స్ సురక్ష (మాస్) పనితీరు పై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఉన్న 'సాక్షం' స్థితి నుంచి పూర్తి స్థాయి 'సురక్షిత్' సాధించేలా పకడ్బందీ ప్రణాళికలు రూపొందించాలని జిల్లా వైద్యాధికారి, అదనపు వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లాలోని రక్త నిధి కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన, సురక్షితమైన రక్త సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సేకరించిన ప్రతి రక్త యూనిట్‌ను నిబంధనల ప్రకారం కచ్చితంగా పరీక్షించాలని, ఒకవేళ హెచ్ఐవీ లేదా సిఫిలిస్ లక్షణాలు ఉన్నట్లు తేలితే వెంటనే ఐసీటీసీ కేంద్రాల ద్వారా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలన్నారు. ఆ బాధితులకు రిమ్స్ ఆసుపత్రిలోని ఏఆర్టీ కేంద్రం ద్వారా ఉచితంగా మందులు అందేలా తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి ముందు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు కలెక్టర్ నగదు బహుమతులతో పాటూ ప్రశంస పత్రాలను అందజేశారు. అలాగే, హెచ్ఐవీ/ఎయిడ్స్ నియంత్రణలో విశేష ప్రతిభ కనబరిచి మంచి ఫలితాలు సాధించిన లింక్ వర్కర్లకు ప్రోగ్రామ్ సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యధికారి డాక్టర్ సాధన, అదనపు వైద్యాధికారి మనోహర్, వైద్యులు ఈశ్వర్, ప్రోగ్రామ్ మేనేజర్ నాగరాజు, జిల్లా ఎయిడ్స్ నివారణ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఏఆర్టీ, సహాయోగి సిబ్బంది, రక్త నిధి సిబ్బంది, విద్యార్థులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి చుక్కా విలువైనదే.. నీటి వృథాను అరికడదాం

నీటి సంరక్షణే భవిష్యత్ తరాలకు భరోసా..మిరియాల ప్రీతమ్




**సైబరాబాద్, అక్టోబర్ 27 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు నీటి విలువను గుర్తించి, ప్రతి చుక్క నీటిని పొదుపుగా వినియోగించాలని కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మిరియాల ప్రీతమ్ పిలుపునిచ్చారు. పెరుగుతున్న నీటి అవసరాలు, భవిష్యత్‌లో ఎదురయ్యే నీటి సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణను తమ బాధ్యతగా భావించాలని సూచించారు. ఇళ్లలో నీటిని వృథా కాకుండా అవసరమైన మేరకే వినియోగించాలని ఆయన కోరారు. ఇంటికి వచ్చే అతిథులకు కూడా అవసరమైనంత నీటినే అందించాలని, ముందుగా సగం గ్లాసు నీటిని ఇచ్చి అవసరమైతే మరింత అందించడం ద్వారా నీటి వృథాను తగ్గించవచ్చన్నారు. షవర్‌కు బదులుగా బకెట్‌తో స్నానం చేయడం ద్వారా గణనీయంగా నీటిని పొదుపు చేయవచ్చని తెలిపారు. అలాగే ఇళ్లలో వృథాగా వెళ్లే నీటిని ఇతర అవసరాలకు పునర్వినియోగించుకోవాలని సూచించారు. షేవింగ్, బ్రషింగ్ చేసే సమయంలో కుళాయిని నిరంతరం తెరిచి ఉంచకుండా అవసరమైనప్పుడు మాత్రమే నీటిని వినియోగించాలని అన్నారు. చిన్నచిన్న జాగ్రత్తలు పాటిస్తే రోజువారీగా పెద్ద మొత్తంలో నీటిని ఆదా చేయవచ్చన్నారు. నీటి సంరక్షణపై ప్రజలలో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని మిరియాల ప్రీతమ్ అన్నారు. ప్రతి కుటుంబం నీటి పొదుపును ఒక అలవాటుగా మార్చుకోవాలని, నీటి వనరులను కాపాడటం ద్వారా భవిష్యత్ తరాలకు భద్రమైన జీవనాన్ని అందించవచ్చన్నారు. "ప్రతి చుక్కా విలువైనదే.. నీటి సంరక్షణే భవిష్యత్తుకు పునాది" అని మిరియాల ప్రీతమ్ పేర్కొన్నారు.

# విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం.

ఉత్సాహంగా పాల్గొని వీక్షించిన పట్టణ పాఠశాలల విద్యార్థులు.

పోలీసు విధులు, పోలీస్ స్టేషన్ నిర్వహణ, పని తీరుపై అవగాహన.

జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో పాల్గొని వీక్షించిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు. స్వయంగా విద్యార్థులకు వేలిముద్రలు, కమ్యూనికేషన్ వ్యవస్థ పనితీరుపై వివరణ

అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరికి తెలియజేయాలి.

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.





**అదిలాబాదు లోకల్ గైడ్ అక్టోబర్ 27 :** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజాహిత కార్యక్రమాలలో భాగంగా ఈరోజు పాఠశాల కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు పోలీసులు అత్యవసర సమయంలో ఉపయోగించే పనిముట్లపై, పోలీస్ స్టేషన్ నిర్వాహణపై ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ కార్యాలయాల్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదిలాబాద్ పట్టణంలోని పలు ప్రైవేటు ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులను పాల్గొని పోలీసు చేసే విధులపై, పోలీసుల వినియోగించే పనిముట్లపై, సాంకేతిక పరిజ్ఞానంపై, అదేవిధంగా దొంగలను పట్టుకునేందుకు అనువుగా ఉండే వేలిముద్రలను కనుగొనే విధానాలపై విద్యార్థులకు సవివరంగా జిల్లా ఎస్పీ వివరించడం జరిగింది. పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఎందుకు ఈ దినోత్సవాన్ని చేసుకోవాలి అనే విషయాలపై విద్యార్థులకు వివరించారు. పోలీసులంటే భయం కాకుండా గౌరవంతో వ్యవహరించాలని సూచించారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా ఆపద సమయంలోనైనా పోలీసులను సంప్రదించి పోలీసు సహాయాన్ని పొందాలని తెలిపారు. పోలీసు వ్యవస్థ ప్రజల రక్షణకై భద్రతకై 24 గంటల సేవలందిస్తు ఉంటుందని తెలిపారు. జిల్లా ఎస్పీ స్వయంగా విద్యార్థులకు వేలిముద్రంలో కనుక్కునే విధానం, పోలీసు వ్యవస్థలో కమ్యూనికేషన్ వ్యవస్థ పై విద్యార్థినులకు వివరించారు. పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ, వారు చేసిన త్యాగాలను గుర్తు చేస్తూ, వారం రోజులు పాటుగా చేసే ఈ ప్రజాహిత కార్యక్రమాలలో ప్రజలు విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత ఆదిలాబాద్ జిల్లా ప్రశాంత వాతావరణంలో కొనసాగడానికి ఒకప్పటి పోలీసు అమరవీరులు చేసిన ప్రాణ త్యాగాల ఫలితమేనని గుర్తు చేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ కార్యాలయాలలో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని పోలీస్ స్టేషన్ నిర్వహణపై పోలీసుల విధులపై చక్కటి అంశాలను నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్, ఎస్ఐలు అశోక్, నాగనాథ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చట్టం తెలుసుకుంటేనే బాల్యం సురక్షితం అదనపు జూనియర్ సివిల్ జడ్జి కే.అవినాష్

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు



**నారాయణపేట అక్టోబర్ 27:** విద్యార్థులు చట్టం తెలుసుకుంటేనే బాల్యం సురక్షితంగా ఉంటుందని నారాయణపేట అదనపు జడ్జి కే.అవినాష్ అన్నారు.మంగళవారం నారాయణపేటలో "సురక్షిత్ బచ్‌పన్ అభియాన్" రెండవ రోజు లో భాగంగా "కానూన్ జానో, బచ్‌పన్ బచావో" పై డి ఎల్ ఎస్ ఏ ఆధ్వ ర్యంలో అవగాహన కల్పించారు. అంశంపై స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు జూని యర్ సివిల్ జడ్జి కే. అవినాష్ హాజరయ్యా రు.ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ "చట్టాన్ని తెలుసుకోండి, బాల్యాన్ని రక్షించండి", బాల్యం అనేది అమాయకత్వం, నవ్వు, ఆటలు, అభ్యాసానికి సమయం. అయినప్పటికీ, మనం మన తరగతి గదు లలో హాయిగా కూర్చుని ఉండగా, మన దేశవ్యాప్తం గా లక్షలాది మంది పిల్లలు చీకటి కర్మాగారాలలో, ఇటుక బట్టీలలో, గృహ బానిసత్వంలో చిక్కుకుపో యారనీ ఆవేదన వ్యక్తం చేశారు. వారి పుస్తకాల స్థానంలో బరువైన పని ముట్లు వచ్చాయి,అకాల ప్రసవ భారం వారి కలలను చిదిమేసింది అన్నారు. బాలలకు సంబంధించిన చట్టాలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, చట్టం తెలిస్తేనే తమను తాము కాపాడుకోగలరని విద్యా ర్థినులకు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామా జి మాట్లాడుతు చట్టంపై అవగాహన ఉన్నప్పుడే సత్వర న్యాయం జరుగుతుందని అన్నారు.చైల్డ్ డిపార్ట్మెంట్ సిబ్బంది మాట్లాడుతూ ముఖ్యంగా బాల్య వివాహాల నిషేధ చట్టం – 2006, బాల కార్మిక నిషేధ చట్టం – 1986, బాలల హక్కుల పరిరక్షణ చట్టం, జువైనల్ జస్టిస్ చట్టం గురించి వివరించారు. 18 ఏళ్ల లోపు వివా హం చేయడం నేరమని, 14 ఏళ్ల లోపు పిల్లలతో పని చేయించడం శిక్షార్హ మని తెలిపారు.ఏదైనా అన్యాయం జరిగితే భయపడకుండా 1098 – చైల్డ్ లైన్, 100 – పోలీస్, 15100 – డి ఎల్ ఎస్ ఏ టోల్ ఫ్రీ నంబర్లకు కాల్ చేయాలని సూచించారు. అత్యవసర సేవలకు దయ ల్ చేయడం ద్వారా బాల కార్మికత, అక్రమ రవాణా లేదా దుర్వినియోగం గురిం చి తక్షణమే నివేదించవ చ్చునని తెలిపారు.లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మిపతి గౌడ్ మాట్లాడు తూ డి ఎల్ ఎస్ ఏ సేవల గురించి వివరిస్తూ ఉచిత న్యాయ సహాయం, బాలి కలకు ప్రత్యేక రక్షణ, ఉచిత న్యాయవాది, పరిహారం, కౌన్సెలింగ్ వంటి సేవల గురించి వివరించారు.

అనంతరం స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ ,కరాటే పోటీల లో బంగారు పతకాలు సాధించిన ఎం అశ్విని,బి రక్షిత బాలికల పాఠశాల విద్యార్థినులను ప్రిన్సిపాల్ హమీని, జి. యాదమ్మ జడ్జి కి పరిచయం చేయగా, గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థి నుల మెడలో స్వయంగా బంగారు పతకాలు వేసి అభినందించారు.ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ, "ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఆటపాటల్లో కూడా ముందుండాలని, క్రీడలు శారీరక, మానసిక వికాసాని కి ఎంతో తోడ్పడతాయని, ఇలాంటి విజయాలు ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తాయని" పేర్కొన్నారు. మీరు తెలుసుకున్న చట్టా లను ఇంటికి వెళ్లి మీ తల్లి దండ్రులకు, తోటి స్నేహి తులకు తప్పక వివరించా లని సూచించారు.బాల్య వివాహం జరుగుతున్నట్టు తెలిసినా, బాల కార్మికులు కనిపించినా వెంటనే తెలియజేయండి" అని సూచించారు.విద్యార్థినులు "చట్టం తెలుసుకుంటాం – బాల్యాన్ని కాపాడుకుం టాం" అని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ బాలాజీ, చైల్డ్ డిపార్ట్మెం ట్ కరిష్మా, నర్సిములు, భరోసా సెంటర్ ప్రమీల, పాఠశాల ప్రధానోపా ధ్యా యులు,ఉపాధ్యాయులు, ప్యానల్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా కార్డెన్ సెర్చ్

బీసీ కాలనీలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ 41 వాహనాలు సీజ్

డీఎస్పీ నల్లపు లింగయ్య



**నారాయణపేట అక్టోబర్ 27:** నేరాల నియంత్రణ,శాంతి భద్రతల పరిరక్షణ కోసం మే కార్డన్ సర్చ్ నిర్వహించామని నారాయణపేట డీఎస్పీ ఎన్. లింగయ్య తెలిపారు. జిల్లా ఎస్పీ డాక్టర్ జి. వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని బీసీ కాలనీలో మంగళవా రం తెల్లవారుజామున ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు డీఎస్పీ నల్లపు లింగయ్య ఆధ్వ ర్యంలో కమ్యూనిటీ కాంటా క్ట్ ప్రోగ్రాం (కార్డన్ అండ్ సెర్చ్) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 50 మంది పోలీసు సిబ్బంది పాల్గొని కాలనీలోని 180 ఇళ్లను తనిఖీ చేశారు. సరైన వాహన పత్రాలు లేని 41 వాహనాలను గుర్తించి సీజ్ చేసినట్లు డీఎస్పీ నల్లపు లింగయ్య తెలిపారు. వీటి లో 39 ద్విచక్ర వాహనాలు, మూడు ఆటోలు ఉన్నాయ ని వెల్లడించారు.ఈ సంద ర్భంగా కాలనీ ప్రజలతో పోలీసులు సమావేశమై నేరాల నియంత్రణ, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణపై అవగాహన కల్పించారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదా ర్థాలకు యువత దూరంగా ఉండాలని, ఎవరైనా మాద కద్రవ్యాల విక్రయాలు లేదా వినియోగానికి పాల్పడుతు న్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. అసాంఘిక కార్యక లాపాలకు పాల్పడే వ్యక్తులపై పోలీసులకు సమాచారం అందించి నేరాల నియంత్రణలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు.ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిం చాలని, వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. కాలనీలో దొంగతనాలు, ఇతర నేరాలను అరిక ట్టేందుకు ప్రజలు స్వచ్ఛం దంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమె రాల ఏర్పాటు ద్వారా నేరాల నియంత్రణతో పాటు నేరాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించడం సులభమవుతుందని వివరించారు.అలాగే సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులు పంపే లింకులను క్లిక్ చేయవద్దని, ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యా దు చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా డీఎస్పీ నల్లపు లింగయ్య మాట్లా డుతూ ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, అసాం ఘిక కార్యకలాపాల కట్టడే లక్ష్యంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలు నిర్వ హిస్తున్నామని తెలిపారు. ప్రజలు పోలీసులకు సహ కరిస్తూ అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలపై సమాచారం అందించాలని కోరారు. శాంతియుత వాతావరణం నెలకొనేలా పోలీస్ శాఖతో కలిసి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవ హరించాలని సూచించారు.జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల రక్షణకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని డీఎస్పీ స్పష్టం చేశారు.ఈ కార్య క్రమంలో సిఐ శివశంకర్, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, సతీష్ రెడ్డి, గాయత్రి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## అర్ణవ్ తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు స్థానిక కేంద్రాల్లోనే అందుబాటులో ఉండాలి...

జిల్లా పంచాయతీ అధికారి వినోద్ కుమార్

**ఖమ్మం, అక్టోబర్ -27: లోకల్ గైడ్ న్యూస్ :** అర్ణవ్ తుఫాను హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలోని ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు స్థానికంగా, అప్రమత్తంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి జి. వినోద్ కుమార్ ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఎవరికీ సెలవులు అనుమతించబడవని స్పష్టం చేశారు. లోతట్టు ప్రాంతాలు, పాత మట్టి ఇళ్లలో నివసిస్తున్న ప్రజలను గుర్తించి, అవసరమైన సందర్భాల్లో ముందస్తుగా సురక్షిత భవనాలకు తరలించాలని సూచించారు. పారిశుద్ధ్యం, తాగునీటి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రామాల్లోని తాగునీటి ట్యాంకులకు సూపర్ క్లోరినేషన్ చేయించాలని, మురుగునీటి కాలువలను తక్షణమే శుభ్రం చేయించి పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. లైన్ డిపార్ట్‌మెంట్లతో సమన్వయం చేసుకోవాలన్నారు. తహసీల్దార్లు, విద్యుత్ శాఖ, గ్రామీణ నీటి సరఫరా విభాగం, విపత్తు ప్రతిస్పందన బృందాలు తదితర శాఖల అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని, ఆయా శాఖల సిబ్బందికి క్షేత్రస్థాయిలో అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. తెగిపడిన తీగలు, విరిగిన చెట్ల తొలగింపుపై అప్రమత్తంగా ఉంటూ, ఎటువంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా వెంటనే కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలని జిల్లా పంచాయతీ అధికారి స్పష్టం చేశారు.

## జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి

కబడ్డీ అధ్యక్షుడు నాగేశ్వరెడ్డి



**నారాయణపేట అక్టోబర్ 27**: క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురా వాలని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు నాగేశ్వర్ రెడ్డి కోరారు.ఖమ్మం జిల్లా సత్తుపల్లి లో ఈనెల 28, 29, 30 ,31 తేదీలలో నిర్వ హించనున తెలంగాణ రాష్ట్ర స్థాయి 73వ సీనియ ర్ మహిళా కబడ్డి టోర్నమెం టకు నారాయణపేట జిల్లా మహిళా జట్టు బయలు దేరినట్టు జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నారం వెంకట ప్ప తెలియజేశారు. ఈసం దర్భంగా జిల్లా కబడ్డీ అధ్య క్షులు నాగేశ్వరెడ్డి మాట్లా డుతూ క్రీడకరినీలు క్రమ శిక్షణ తో ఆడి నారాయ ణపేట జిల్లా కు మంచి పేరు తీసుకురావాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కార్తీక్ కబడ్డీ అసోసియేషన్ బాధ్యులు సాయినాథ్ జిల్లా వ్యాయా మ ఉపాధ్యాయుల సంఘం కార్యదర్శి బాలరాజు, సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి కోచ్ అనిత వ్యాయామ ఉపా ధ్యాయులు క్రీడా కారులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక




## ఎన్ ఎచ్ ఎం ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

బిజెపి డిమాండ్



**నారాయణపేట అక్టోబర్ 27:** ఎన్ ఎచ్ ఎస్ ఉద్యో గుల న్యాయమైన డిమాం డ్లను వెంటనే పరిష్కరించి, వారికి న్యాయం చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు పగుడాకుల శ్రీనివాసులు,డాక్టర్ సెల్ అద్యక్షుడు రాజేశ్వర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు.మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ఉద్యోగుల 78 సంఘాలతో ఏర్పాటైన జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్ష శిబిరంలో వారు పాల్గొ ని ఉద్యోగులకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 15 రోజులుగా ఎన్ ఎచ్ ఎం ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని, వారి సేవలను ప్రభుత్వం గుర్తించి తగిన న్యాయం చేయాలని కోరారు. ఉద్యో గులు కోరుతున్న ఉద్యోగాల క్రమబద్ధీకరణ, పనికి తగిన వేతనం, మహిళా ఉద్యోగు లకు ఇతర ప్రభుత్వ శాఖ ల్లో కల్పిస్తున్న విధంగా 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు వంటి న్యాయమైన డిమాం డ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగు ల సమస్యలను పరిష్కరిం చకుండా సమ్మెను కొనసా గించే పరిస్థితిని ప్రభుత్వం కల్పించకూడదని అన్నారు. ఉద్యోగుల హక్కుల కోసం జరిగే పోరాటానికి బిజెపి అండగా నిలుస్తుందని, ఉద్యోగులకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన నిలబడి పోరాడు తుందని స్పష్టం చేశారు. ఉద్యోగుల సమస్య ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించ కుండా తక్షణమే చర్చలు జరిపి పరిష్కార మార్గం చూపాలని అన్నారు.

## పేట జిల్లాలో ఘనంగా
## పీఎం శ్రీ జిల్లా స్థాయి కళా, సాంస్కృతిక పోటీలు



**నారాయణపేట అక్టోబర్ 27:**నారాయణపేట జిల్లాలోని పీఎం శ్రీ పాఠశాల ల విద్యార్థులకు నిర్వహించి న జిల్లా స్థాయి కళా, సాంస్కృతిక పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ పోటీల్లో విద్యార్థులు నృత్యం, సంగీతం, వాయిద్య సంగీతం, కళలు, హస్తకళల విభాగాల్లో తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి డా. ఎం. గోవిందరాజ , అకడ మిక్ మానిటరింగ్ అధికారి విద్యాసాగర్ హాజరై విజేత లకు బహుమతులు, ప్రశం సాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా డీఈఓ ఎం. గోవిందరాజు మాట్లా డుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో కళలు, సాంస్కృతిక కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఇటువంటి పోటీలు విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవి శ్వాసం, క్రమశిక్షణ, నాయ కత్వ లక్షణాలను పెంపొంది స్తాయని పేర్కొన్నారు. విద్యాసాగర్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థిలో ప్రత్యేక ప్రతిభ ఉంటుందని, దానిని గుర్తించి నిరంతరం సాధన చేస్తే ఉన్నత విజయాలు సాధించవచ్చని తెలిపారు. గేలుపు కృషికి గుర్తింపు కాగా, నిరంతర సాధన విజయానికి పునాది అని పేర్కొంటూ విద్యార్థులు తమ ప్రతిభను మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు.

పోటీల విజేతల వివరాలు

నృత్యంలోప్రథమ బహుమతి శివాని బృందం -- పీఎం శ్రీ దామర్గిద్దద్వితీయ బహుమతి చంద్రరేఖ ధన్వాడ సంగీతం ప్రథమ బహుమతి జానకి పీఎం శ్రీ, పెద్దకద్మూర్ ,ద్వితీయ బహుమతి నిఖిత -- పీఎం శ్రీ, పాతర్చేడ్ ,వాయిద్య సంగీతం,ప్రథమ బహుమతి శివాని పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గ్రౌండ్, నారాయణపేట, కళలు / హస్తకళలు ప్రథమ బహుమతి నవ్య ఊట్కూర్,ద్వితీయ బహుమతి వినయ్ కుమార్ ధన్వాడ గెలుచుకున్నారు.కార్యక్రమ నిర్వహణలో భాగస్వాము లుపోటీల నిర్వహణలో కనకప్ప,నర్సప్ప,సంగ నర్సింహులు, జ్ఞానేశ్వరి, న బాలకేంద్రం తదితరులు పాల్గొన్నారు.విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించిన ఉపాధ్యాయులు, సమన్వ యకర్తలు, పాఠశాలల నిర్వాహకులను అధికా రులు అభినందించారు.

## రాబోయే 2-3 రోజులలో చేపల వేటకు వెళ్లకూడదు..
## మత్స్య శాఖ సహాయ సంచాలకులు మల్లేశం

**ఖమ్మం, అక్టోబర్ - 27: లోకల్ గైడ్:** తెలంగాణ వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం, రాబోయే రెండు మూడు రోజులలో బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం "ఆర్నబ్" తుఫాన్‌గా మారి అతివేగవంతమైన ఈదురుగాలులతో ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లాలోని మత్స్యకారులు రిజర్వాయర్లలో, వాగులలో చేపల వేటకు వెళ్లరాదని మత్స్య శాఖ సహాయ సంచాలకులు ఏ. మల్లేశం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాబోయే రెండు మూడు రోజులలో జిల్లాలో కురిసే భారీ వర్షాల వల్ల నదులు, వాగులు, వంకలలో వరద ఉధృతి పెరిగే అవకాశం ఉందని, రిజర్వాయర్లు, చెరువులు, కుంటలు పొంగిపొర్లే అవకాశం ఉన్నందున, చేపల వేటకు వెళితే ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని, కావున జిల్లాలోని మత్స్యకారులు ఎవరూ ప్రాణాపాయ పరిస్థితుల్లో రిజర్వాయర్లు, వాగులు, చెరువులలో చేపల వేటకు వెళ్లరాదని మత్స్య శాఖ సహాయ సంచాలకులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు శ్రీనిధి విద్యార్థుల ఎంపిక



**ఖమ్మం: లోకల్ గైడ్:** రాష్ట్రస్థాయి అండర్-16 కబడ్డీ ఎంపికల్లో శ్రీనిధి పాఠశాల విద్యార్థులు మద్రిదు యోగి మరియు సయ్యద్ అహ్మద్, కూరాకుల జస్వంత్, ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ విద్యార్థులు 36వ తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ కబడ్డీ ఛాంపియన్‌షిప్‌లో ఖమ్మం జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బి. అంజన్ బాబు, డైరెక్టర్ సి.హెచ్. చందు , ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు , పీడీ ప్రవీణ్ కుమార్, పీఈటీ శివ విద్యార్థులను అభినందించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో పాఠశాలకు గుర్తింపు తీసుకురావడం గర్వకారణమని వారు పేర్కొన్నారు. విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీయడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేలా పాఠశాల యాజమాన్యం ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు.

## గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పట్ట బద్రులు
## తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

**సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు.**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో అర్హులైన పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ డా.బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ తెలిపారు. మంగళవారం నల్గొండలో ఆయన మాట్లాడుతూ వరంగల్ - ఖమ్మం - నల్గొండ నియోజకవర్గం గ్రాడ్యుయేట్ ఎన్నికలు, హైదరాబాద్,- రంగారెడ్డి - మహబూబ్ నగర్ నియోజవర్గ గ్రాడ్యుయేట్ ఎన్నికలు జరగనున్నాయని చెప్పారు. ఈ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోవాలంటే పట్టభద్రులైన ఓటర్లు అర్హులని తెలిపారు. గతంలో గ్రాడ్యుయేట్ ఎన్నికలలో ఓటు వేసినా, ఓటు హక్కు ఉన్న మళ్ళీ కొత్తగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవడం తో పాటు, ఓటు ను వినియోగించుకోవాలని సూచించారు. మంచి అభ్యర్థులను ఎన్నుకుని చట్ట సభలకు పంపించాలని విజ్ఞప్తి చేశారు. అభ్యర్థులు ఎవరు నచ్చని పక్షంలో నోటా కు ఓటు వేయాలని చెప్పారు. ఎత్తి పరిస్థితుల్లోనూ ఓటు హక్కు ను దుర్వినియోగం చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ధనవంతుడికైనా, పెదవాడికైనా రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు సమానమని వివరించారు. ఎంఎల్సీ ఎన్నికలలో ఓటు హక్కును నవంబర్ 6 వ తేదీ వరకు నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

# నీరు, విద్యుత్‌ను పొదుపు, ఆరుతడి పంటలపై అవగాహన



**నారాయణపేట అక్టోబర్ 27:** టీఎస్ఎస్ కళాబృందం ద్వారా కృష్ణ మండలంలో మంగళ వారం హిందూపూ ర్ గ్రామంలో మాటలు, పాటలతో ప్రజలకు కళాకారులు అవగాహన కల్పించారు.నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశాల మేరకు, జిల్లా పౌర సంబంధాల అధికారి (డీపీఆర్ఓ) ఆధ్వర్యంలో జిల్లాలోని కృష్ణ మండలం లోని హిందూపూర్ గ్రామం లో టీఎస్ఎస్ కళాబృందం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాకా రులు మాటలు, పాటలు, జానపద కళారూపాల ద్వారా నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించు కోవాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కళాకారు లు మాట్లాడుతూ నీరు, విద్యుత్ వంటి సహజ వనరులు ఎంతో విలువై నవని, వాటిని అవసరానికి తగిన విధంగా వినియోగిం చుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో నీటి వినియోగం పై రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవం తంగావినియోగించుకుంటూ, నీటి వృథాను అరికట్టాలని పిలుపు నిచ్చారు.వ్యవసాయంలో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని రైతులు ఆరు తడి పంటల సాగుకు ప్రాధా న్యత ఇవ్వాలని కళాబృం దం సభ్యులు సూచించారు. తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ఎంచు కోవడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించ డంతో పాటు, అందుబా టులో ఉన్న వనరులను సద్వినియోగంచేసుకోవచ్చని వివరించారు. వర్షాభావ పరిస్థితులు ఎదురైనప్పుడు పంటల ఎంపికలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యవసాయ శాఖ అధికా రుల సూచనలు పాటించా లని అవగాహన కల్పించా రు.అలాగే విద్యుత్‌ను అవసరమైన సమయంలో నే వినియోగించాలని, అనవసరంగా విద్యుత్ వినియోగం చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు తెలియజేశారు. విద్యుత్, నీటి పొదుపు వల్ల వ్యక్తిగతంగా రైతులకు ప్రయోజనం కలగడమే కాకుండా, సమాజానికి కూడా మేలు జరుగుతుం దని వివరించారు. ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా రూపొందించిన పాటలు, సంభాషణలు, జానపద ప్రదర్శనల ద్వారా నీటి సంరక్షణ, విద్యుత్ పొదు పు, ఆరుతడి పంటల సాగు వంటి అంశాలపై గ్రామస్తు లకు అవగాహన కల్పించా రు. ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై బాధ్యతను పెంపొందిస్తూ, వ్యవసా యంలో అందుబాటులో ఉన్న వనరులను సమర్థ వంతంగా వినియోగించు కోవాలనే సందేశాన్ని అందించారు.ఈ కార్యక్ర మంలో టీఎస్ఎస్ కళాబృం దం కళాకారులు నరసింహ, బాలయ్య, భూపతి, సంతోష, పద్మ, ఫ్రాంక్లిన్ పాల్గొని తమ కళా ప్రదర్శనల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావలసిన అవసరం ఉంది.
# ఈ విషయంలో రాజకీయ పార్టీల ఫ్యాక్టరీలో పాత్ర చాలా ముఖ్యం.

**నల్లగొండ జిల్లా ఓటర్ జాబితా పరిశీలపురాలు, రాష్ట్ర కళాశాల సాంకేతిక విద్య కమిషనర్ దేవసేన.**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాల్సిన అవసరం ఉందని, ఈ విషయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల పాత్ర చాలా ముఖ్యమని నల్గొండ జిల్లా ఓటరు జాబితా పరిశీలకురాలు, రాష్ట్ర కళాశాల, సాంకేతిక విద్య కమిషనర్ శ్రీ దేవసేన అన్నారు .మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, చందూరు ఆర్డీవో మరియు మునుగోడు ఈ ఆర్ ఓ కార్యాలయంలో మునుగోడు నియోజకవర్గ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సర్ ప్రక్రియ పై ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సర్ ప్రక్రియ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడడంలో అధికారులతో పాటు, రాజకీయ పార్టీల పాత్ర ముఖ్యమని అన్నారు. సర్ ప్రక్రియలో అధికారులతో కలిసి పని చేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులతో కోరారు. ఇందులో భాగంగా ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకారం సర్ ఫారాలపై వచ్చిన అభ్యంతరాలను నవంబర్ 5 వరకు పరిష్కరించేందుకు అవకాశం ఉందని, ఇంకా ఎక్కడైనా అర్హులైన వారు ఓటరుగా నమోదు కు అవకాశం ఉంటే రాజకీయ పార్టీల ప్రతినిధులు అలాంటి వారందరిని గుర్తించి ఓటరుగా నమోదు అయ్యేలా చూడాలని చెప్పారు. అర్హులు ఏ ఒక్కరు ఓటరు జాబితా నుండి తప్పిపోకూడదన్నారు.రాజకీయ పార్టీలు ఇంకా ఎక్కడైనా బిఎల్ఏ లను నియమించకుంటే వెంటనే నియమించాలని కోరారు. రాబోయే వారం రోజులు సర్ ప్రక్రియలో అర్హులైన వారందరూ ఓటరుగా నమోదయ్యేలా పక్కాగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రతివారం నిర్వహించే రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశానికి హాజరవుతున్నారా? ఓటరు జాబితాలో చనిపోయిన, తొలగించిన వారి పేర్లను చూసుకున్నారా? లేదా అని అడిగి రాజకీయ పార్టీల ప్రతినిధులను తెలుసుకున్నారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో సర్ ప్రక్రియ పకడ్బందీగా జరిగిందని, ప్రతివారం క్రమం తప్పకుండా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశాలు నిర్వహించారని ,సర్ పై తమకు వచ్చిన సందేహాలన్నింటిని ఈ ఆర్ ఓ,ఆర్డిఓ ఎప్పటికప్పుడు తీర్చారని, సర్ ప్రక్రియలో ఈఆర్వో,ఏ ఈ ఆర్ ఓ లందరు బాగా కృషి చేశారని అభినందించారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ సర్ ప్రక్రియలో భాగంగా మునుగోడు నియోజకవర్గానికి సంబంధించి అన్ని హియరింగ్స్ ను పూర్తి చేయడం జరిగిందని, వచ్చిన ఫారం 6 ,7, 7 ఏ పరిశీలించామని,అన్ కలెక్టెడ్ ఫారాలన్నింటిని బిఎల్ఏ ల సమక్షంలో పరిశీలించడం జరిగిందని, ఫారం 6,7,8 లపై వచ్చిన అభ్యంతరాలను నవంబర్ 5 న పరిష్కరించేందుకు చివరి తేదీగా ఈసీ నిర్ణయించడం జరిగిందని, నవంబర్ 9న తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు . మిగిలిపోయిన అభ్యంతరాలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని ఓటరు జాబితా పరిశీలకురాలికి వివరించారు.అనంతరం ఓటరు జాబితా పరిశీలకురాలు జిల్లాలోని ఈఆర్వోలు, ఏఈఆర్ఓ లతో సర్ ప్రక్రియపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఫారం 6,7,7ఏ,8 లను వివిధ స్థాయిలలో చేసిన తనిఖీ , ఆక్సిలరీ పోలింగ్ స్టేషన్ల అవసరం ,ఆన్లైన్లో ఎప్పటికప్పుడు ఓటరు జాబితా సవరణ, తదితర అంశాలపై సమీక్షించారు. అలాగే వివిధ పారాలపై వచ్చిన అభ్యంతరాలపై ఏర్పాటు చేసిన హియరింగ్స్ కు ఓటర్లకు సరైన సమయం ఇచ్చింది లేనిది అడిగి తెలుసుకున్నారు. సర్ ప్రక్రియకు సంబంధించి రికార్డులన్నింటినీ జాగ్రత్తగా నిర్వహించాలని ,బిఎల్ఓ యాప్ లో అన్ని వివరాలు నమోదు అయ్యేలా చూడాలని , రెండు చోట్ల నమోదైన ఓటర్ల వివరాలను మరోసారి తనిఖీ చేయాలని, ఫోటో ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.అంతేకాక సర్ ప్రక్రియ మొత్తం పూర్తి జాగ్రత్తగా ఉండాలని, ఎక్కడ తప్పులు జరగకుండా చూసుకోవాలని, పూర్తి పారదర్శకంగా చేయాలని, సర్ వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండాలన్నదే ఎన్నికల సంఘం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,ఈ ఆర్ ఓ దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్ థియాన్ మావి, నల్గొండ ఈఆర్వో ,ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, మిర్యాలగూడ ఈఆర్ఓ ,ఆర్డిఓ రమణారెడ్డి, చండూర్ ఆర్డిఓ మరియు మునుగోడు ఈఆర్వో శ్రీదేవి, ఆయా నియోజకవర్గాలఏ ఈ ఆర్ ఓ లు, తహసిల్దార్ల తదితరులు హాజరైనారు.

# గిద్ద గ్రామ ప్రజల చిరకాల కల సాకారం..

**2.88 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్‌కు శ్రీకారం!**

**మంత్రి సీతక్క, ఎమ్మెల్యే మదన్ మోహన్ చేతుల మీదుగా సబ్‌స్టేషన్ స్థల పరిశీలన, భూమిపూజ**

**ఎల్లారెడ్డి నియోజకవర్గానికి 7 విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషి అభినందనీయం -- మంత్రి సీతక్క.**

**ఎల్లారెడ్డి అభివృద్ధికి నిధుల కొరత రానివ్వం -- మంత్రి సీతక్క**

**గిద్ద గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది లిఎమ్మెల్యే మదన్ మోహన్**



ఈ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, (లోకల్ గైడ్) :** ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా ముందుకు సాగుతున్నాయి. రామారెడ్డి మండలంలోని గిద్ద గ్రామ ప్రజల చిరకాల డిమాండ్ అయిన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ?2.88 కోట్ల నిధులు మంజూరు కావడంతో గ్రామంలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ఈ సందర్భంగా మంత్రి వర్యులు సీతక్క, ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ గిద్ద గ్రామాన్ని సందర్శించి, నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషిని ప్రశంసించిన మంత్రి సీతక్కఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ఏకంగా 7 విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ చూపిన ప్రత్యేక చొరవ, పట్టుదల అభినందనీయమని కొనియాడారు.ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి



తీసుకెళ్తూ, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి పనితీరును ప్రశంసించారు. ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసేందుకు సానుకూలంగా ఉన్నారని, జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా తాను కూడా నియోజకవర్గ అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తాననిలిలి మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని తెలిపారు. ముఖ్యంగా మహిళల ఆర్థిక అభివృద్ధి, సాధికారత కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ?500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, మహిళా సంఘాల బలోపేతం వంటి కార్యక్రమాల ద్వారా మహిళల జీవితాల్లో మార్పు తీసుకువచ్చేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. గిద్ద గ్రామానికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం -- ఎమ్మెల్యే మదన్ మోహన్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ.. గిద్ద గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలనేది ఇక్కడి ప్రజల ఎన్నో ఏళ్ల కోరిక. గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నేడు ?2.88 కోట్ల నిధులతో సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ చేసుకోవడం నాకు ఎంతో సంతోషంగా ఉంది అని తెలిపారు. గ్రామ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలకు సబ్‌స్టేషన్ ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. "గిద్ద గ్రామ అభివృద్ధి ఇంతటితో ఆగదు. రాబోయే రోజుల్లో గ్రామానికి మరిన్ని నిధులు మంజూరు చేయించి, అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాను. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే నా లక్ష్యం అని ఎమ్మెల్యే మదన్ మోహన్ స్పష్టం చేశారు.ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని, ముఖ్యంగా విద్యుత్, రహదారులు, తాగునీరు వంటి మౌలిక అవసరాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి గారికి, ఉప ముఖ్యమంత్రి గారికి, మంత్రి సీతక్క గారికి ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, గ్రామ సర్పంచ్, సరిత శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, వివిధ గ్రామ సర్పంచులు, ఉప సర్పంచ్లు, పాలకవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్..



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని బెల్లంపల్లి పట్టణ పోలీస్ స్టేషన్‌లో స్థానిక పాఠశాల విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు.పాఠశాల విద్యార్థులు పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు.సిఐ కె శ్రీనివాస రావు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరు,రిసెప్షన్ డెస్క్,మహిళా హెల్ప్ డెస్క్,కేసుల నమోదు విధానం,లాకప్ రూమ్స్ గురించి సమగ్రంగా వివరించారు.సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు ఎలా పనిచేస్తారు,శాంతిభద్రతలను కాపాడటంలో వారి పాత్ర ఏంటి అనే విషయాలను విద్యార్థులకు తెలిపారు.మహిళలు,బాలబాలికల భద్రత కోసం ఏర్పాటు చేసిన మహిళా సహాయ కేంద్రం పనితీరు,వివిధ అత్యవసర సహాయక హెల్ప్‌లైన్ నంబర్లను తెలియజేశారు.దేశం కోసం,ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలని,విద్యార్థులు చిన్నతనం నుండే చట్టం పట్ల గౌరవం,బాధ్యతాయుత పౌరులుగా ఎదిగే క్రమశిక్షణను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.శాంతిభద్రతల పరిరక్షణలో ఉపయోగించే వివిధ పరికరాలు,కమ్యూనికేషన్ సాధనాలు,ఆయుధాల గురించి విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమంతో విద్యార్థులలో పోలీసులపై ఉన్న భయాలు తొలగి, పోలీసు వ్యవస్థ పట్ల సరైన అవగాహన,గౌరవం పెరుగుతాయని సిఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ డి రామకృష్ణ,సిబ్బంది,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్..





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** ప్రభుత్వ పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని,విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు.మంగళవారం నస్పూర్‌లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం,హాజీపూర్ మండలం కర్ణమామిడిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను సందర్శించి విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలు,మధ్యాహ్న భోజనం నాణ్యత,విద్యాబోధన,రిజిస్టర్లు,పాఠశాల పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు విద్యార్థినులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు,వారికి సులభంగా అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు.తరగతులలో వెనుకబడిన విద్యార్థినులను గుర్తించి,వారి అభ్యాసన సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు.విద్యార్థినులకు నిర్ణీత మెనూ ప్రకారం నాణ్యమైన,పౌష్టికాహారం సకాలంలో అందించాలని,పాఠశాలలలో పరిశుభ్రతను పాటించాలని,విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.అనంతరం హాజీపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు,మందుల నిల్వలు,రిజిస్టర్లు,పరిసరాలను పరిశీలించారు.ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని వైద్యాధికారులకు సూచించారు.వైద్యులు,వైద్య సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తు,రోగులకు అందుబాటులో ఉండాలని తెలిపారు.ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు,ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఴ

## అభివృద్ధి పనులు సాధ్యమైనంత త్వరితగతిన పూర్తి చేయాలి -జోనల్ కమీషనర్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి.

ఇంజనీరింగ్ విభాగం అధికారులతో జోనల్ కమీషనర్ సమీక్షా సమావేశం.




**రాజేంద్రనగర్, అక్టోబర్ 27, ( లోకల్ గైడ్ ) :** రాజేంద్రనగర్ జోన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను సాధ్యమైనంత త్వరలో పూర్తి చేసింది అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ జోన్ జోనల్ కమిషనర్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం ఇంజనీరింగ్ అధికారులతో రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో అభివృద్ధి పనుల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 - 27 ఆర్థిక సంవత్సరంలో రూ. 130 కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటివరకు చాలా పనులు జరిగాయని, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులకు సూచించారు. వినాయక చవితి ఉత్సవాలు, దసరా పండుగ వేడుకలు, సర్ ప్రక్రియలతో కొంత మేరకు పనుల్లో జాప్యం జరిగిందని, ఇకమీదట ఎలాంటి జాప్యం లేకుండా పనులను వేగవంతం చేయాలన్నారు. అదే విధంగా అభివృద్ధి పనుల్లో నాణ్యతప్రమాణాలు తప్పక పాటించాలన్నారు. ఇప్పటికే జోన్ పరిధిలో 368 పనులు ప్రారంభమైనాయని, మరో 605 పనులు ప్రారంభం కావాల్సి ఉందన్నారు. వాటిని కూడా త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు లేకున్నా, నిర్లక్ష్యం వహించిన ఏ మాత్రం సహించేది లేదన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. సమావేశంలో జోన్ ఎస్ ఈ నరేందర్ గౌడ్ తో పాటు ఈ ఈ ఈ లు, డీ ఈ లు, ఏ ఈ లు పాల్గొన్నారు.

## నార్సింగ్ సర్కిల్ కార్యాలయం తరలింపుపై బీఆర్ఎస్ నాయకుల అభ్యంతరం

మణికొండకు తరలిస్తే ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తాం: బీఆర్ఎస్ నాయకుల హెచ్చరిక





**గండిపేట, అక్టోబర్ 27 (లోకల్ గైడ్):** నార్సింగ్ సర్కిల్ కార్యాలయాన్ని నార్సింగ్ నుంచి మణికొండకు తరలించేందుకు అధికారులు తీసుకున్న నిర్ణయంపై బీఆర్ఎస్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. కార్యాలయ తరలింపు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సైబరాబాద్ కార్యాలయంలో సంబంధిత అధికారులకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం నార్సింగ్ సర్కిల్ కార్యాలయంలోనూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. గండిపేట మండల పరిధిలోని ఐదు డివిజన్ల ప్రజలకు నార్సింగ్ సర్కిల్ కార్యాలయం అందుబాటులో ఉంటుందని తెలిపారు. కార్యాలయాన్ని మణికొండకు తరలిస్తే వివిధ ప్రభుత్వ పనుల కోసం వచ్చే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని కార్యాలయాన్ని నార్సింగ్‌లోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. సర్కిల్ కార్యాలయ తరలింపునకు సంబంధించి స్థానిక ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ లేఖ ఇవ్వడంపై నాయకులు విమర్శలు చేశారు. అధికారులు తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అవసరమైతే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నార్సింగ్‌లో పర్యటించకుండా అడ్డుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మైనారిటీ అధ్యక్షుడు ముక్తర్, పెద్దపులి కిషన్, మాజీ వార్డు సభ్యుడు మల్లేష్, గణేష్ రెడ్డి, మైపాల్, చిరంజీవి, శ్రీకాంత్ రెడ్డి, రాజు, వంశీ, సంతోష్, శ్రీకాంత్, ఆసిఫ్ తదితర నాయకులు పాల్గొన్నారు

## జనాభా గణన వివరాలను స్పష్టంగా నమోదు చేయాలి..

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** జనగణన 2027 2వ దశలో భాగంగా నిర్వహించనున్న జనాభా గణన కార్యక్రమంలో వివరాలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లా కార్యాలయంలో ముఖ్య ప్రణాళిక అధికారి పాపయ్య డైరెక్టరేట్ ఆఫ్ సెన్సెస్ ఆపరేషన్ రాష్ట్ర కన్సల్టెంట్ కె కృష్ణయ్య,మాస్టర్ ట్రైనర్ శరణ్య లతో కలిసి జిల్లా స్థాయి అదనపు ఇంఛార్జి అధికారులు,మండల స్థాయి అధికారులు,అదనపు అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు జనగణన మొదటి దశలో గృహాల జాబితా తయారీ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన అధికారులు,సిబ్బంది ప్రస్తుతం 2వ దశలో జనాభా గణనను ఖచ్చితత్వంతో,పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు.జనగణనకు సంబంధించిన అన్ని అంశాలపై ఛార్జ్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని,క్షేత్రస్థాయిలో ఎన్యుమరేటర్లకు అవసరమైన మార్గదర్శకాలు అందించాలని తెలిపారు.జనగణన ప్రశ్నావళిలోని ప్రతి ప్రశ్నపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని,ఏ వివరాన్ని ఏ విధంగా నమోదు చేయాలనే అంశంపై పూర్తి పట్టు సాధించాలని సూచించారు.అధికారులకు 2రోజుల పాటు శిక్షణ అందించనున్నందున,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,అన్ని అంశాలను క్షుణ్ణంగా నేర్చుకోవాలని తెలిపారు.శిక్షణలో భాగంగా డెమో యాప్‌ను ప్రత్యక్షంగా చూపించనున్నందున,దాని వినియోగంపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని,ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకోవాలని తెలిపారు.జనగణన ద్వారా సేకరించే వివరాలు16వ ఆర్థిక సంఘం నిధులు,గ్రాంట్లు,గ్రామ పంచాయతీలు,మున్సిపాలిటీలకు సంబంధించిన నిధుల కేటాయింపులపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున,సమాచార సేకరణలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు.ఎన్యుమరేటర్లు ప్రతి ప్రశ్నను సంబంధిత వ్యక్తిని అడిగి,సమాధానాలను నిబంధనల ప్రకారం నమోదు చేయాలని తెలిపారు.మతం,కులం,వైవాహిక స్థితి,వివాహ సమయానికి వయస్సు,తండ్రి,తల్లి పేర్లు,పుట్టిన తేదీ,జన్మస్థలం,మతం వివరాలు, దివ్యాంగత్వానికి సంబంధించిన వివరాలు,అక్షరాస్యత స్థితి,డిజిటల్ అక్షరాస్యత,విద్యాసంస్థలలో ప్రస్తుతం చదువుతున్నారా అనే వివరాలు,11వ తరగతి అంతకంటే పై తరగతులలో చదివిన వారికి వర్తించే అత్యున్నత విద్యార్హత,విద్యా విభాగం (స్ట్రీమ్) వివరాలు,ప్రతి ప్రశ్నకు సంబంధించిన ఉద్దేశాన్ని అర్థం చేసుకొని,సమాధానాలను సక్రమంగా,స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు.జనాభా గణన ప్రక్రియలో ఎన్యుమరేటర్లు అడగవలసిన ప్రశ్నలను వదిలివేయకుండా ప్రతి వివరాన్ని సేకరించాలని తెలిపారు.ప్రతి వివరాన్ని బాధ్యతాయుతంగా,ఖచ్చితత్వంతో నమోదు చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో డి వై ఎస్ ఓ రాజేందర్,మాస్టర్ ట్రైనర్ శరణ్య,తహసిల్దార్లు,మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

## ఓట్ బచావో.. దేశ్ బచావో ఏఐసీసీ నాయకుల పిలుపు

ఆదిలాబాద్ పట్టణంలో సమావేశం

శ్రేణులకు పలు సూచనలు

**ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 27 :** ఆదిలాబాద్ : ఓటు కాపాడటం ప్రజాస్వామ్యవిలువలను రక్షించడమే కాంగ్రెస్ పార్టీ ముఖ్య లక్ష్యమని ఏఐసీసీ అబ్జర్వర్ మరియప్పన్ అన్నారు. పట్టణంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓట్ బచావో, దేశ్ బచావో అభియాన్ కార్యక్రమానికి ఆయన కోఆర్డినేటర్ శ్రావణ్ కుమార్ తో కలిసి హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటరు హక్కులకు అత్యంత ప్రాధాన్యత ఉందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు విశ్వాసం కలగాలంటే ఓటరు జాబితాల రూపకల్పన, సవరణ ప్రక్రియలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలని అన్నారు. ప్రతి అర్హుడైన పౌరుడి ఓటు హక్కును కాపాడటం ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి కీలకమని తెలిపారు. సిఈసి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటం ప్రజాస్వామ్య బద్ధమైనదని అన్నారు. జ్ఞానేష్ కుమార్ కొన్ని కోట్ల ప్రజల ఓటు హక్కును ప్రమాదంలోకి నెట్టివేసారని, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ బిజెపి ప్రభుత్వ తొత్తు గా పనిచేస్తున్నారని అందుకే మోడీ ప్రధాన ఎన్నికల కమిషనర్ ను కాపాడుతున్నారని ఆరోపించారు. ఓట్ బచావో దేశ్ బచావో కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, ఓటరు హక్కుల పరిరక్షణపై అవగాహన కల్పించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ బిఎల్ఎ 2 లు, కాంగ్రెస్ పార్టీని నియమించిన ఎస్ ఐ ఆర్ కోఆర్డినేటర్లు నోటీసులు వచ్చిన ఓటర్లకు అవసరమైన సహకారాన్ని అందిస్తూ వారి ఓటు హక్కు పోకుండా కాపాడే ప్రయత్నం చేయాలని దిశా నిర్దేశం చేశారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ జాదవ్ మాట్లాడుతూ, దేశంలో బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న ఓటర్లను ఓటరు జాబితాల నుంచి తొలగించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు, ప్రజాస్వామ్యవాదుల ఓట్లను తొలగించే విధంగా ఎస్ఐఆర్ ప్రక్రియను ఉపయోగించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడైన పౌరుడికి ఓటు వేసే అవకాశం కల్పించడం ఎన్నికల వ్యవస్థ బాధ్యత అని పేర్కొన్నారు. ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా ఎన్నికల అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓటరు జాబితాలో పేరు లేకపోవడం వల్ల ఏ ఒక్క అర్హుడూ తన ప్రజాస్వామ్య హక్కును కోల్పోకూడదని స్పష్టం చేశారు. అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి సతీమణి కంది మౌనా శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ .. ఓటు రాజ్యాంగం మన కిచ్చిన హక్కు అని తొలగించిన ఓట్ల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. బీఎల్ఏ-2 లు బూత్ స్థాయిలో అనామలిస్ ఓటర్ల వివరాలను సేకరించి పార్టీ ఆఫీస్ లో అందించాలని కోరారు. వాటిని కాపాడుకోవడం మన బాధ్యత అన్నారు. ఓటు పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. దేశంలో రాహుల్ గాంధీ నిరసనకు మద్దతుగా మనమందరం చలో ఢిల్లీ కార్యక్రమం లో పాల్గొందామని పిలుపునిచ్చారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్ ను ఆ పదవి నుండి తొలగించేవరకు పోరాటం చేయాలని అన్నారు. ఓటరు హక్కుల పరిరక్షణ కోసం మనమంతా సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన ప్రతి ఓటరు తన హక్కును వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ నియోజకవర్గం అబ్జర్వర్ జీసీసీ చైర్మన్ కొట్నాక్ తిరుపతి ,బోత్ నియోజక వర్గం ఇంచార్జ్ ఆడే గజేందర్ ,జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య ,ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ బండారి అనూష సతీష్ , ఆదిలాబాద్, బోథ్ ,మార్కెట్ కమిటీ చైర్మన్లు బోరంచు శ్రీకాంత్ రెడ్డి , మల్లెపూల సత్య నారాయణ,మాజీ డీసీసీబీ చైర్మన్లు అడ్డి భోజారెడ్డి , ముడుపు దామోదర్ రెడ్డి, నాయకులు సాజిద్ ఖాన్ అల్లూరి సంజీవరెడ్డి ,గోక గణేశ్ రెడ్డి ,పరమేశ్వర్ ,దుర్గం శేఖర్ ,కౌడాల నారాయణ , పసుల చంటి గుడిపల్లి నగేష్ ,సామ రూపేష్ రెడ్డి ,మునిగేలా నర్సింగ్ , దేరా కృష్ణా రెడ్డి ,జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి భారీ సైకిల్ ర్యాలీనీ విజవంతంగా చేయండి ఎస్పీ వినీత్



**నారాయణపేట అక్టోబర్ 27:** నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ఈ నెల 28న ఉదయం 6 గంటలకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి సుమారు 500 మంది పోలీసులు, ప్రజలు, విద్యార్థులు యువకులతో భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. విధి నిర్వహణలో దేశం కోసం, ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను స్మరించుకుంటూ, వారి త్యాగాలను ప్రజలకు తెలియజేయడం, యువతలో దేశభక్తి, సామాజిక బాధ్యత, క్రమశిక్షణ, ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. పోలీస్ అమరవీరుల త్యాగాలు సమాజానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయక మని, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు చేస్తున్న సేవలను గుర్తిస్తూ ప్రజలు పోలీస్ శాఖకు సహకరించా లని ఎస్పీ కోరారు. ఈ సందర్భంగా నారాయ ణపేట జిల్లా ప్రజలు, యువత, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని సైకిల్ ర్యాలీని విజయవం తం చేయాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన మొక్షిత్ కు అభినందనలు



**నారాయణపేట అక్టోబర్ 27:** తెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్స్ సెక్రటరీ ఆదేశాల మేరకు ,నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపా లం ఆధ్వర్యంలో ఈ నెల 10న మక్తల్ ఎల్లమ్మ కుంట కొత్త గార్లపల్లి రోడ్డులో నిర్వహించిన , ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ 5 కి.మీ రోడ్డు స్పీడ్ సైకిల్ పోటీలలో 5 జిల్లాల నుండి 126 మంది బాల బాలికలు పాల్గొన్న పోటీలలో నారా యణపేట జిల్లా మక్తల్ కేంద్రంలోని అయ్యప్ప కాలనీకి చెందిన కే .మోక్షిత్ గౌడ్ క్రీడా నైపుణ్యతను, క్రీడా ప్రతిభను చాటి, ప్రథమ స్థానం పొంది జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం , చైర్మన్ డాక్టర్ మణికంఠ గౌడ్ ద్వారా మెడల్, మెరిట్ సర్టిఫికెట్ పొందారు,రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ 14 సంవత్స రాల లోపు బాలుర సైకిల్ పోటీలకు ఎంపికై నందుల కు ఈ నెల 27న ప్రధాన కార్యదర్శి బి.గోపాలం, చైర్మన్ డాక్టర్ మణికంఠ గౌడ్ ఘనంగా సన్మానించి అభినందించారు. రాష్ట్ర స్తాయి స్కూల్ గేమ్స్ సైకిలింగ్ పోటీలకు ఎంపి కైన కె. మోక్షిత్ గౌడ్ ప్రస్తు తము కున్సి ఉన్నత పాఠశా లలో ఎనిమిదవ తరగతి చదువుతున్నాడు. నవంబ ర్ మొదటి వారంలో సిద్ది పేట జిల్లా కేంద్రంలో జరుగు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ సైకిల్ పోటీలలో పాల్గొంట దని సైకిల్ రైడర్ మోక్షిత్ బాబాయ్ డాక్టర్ మణికంఠ గౌడ్ తెలిపారు. ఈ అభినం దన కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గం జనసేన నాయకులు బాదేపల్లి నరేష్ గౌడ్ శివ ప్రసాద్ కావలి ప్రవీణ్ నారాయణపేట జిల్లా జనసేన నాయకులు కోస్గి విష్ణువర్ధన్ రెడ్డి జీతూ సింగ్ బాలు (అంబిక) తదితరులు పాల్గొన్నారు.

## చేపల విడుదలకు టెండర్ ప్రకటన




**నారాయణపేట అక్టోబర్ 27:** నారాయణపేట జిల్లా మత్స్యశాఖ ఆధీనంలో గల 641 చెరువుల గాను 202 6-27 సంవత్సరమునకు 187.44 లక్షల చేప పిల్లల సరఫరాకు టెండర్ పిలవ టం జరిగిందని జిల్లా మత్స్యశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. మత్స్యశాఖ, డైరెక్టర్, తెలంగాణ, హైదరాబాద్ గారు ఆదేశానుసారం 50శాతం పైబడిన నీరు వచ్చిన చెరువులకు చేప పిల్లల సరఫరా చేయుటకు, నీటిపారుదల శాఖ, నారా యణపేట జిల్లా నివేదిక ప్రకారం జిల్లాలో 25 చెరు వులకు 50 శాతం నీరు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. వీటికి 46.55 లక్షలు చేప పిల్లల సరఫరా చేయటం ప్రణాళిక సిద్ధము చేయడం జరిగిందనీ తెలిపారు.

## న్యాయస్థానాల బలోపేతానికి నిరంతర కృషి..

## ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం కోర్టులో మౌలిక వసతుల కల్పనకు పనుల వేగవంతం

అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు.. ఘనంగా సత్కరించిన బార్ అసోసియేషన్





**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 27 ( లోకల్ గైడ్) :** న్యాయవాదులు, కక్షిదారుల సౌకర్యార్థం ఇబ్రహీంపట్నం కోర్టు ప్రాంగణంలో మౌలిక వసతులు మెరుగుపరచడంతో పాటు కొత్త భవనాల నిర్మాణానికి ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి స్పష్టం చేశారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం నేపథ్యంలో ఆయన ఆదివారం ఇబ్రహీంపట్నం అదనపు జిల్లా కోర్టుతో పాటు స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రతినిధులు ఆయనకు సాదర స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం కోర్టు సముదాయంలో నెలకొన్న స్థలాభావం, భవనాల కొరత, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర సమస్యలను న్యాయవాదులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. సమస్యలపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే, పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. కోర్టు పరిధిలో ఎలాంటి సమస్యలున్నా నేరుగా తన దృష్టికి తీసుకువస్తే ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. విజ్ఞప్తులకు సానుకూలంగా స్పందించినందుకు బార్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారు...,ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి. రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఆకుల బిక్షపతి, ప్రధాన కార్యదర్శి బి. శ్రీనాథ్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి దాసరి శ్రీనివాస్ యాదవ్, లైబ్రరీ సెక్రటరీ ధనంజయ గౌడ్ సహా పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖాజాగూడ జంక్షన్‌లో ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా రోడ్డు పనులు

చేపట్టాలి సైబరాబాద్ సీపీ డాక్టర్.. ఎం.రమేష్

ఫ్లైఓవర్ పనులలో అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ప్రణాళికతో పనిచేయాలి





**సైబరాబాద్, అక్టోబర్ 27 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖాజాగూడ జంక్షన్‌లో కొనసాగుతున్న రోడ్డు పనులను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల పురోగతిని సమీక్షించారు. రాయదుర్గం ప్రాంతంలో జరుగుతున్న ఫ్లైఓవర్ నిర్మాణ పనుల నేపథ్యంలో ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా చేపట్టాల్సిన చర్యలపై పోలీస్, జీహెచ్ఎంసీ, విద్యుత్ శాఖల అధికారులతో చర్చించారు. అండర్‌పాస్ నిర్మాణానికి సంబంధించి పైప్‌లైన్ల ఏర్పాటు, విద్యుత్ లైన్ల మార్పులు, ఇతర సాంకేతిక అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. వాహనదారులు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను దశలవారీగా చేపట్టాలని సూచించారు. అనంతరం రాయదుర్గం పోలీస్ స్టేషన్‌ను తాత్కాలికంగా ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రదేశంగా గుర్తించిన మణికొండలోని జీహెచ్ఎంసీ కమిటీ హాల్‌ను ఉన్నతాధికారులతో కలిసి సీపీ పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌ను తాత్కాలికంగా ఏర్పాటు చేసే ప్రాంతం ప్రజలకు, పోలీస్ సిబ్బందికి సౌకర్యవంతంగా ఉండేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా సీపీ డాక్టర్ ఎం.రమేష్ మాట్లాడుతూ..ఫ్లైఓవర్ నిర్మాణ పనుల సమయంలో ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాయదుర్గం పోలీస్ స్టేషన్‌ను తాత్కాలికంగా ఏర్పాటు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ సజావుగా సాగేందుకు ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజల సౌకర్యం, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులను సమన్వయంతో పూర్తి చేయాలని సీపీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, ట్రాఫిక్ డీసీపీ రవికుమార్, మాదాపూర్ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ హనుమంత్ రావు, ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్, లా అండ్ ఆర్డర్ ఏసీపీ శ్రీధర్, రాయదుర్గం ఎస్‌హెచ్ఓ భూపతి, ట్రాఫిక్ ఎస్‌హెచ్ఓ పవన్‌తో పాటు ఇతర పోలీస్ ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



# పోలీస్ సిబ్బంది విధుల నిర్వహణలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలి.



**లోకల్ గైడ్ అక్టోబర్ 27. నెల్లికుదురు :** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలో నెల్లికుదురు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణ, సీసీటీఎన్ఎస్ ఆన్‌లైన్ సేవల నిర్వహణపై సూచనలు . గంజాయి, గుడుంబా అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్, నెల్లికుదురు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన్‌లోని విధుల నిర్వహణ, సిబ్బంది పనితీరు, సాంకేతిక వ్యవస్థల వినియోగం, నేర నియంత్రణ చర్యలపై ఎస్సై కరుణాకర్ ను అడిగి పలు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరు, వాటి నిరంతర పర్యవేక్షణ, పై ఆరా తీశారు. పోలీస్ సిబ్బంది తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఎస్పీ సూచించారు. గ్రామాల సందర్శనలను క్రమం తప్పకుండా చేపడుతూ, స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కరించాలని, ప్రజలతో సమన్వయం పెంపొందించుకోవాలని తెలిపారు. గ్రామాల్లో జరుగుతున్న పరిణామాలపై నిరంతరం నిఘా ఉంచి శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. సీసీటీఎన్ఎస్ (జజుచీూ) ద్వారా ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్న పోలీస్ సేవలు, కేసుల నమోదు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటూ పోలీస్ సేవలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా అందించాలని సూచించారు.గంజాయి అక్రమ రవాణా, వినియోగం, గుడుంబా తయారీ మరియు విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమానిత వ్యక్తుల కదలికలను నిశితంగా పరిశీలిస్తూ, పాత నేరస్థులు, పునరావృత నేరాలకు పాల్పడే వ్యక్తులపై నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహిస్తూ, అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు సమర్థవంతమైన తనిఖీలు చేపట్టాలని తెలిపారు. నేరాల నియంత్రణ, అక్రమ రవాణా నిరోధం, ఇతర ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తూ ప్రజలకు భద్రతాభావాన్ని కల్పించాలని ఎస్పీ ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ సూచించారు.

## 118వ రోజు లయన్స్ క్లబ్ నిత్య 'అన్న దానం'



**నారాయణపేట అక్టోబర్ 27 :** మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణ పేట ఆధ్వ ర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అన్నదానము కార్యక్రమములో భాగంగా మంగళవారం నాటికి 118 వరోజులకు చేరింది. ఈ రోజు పోలీస్ శాఖ వారు అన్నదానం స్పాన్సర్ చేశారు.ఈ అన్నదాన కార్యక్రమాన్ని పోలీస్ శిక్షణ కేంద్రం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబిం చారు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ మాట్లాడు తూ సమా జంలో అవసర మైన వారికి అండగా నిల వడం, సామా జిక బాధ్యత గా భావి స్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొన సాగిస్తున్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ సరిత బట్టాడ్ , శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, పుత్పాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బిసి హక్కుల సాధన సమితి మండల కమిటీ.




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలో మంగళవారం బిసి హక్కుల సాధన సమితి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిసి హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు వనం సత్యనారాయణ హాజరు కాగా,పట్టి శంకర్ అధ్యక్షతన అతిథిగా సిపిఐ తాండూర్ మండల కార్యదర్శి కొండు బానేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మాట్లాడుతు బీసీల పట్ల కేంద్రం జనగణలో బీసీ ప్రస్తావన చేయకుండా కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల సవతి తల్లి ప్రేమ కనపరుస్తుందని,బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రధానమంత్రిని అని చెప్పుకుంటు నరేంద్ర మోడీ బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కాదని,మొదటిసారి గుజరాత్ ముఖ్యమంత్రిగా పని చేసినప్పుడు అతను ఓసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అని,అధికారంలోకి వచ్చిన తరువాత తన అధికారాన్ని ఉపయోగించుకొని తన కులాన్ని బీసీ సామాజిక వర్గానికి మార్చిడి చేసుకున్నారని అందుకే ఆయనకు బీసీల పట్ల ప్రేమ లేదని బిజెపి కూడా అగ్రవర్ణాల పార్టీగా ముద్ర పడిపోయిందని,అందువల్లనే జన గణ కుల గణన చేయకుండా అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు.బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టనున్నామని ఆయన తెలియజేశారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి,కేంద్ర ప్రభుత్వాన్ని నడిపించేది ఆర్ఎస్ఎస్ ఆధినేత మోహన్ భగవత్ అగ్రకులస్తుడని,ఆయన మను భావజాలంతో ఏం చెప్పినా మోడీ అదే చేస్తారని భారతదేశాన్ని ముక్కలు చేయడమే ఆర్ఎస్ఎస్ ఆలోచన విధానమని అన్నారు.గత 8శతాబ్దాలుగా బీసీలను ఓట్లు వేసే మిషన్లుగా మాత్రమే చూస్తున్నారని,బీసీల్లో చైతన్య వచ్చి తాము ఓట్లు వేయడానికి తప్ప అధికారం చేపట్టడానికి పనికిరామ అని ప్రశ్నించే స్థాయికి వచ్చారని అందువల్లనే తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కాలంలో కేంద్రంలో,రాష్ట్రాల్లో ఉన్న పార్టీలు బీసీలను మోసం చేసి 42శాతం రిజర్వేషన్లను ఇస్తామని చెప్పి కేవలం 21శాతానికి పరిమితం చేసాయని,అందుకే రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో 56శాతం సీట్లు,మున్సిపాలిటీలో 61శాతం బీసీలు గెలుపొందారని అన్నారు.త్వరలో కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో కుల గణన అంశాన్ని చేర్చి జనాభా దామాషా ప్రకారం చట్టసభలలోను విద్య ఉపాధి ఉద్యోగ రంగాల్లో,బడ్జెట్ లోను రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.బీసీ హక్కుల సాధన సమితి అధ్యక్షులుగా ముత్తె శంకర్,కార్యదర్శిగా వాసాల నాగరాజు,కోశాధికారిగా పంబాల సరిత,సభ్యులుగా బిక్షపతి, బొందుగుల నరేష్,దాసరి లక్ష్మి,భోగి కృష్ణ,కొండు సాయి కుమార్,కవ్వాల సుప్రియ,సైదం సుమలత,వాసాల సాయికుమార్,ఉప్పల అశోక్,గజ్జల వెంకన్న,కోట మొండి,తార,సుమలత,సుప్రియ తదితరులను ఎన్నుకున్నారు.

## పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు... రక్తదానంతో

### మానవత్వానికి ప్రతీకగా నిలిచిన వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత.





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్27(లోకల్ గైడ్ న్యూస్) :** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం--2026ను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రెడ్‌క్రాస్ సంస్థ సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతంగా జరిగింది. ఈ శిబిరంలో రక్తాన్ని సేకరించడం జరిగింది అన్నారు. స్వయంగా రక్తదానం చేసి అందరికీ స్ఫూర్తిగా నిలిచిన వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సమాజ రక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, ఆపదలో ఉన్నవారికి ప్రాణదానం చేయాలనే గొప్ప సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నరసింహారావు , రెడ్‌క్రాస్ సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ పాల్గొన్నారు. సుబేదారి సీఐ రంజిత్ కుమార్, ఎస్ఐ పాణి, సూచన మేరకు 31 డివిజన్ మామిండ్ల సురేష్ ఆధ్వర్యంలో సుమారు 15 మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేశారని తెలిపారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడమే కాదు...ఆపదలో ఉన్నవారికి రక్తదానం ద్వారా ప్రాణదానం చేయడం నిజమైన మానవత్వం అన్నారు. రక్తదానం తో ప్రాణదానం. అమరవీరుల త్యాగాలకు ఘన నివాళి తెలియజేశారు.

# డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలి.

### కుల,ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం.



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్27(లోకల్ గైడ్ న్యూస్) :** హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో మంగళవారం కుల, ప్రజా సంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 60కి పైగా కుల, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొని, డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈ సందర్భంగా గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి గౌడ్, ఉద్యమకారుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రజినీకాంత్ రజక, ఉమ్మడి జిల్లా క్రైస్తవ సంఘం ప్రతినిధులు పాస్టర్ ఐసాక్, పాస్టర్ జోసెఫ్, బీసీ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్, సీజేపీ జెన్జి ప్రజ్వల్ , న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షులు కేడల ప్రసాద్ పటేల్, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు సునీల్ మాదిగ, ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ మాదాసి సురేష్, బావని రెడ్డి , టీడీపీ పార్టీ నాయకులు నరేష్, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ దాస్, విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు భిక్షపతి, మాస్టిన్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగ నర్సయ్య, ఆర్ఎస్పీ పార్టీ నాయకులు శివాజీ, సంధ్య రెడ్డి, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జాతీయ అధ్యక్షులు కొమ్ముల బాబు, మైనారిటీ ఎండి అలీ , ఉద్యోగుల సంఘం నాయకులు ఎం.ఆర్.ఓ. సమ్మయ్య, ఫిజియో థెరపీ సంఘం డాక్టర్ రాము మాదిగ సంఘం స్వామి నిరుపేదల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రేమ్ మున్సిపాలిటీ శ్రవణ్ మాదిగ ఉద్యోగుల సంఘం రవీందర్ తదితరులు మాట్లాడుతూ, డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఎన్నో సంవత్సరాలుగా వైద్య సేవలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్నారని తెలిపారు.ప్రజా ఆరోగ్యం, సామాజిక సేవ, పేద ప్రజల సంక్షేమం, సహకార ఉద్యమం తదితర రంగాల్లో డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అందిస్తున్న సేవలను గుర్తించి, వారికి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని వారు కోరారు.సామాజిక సేవ, ప్రజాసేవలో విశేష అనుభవం ఉన్న డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కి భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 171(5) ప్రకారం సామాజిక సేవా రంగం కింద గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని వారు కోరారు.డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కుటుంబం గతంలోనుంచి, అలాగే ఆయన విద్యార్థి దశ నుంచే కాంగ్రెస్ పార్టీకి అందిస్తున్న సేవలను గుర్తించి, వారికి ఎమ్మెల్సీ పదవి కల్పించే అంశాన్ని ముఖ్యమంత్రి సానుకూలంగా పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.అలాగే, డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కు ఎమ్మెల్సీ అవకాశం కల్పించే వరకు తమ సంఘాల తరఫున ప్రజాస్వామ్య పద్ధతిలో తమ మద్దతును కొనసాగిస్తామని యాదగిరి గౌడ్, చాపర్తి కుమార్, కేడల ప్రసాద్, సునీల్ మాదిగ, మాదాసి సురేష్, కొమ్ముల బాబు తెలిపారు.60కి పైగా కుల, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో,డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సమావేశం అనంతరం వరంగల్ జిల్లా ఏమెల్యేలందరికీ డాక్టర్ రామకృష్ణ పెరుమాండ్ల కు ఎంఎల్సీ అవకాశం కల్పించాలని వినతి పత్రాలు సమర్పించారు. సానుకూలంగా స్పందించిన ప్రతి ఎమెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల ప్రజా ఉద్యోగ నిరుద్యోగ యువత నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శ్రీకారం.





**లోకల్ గైడ్ (27అక్టోబర్ కామారెడ్డి ప్రతినిధి ) :** రూ.42.80 కోట్లతో 71.63 కిలోమీటర్ల మేర పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన రూ.10 లక్షలతో నిర్మించిన మహిళా సమాఖ్య భవనం ప్రారంభం గిద్ద, కుప్రియాల్ గ్రామాల్లో నూతన విద్యుత్ ఉపకేంద్రాల ఏర్పాటుకు స్థల పరిశీలన ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. మంగళవారం రామారెడ్డి మండల పరిధిలోని పోసానిపేట, రంగంపేట గ్రామాల సరిహద్దులో ఉన్న మోషంపూర్ చౌరస్తా వద్ద హైబ్రిడ్ యాన్యుటీ విధానం (హెచ్ఏఎం) మొదటి దశ కింద రూ.42.80 కోట్ల వ్యయంతో 71.63 కిలోమీటర్ల మేర చేపట్టనున్న పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం రామారెడ్డి మండలం పోసానిపేట గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన మహిళా సమాఖ్య భవనాన్ని మంత్రి సీతక్క, ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు, మహిళల ఆర్థిక స్వావలంబన, సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందని వారు పేర్కొన్నారు. ఏడు విద్యుత్ ఉపకేంద్రాల మంజూరులో ఎమ్మెల్యే కృషి అభినందనీయం: మంత్రి సీతక్క అనంతరం రామారెడ్డి మండలం గిద్ద గ్రామం, సదాశివనగర్ మండలం కుప్రియాల్ గ్రామాల్లో నూతన విద్యుత్ ఉపకేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదించిన స్థలాలను మంత్రి సీతక్క, ఎమ్మెల్యే మదన్ మోహన్ పరిశీలించారు.ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ఏడు విద్యుత్ ఉపకేంద్రాలు మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ చూపిన ప్రత్యేక చొరవ, పట్టుదల అభినందనీయమని మంత్రి సీతక్క అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుపై సానుకూలంగా ఉన్నారని తెలిపారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని, మహిళల ఆర్థిక అభివృద్ధి, సాధికారత కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. గిద్ద గ్రామ ప్రజల చిరకాల స్వప్నం సాకారం గిద్ద గ్రామంలో రూ.2.88 కోట్ల వ్యయంతో 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే మదన్ మోహన్ తెలిపారు. గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నిధులు మంజూరు చేయించి, విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. విద్యుత్ ఉపకేంద్రం అందుబాటులోకి వస్తే గిద్ద గ్రామంతోపాటు పరిసర గ్రామాల్లో విద్యుత్ సరఫరా మెరుగుపడుతుందని, రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు తగ్గుతాయని తెలిపారు. కుప్రియాల్ గ్రామానికి రూ.2.63 కోట్లతో విద్యుత్ ఉపకేంద్రంసదాశివనగర్ మండలం కుప్రియాల్ గ్రామంలో రూ.2.63 కోట్ల వ్యయంతో నూతన విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే మదన్ మోహన్ వెల్లడించారు. గ్రామ ప్రజల చిరకాల డిమాండ్‌ను నెరవేర్చే దిశగా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణం పూర్తయితే కుప్రియాల్‌తోపాటు పరిసర గ్రామాల్లో విద్యుత్ సరఫరా మెరుగుపడుతుందని, ముఖ్యంగా వ్యవసాయ అవసరాలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.కుప్రియాల్ గ్రామ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకువచ్చి, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ, ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.రహదారులు, విద్యుత్, తాగునీరు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొంటూ, నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రి సీతక్కలకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అభివృద్ధి పనులకు జిల్లా యంత్రాంగం సహకారం: జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి జిల్లా యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ఎమ్మెల్యే మదన్ మోహన్ చేస్తున్న కృషిని అభినందించారు. అభివృద్ధి పనులను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లేందుకు సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, , విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, గ్రామ సర్పంచులు, మండల ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 13వ డివిజన్ విద్యుత్ నగర్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం.

### మంత్రి కోమటిరెడ్డి, కార్పొరేటర్ గుమ్ముల జానకి మోహన్ రెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం.



నల్లగొండ పట్టణంలోని 13వ డివిజన్ విద్యుత్ నగర్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ గుమ్ముల జానకి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారు.రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి సహకారంతో కాలనీలో సీసీ రోడ్లు వేయించడంతో స్థానికులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా విద్యుత్ నగర్ కాలనీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంచర్లకుంట్ల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు , అభిమానులు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి , కార్పొరేటర్ గుమ్ముల జానకి మోహన్ రెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం నిర్వహించారు .కాలనీలో రోడ్ల నిర్మాణానికి సహకరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్ గుమ్ముల జానకి మోహన్ రెడ్డిలకు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో నాగవెల్లి రమేష్, ఎల్లంల హరిధర్, మొయినుద్దీన్, కత్తుల రాంబాబు, నిమ్మల గోటి రమేష్, చెరుపల్లి మురళి, బొజ్జ వెంకన్న, నోముల శేఖర్, అల్లంపల్లి గిరి, చందుపట్ల వెంకన్న, స్టార్ వెంకన్న, కాసోజు రమేష్, వేముల కోటయ్య, వేముల లింగయ్య, మల్లేష్, ఊట్కూరు దేవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

13 డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా.
మాజీ జెడ్పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డి.

నల్గొండ మున్సిపల్ కార్యాలయం 13వ డివిజన్లో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని మాజీ జెడ్పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు.మంగళవారం 13వ డివిజన్ విద్యుత్ నగర్ కాలనీలో చేపట్టిన సి.సి రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీసీ రోడ్డు పనులను నాణ్యత ప్రమాణాలు పాటించి చేపట్టాలని సూచించారు. డివిజన్లోని అన్ని కాలనీలో సిసి రోడ్డు పనులను చేపట్టి పూర్తి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన రోడ్డు సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. 13వ డివిజన్ లో అన్ని వార్డులను అభివృద్ధి చేసి ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ నగర్ కాలనీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కంచర్లకుంట్ల వెంకట్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటు నమోదు ప్రక్రియతో పాటు ఎన్నికలకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించిన.





**లోకల్ గైడ్ అక్టోబర్ 27. మహబూబాబాద్ :** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఓటర్లను ప్రత్యేకంగా కలిసి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఓటు వేయాలని విన్నవించరూ అదేవిధంగా పట్టణ సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పర్యటన. మహబూబాబాద్ పట్టణంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గ్రాడ్యుయేట్ ఓటర్లతో మాట్లాడి, ఓటు నమోదు ప్రక్రియతో పాటు ఎన్నికలకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించిన ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ ఓటర్లతో మాట్లాడిన నాయకులు, అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరు ఎన్నికల ప్రక్రియలో భాగస్వామి కావాలని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో విలువైనదని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

పట్టణ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వార్డుల్లో పర్యటన

అనంతరం మహబూబాబాద్ పట్టణంలోని వివిధ వార్డుల్లో పర్యటిస్తూ స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే మురళి నాయక్ మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి రమేష్ నాయక్ ప్రత్యేకంగా పరిశీలించారు.వార్డుల్లో ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యలను గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం, వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడం, పట్టణ అభివృద్ధిని వేగవంతం చేయడం తమ ప్రధాన లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు.

ప్రజల వద్దకే పాలన.. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం!

ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ బోడ రవి, సాల్వాయి దిలీప్ కుమార్ పలు వార్డు కౌన్సిలర్లు మొహమ్మద్ ఖలీల్, బొల్లు రాజు, పుచ్చకాయల సరిత, నిమ్మల శ్రీనివాస్, పట్టణ పలు వార్డులో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు నాయకులు వాకర్ అదేవిధంగా మహిళ నాయకురాల్లో తదితరులు పాల్గొన్నారు...

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499